


# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**లోపలి పేజీలో..**

**3న పాన్-ఐఐటీ సమ్మిట్**
యువతను భాగస్వాములుగా చేయాలి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు

**నేడు నెల్లూరులో లోకేష్ పర్యటన**

**రూ.5 వేల కోట్లతో పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు**
అర్బన్ చాలెంజ్ ఫండ్ ఫేజ్-3కి ఆమోదం





# శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు దంపతులు**



- పాల్గొన్న మంత్రి లోకేష్, బ్రాహ్మణి, కుటుంబ సభ్యులు
- సీఎం హోదాలో 15వ సారి పాల్గొనడం అదృష్టం
- జీవితంలో ఒక్కసారైనా శ్రీవారిని దర్శించుకోవాలి
- ఆలయ నిర్వహణ దేశంలో ఇతర ఆలయాలకు స్ఫూర్తి
- భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శన భాగ్యం కల్పించాలి
- పాలకమండలి, అధికారులకు సీఎం సూచనలు

2



మంగినపూడి బీచ్‌లో గణపతి విగ్రహాన్ని సందర్శించిన గవర్నర్ నజీర్




దూండి రాకేష్ ఆధ్వర్యంలో విజయవాడలో భారీ వినాయక విగ్రహం

8

# హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యసాధనకు ప్రణాళిక

- 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తిచేయాలి
- కేంద్ర సహకారంతో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ల నిర్మాణం
- గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఇళ్ల స్థలాలకు అర్హుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశం



4

రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించాలనే లక్ష్యంతో ప్రభు త్వం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఇంటిస్థలాలు లేని కుటుంబాల వాస్తవ డిమాండ్‌ను గుర్తించేందుకు ఆర్టీజీఎస్ సహా ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల నుంచి డేటాను అనుసంధానం చేసు కుని డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు. కేంద్ర సహకారంతో వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్‌షిప్ లను నిర్మించే అంశంపై దృష్టి పెట్టాలని గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు.

# నిరుద్యోగ యువతకు తీపి కబురు

- 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్
- వీటిలో 163 గ్రూప్-1 ఉద్యోగాలు
- వయోపరిమితి 44 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు

7

ఏపీలో నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వివిధ శాఖల్లో మొత్తం 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. ఏకంగా 20 శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు అధికారిక వెబ్ సైట్‌లో పేర్కొంది. వీటిలో 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఉంది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల గరిష్ఠ వయోపరిమితిని పెంచింది. యూనిఫాం సర్వీసులకు రెండేళ్ల పాటు సాధారణ కేటగిరీలో వయోపరిమితిని పెంచింది. మిగిలిన నియామకాలకు గరిష్ఠ వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు పెంచుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.

APPSC

కోచింగ్ సెంటర్లు

# రాజకీయాలకు వేదికలు కాకూడదు

**- జీవో 9కు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు**
**- అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు**

రాష్ట్రంలోని ప్రైవేటు కోచింగ్ సెంటర్లు రాజకీయ కుట్రలకు వేదిక కారాదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు ప్రభుత్వం దృష్టి వచ్చాయి. దీంతో అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కోచింగ్ సెంటర్లు వ్యవహరిస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు 2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9లోని మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలని స్పష్టం చేశారు.

5

**మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతం**

8

- ఫొటో ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణకు ఏర్పాట్లు
- రెండు నోటిఫికేషన్లు జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## కుటుంబ సమేతంగా పట్టువస్త్రాలు సమర్పించించిన సీఎం చంద్రబాబు

- సీఎం హెూదాలో 15వ సారి పాల్గొనడం అదృష్టం
- జీవితంలో ఒక్కసారైనా శ్రీవారిని దర్శించుకోవాలి
- ఆలయ నిర్వహణ దేశంలో ఇతర ఆలయాలకు స్ఫూర్తి
- భక్తులకు ఇబ్బంది లేకుండా దర్శన భాగ్యం కల్పించాలి
- పాలకమండలి, అధికారులకు సీఎం సూచనలు

తిరుమల(చైతన్యరథం): తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్స వాలు మంగళవారం సాయంత్రం 6.21 నుంచి 6.35 గంటల మధ్య మీన లగ్నంలో ధ్వజారోహణ ఘట్టంతో వైభవంగా ప్రారంభ మయ్యాయి. శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సమక్షంలో అర్చక స్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ ధ్వజాన్ని ఎగుర వేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు వేంకటేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ముందు గా కుటుంబసభ్యులతో కలిసి బేడీ ఆంజనేయ స్వామిని దర్శించు కున్నారు. అనంతరం మంగళవాయిద్యాల నడుమ శ్రీవారికి పట్టువస్త్రాలను సమర్పించి స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి వేదమంత్రాలతో ఆలయ పండితులు ఆశీర్వచనాలు ఇచ్చి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి, నారా లోకేష్, సతీమణి నారా బ్రాహ్మణి, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, టీటీడీ చైర్మన్ బీఆర్.నాయుడు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు మెంబర్లు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**15వ సారి పట్టువస్త్రాలు సమర్పించటం నా అదృష్టం**

సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. ప్రభుత్వం తరపున శ్రీవారికి 15వ సారి లాంఛనంగా పట్టు వస్త్రా లు సమర్పించటం నా అదృష్టం. రాష్ట్రంలో పుష్కలంగా వర్షాలు కురవాలని, భారత్ అగ్రగామి దేశంగా తయారుకావాలని ఆ దేవదేవుడిని ప్రార్థించాను. దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ మారాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంపదలతో సుభిక్షంగా ఉండాలని శ్రీవేంకటేశ్వర స్వామిని కోరుకున్నా. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి అంటే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులందరికీ అపారమైన నమ్మకం. శ్రీవారి ఆలయాన్ని చక్కగా నిర్వహిస్తున్న పాలకమండలి, అధికారులకు అభినందనలు తెలియచేస్తున్నాను. తిరుమలలో క్రమశిక్షణతో కూడిన ఆలయ నిర్వహణ దేశంలోని ఇతర ఆలయాలకూ స్ఫూర్తి. ప్రపంచ వ్యాప్తంగా, దేశ వ్యాప్తంగా ఉన్న హిందువులు ఒక్కసారై నా శ్రీవారిని దర్శించుకోవాలని కోరుకుంటారు. స్వామి వారి సన్నిధికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చక్కని దర్శన భాగ్యాన్ని కల్పించాలని పాలకమండలి, అధికారులకు సూచించారు. ఈ సంప్రదాయాన్ని భావితరాలకు అందించేలా అంతా పనిచేయాలని కోరారు.

**నేడు ఎలక్ట్రికల్ బస్సులు, ఎస్వీ మ్యూజియం ప్రారంభం**



తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు, కుటుంబసభ్యులు గాయ త్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు. బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని మధ్యాహ్నం 2.00 గంటలకు అమరావతి చేరుకుంటారు





## తిరుపతిలో లోకేష్‌కు ఘన స్వాగతం

అమరావతి (చైతన్యరథం): తిరుపతి ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న మంత్రి నారా లోకేష్, కుటుంబసభ్యులకు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, టీటీడీ బోర్డ్ సభ్యులు, ఎమ్మెల్యేలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు వచ్చారు.























# హౌసింగ్ ఫర్ ఆల్ లక్ష్యసాధనకు ప్రణాళిక

- **2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తిచేయాలి**
- **కేంద్ర సహకారంతో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ల నిర్మాణం**
- **గృహ నిర్మాణ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **ఇళ్ల స్థలాలకు అర్హుల జాబితాను సిద్ధం చేయాలని ఆదేశం**



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబా నికి 2029 నాటికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు అందించా లనే లక్ష్యంతో ప్రభుత్వం హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమాన్ని సంతృప్తి స్థాయిలో అమలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. 2027 మార్చి నాటికి 5.52 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని సీఎం దిశానిర్దేశం చేశారు. గృహ నిర్మాణ శాఖపై క్యాంపు కార్యాలయంలో మంగళవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్, పీఎం జన్‌మన్ సహా వివిధ పథకాల కింద చేపట్టాల్సిన ఇళ్ల నిర్మాణాన్ని వచ్చే నెలలోగా గ్రౌండింగ్ చేయాలని స్పష్టం చేశారు. 1.5 లక్షల ఇళ్లను పట్టణ ప్రాంతాల్లోనూ నిర్మాణం చేయాలని సూచించారు. డిసెంబరు 2026 నాటికల్లా 2.05 లక్షల ఇళ్లు, 2027 మార్చి నాటికి మరో 2.74 లక్షల ఇళ్లు పూర్తి చేసి గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని సూచించారు. పీఎంఏవై 1.0, పీఎంఏవై 2.0, పీఎం జన్ మన్ పథకాల కింద రాష్ట్రంలో 18.72 లక్షల ఇళ్ల మంజూరు కాగా.. ఇప్పటివరకూ 13.20 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. ఏపీ హౌసింగ్ కార్పోరేష న్ పరిధిలో మొత్తం 16.11 లక్షల ఇళ్లకు గాను ఇప్పటికే 11.31 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి అయిందన్నారు. ఏపీ టిడ్కో పరిధిలో 2.61 లక్షల ఇళ్లకు 1.88 లక్షల ఇళ్లు పూర్తి అయ్యాయని వివరించారు. 2027 డిసెంబరు నాటికి 75 వేల కొత్త గృహాలను మంజూరు అయ్యేలా చూడటంతో పాటు 1.5 లక్షల ఇళ్లను పైప్ లైన్‌లోకి తీసుకురావాలని సీఎం సూచించారు. దీనికి సంబంధిం చి కేంద్ర గ్రామీణాభివృద్ధి, పట్టణాభివృద్ధి శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైన కేటాయింపులు పొందాలని స్పష్టం చేశారు.

**ఉచిత ఇళ్లస్థలాలపై ప్రత్యేక కార్యాచరణ**

ఇంటిస్థలాలు లేని కుటుంబాల వాస్తవ డిమాండ్‌ను గుర్తించేం దుకు ఆర్టీజీఎస్ సహా ఆవాస్ ప్లస్, హౌసింగ్, రెవెన్యూ శాఖల నుంచి డేటాను అనుసంధానం చేసుకుని డూప్లికేషన్ లేకుండా అర్హులను గుర్తించాలని స్పష్టం చేశారు. గ్రామ, వార్డు సచివాల యాల స్థాయిలో ప్రాథమిక లబ్ధిదారుల జాబితాలను ప్రచురించి అభ్యంతరాలను స్వీకరించి పారదర్శకంగా పరిష్కరించిన అనంత రం తుది జాబితాలను ఖరారు చేయాలని స్పష్టం చేశారు. ఇప్ప టికే ఉన్న లే అవుట్లలో నిర్మాణాలు చేపట్టని భూమిని అవసరానికి అనుగుణంగా 2 లేదా 3 సెంట్ల ప్లాట్లుగా పునర్వ్యవస్థీకరించాలని నిర్దేశించారు. ఖాళీ స్థలాల గుర్తింపు, అర్హులైన లబ్ధిదారులకు మ్యాపింగ్, నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. కుప్పం నియోజకవర్గంలోనూ సాచురేష న్ విధానంలో గృహ నిర్మాణం చేపట్టాలన్నారు. 2029 నాటికి రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సురక్షితమైన, శాశ్వతమైన ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయంతో అందరికీ ఇళ్లు లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.

**పారిశ్రామిక టౌన్‌షిప్‌ల నిర్మాణం**

కేంద్ర సహకారంతో వివిధ ప్రాంతాల్లో పారిశ్రామిక టౌన్‌షిప్ లను నిర్మించే అంశంపై దృష్టి పెట్టాలని గృహ నిర్మాణ శాఖను ఆదేశించారు. రాష్ట్రంలోని శ్రీసిటీ సహా వివిధ పారిశ్రామిక ప్రాంతాల్లో ఇండస్ట్రియల్ టౌన్‌షిప్‌ల ఏర్పాటు ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగేందుకు ఆస్కారం ఉంటుందని స్పష్టం చేశారు. ఏపీ పారిశ్రామిక మౌలికసదుపాయాల కల్పనా సంస్థ ఏపీఐఐసీతో సమన్వయం చేసుకుని ఈ టౌన్‌షిప్‌ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, హౌసింగ్ శాఖ, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# తిరుమలలో పుష్ప ప్రదర్శనశాల ప్రారంభం



తిరుపతి(చైతన్యరథం): తిరుమలలో భక్తులను ఆకట్టుకునేలా ప్రత్యేక పుష్ప ప్రదర్శనశాల ప్రారంభించారు. కళ్యాణ వేదికలో సుమారు 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఈ పుష్ప ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. వివిధ రకాల పూలతో రూపొందించిన ప్రత్యేక ఆకృతులు, థీమ్స్ సందర్శకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. ఈ పుష్ప ప్రదర్శన శాలలో మొత్తం 18 రకాల పుష్పాలను ఉపయో గించి 72 వేల పూలతో వివిధ అలంకరణలు చేశారు. ముఖ్యంగా భారతీయ సంస్కృతి, పురాణాలు, ఆధ్యాత్మిక అంశాలను ప్రతిబిం బించేలా ప్రత్యేక థీమ్స్‌ను రూపొందించారు. నాలుగు యుగాలకు సంబంధించిన అంశాలను పుష్పాలతో అందంగా ఆవిష్కరించా రు. వీటితో పాటు మొత్తం 14 రకాల థీమ్స్‌తో ప్రదర్శనశాలను ఏర్పాటు చేశారు. ప్రతి థీమ్‌లోనూ పూలను వినూత్నంగా ఉపయోగించి ఆకర్షణీయమైన రూపాలను తీర్చిదిద్దారు.






# 3న పాన్-ఐఐటీ సమ్మిట్ 2026

- **స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యసాధనకు**
- **బ్లూప్రింట్ రూపొందించడమే లక్ష్యం**
- **యువతను భాగస్వాములుగా చేయాలి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు**

విజయవాడ(చైతన్యరథం): 'స్వర్ణాంధ్ర 2047', 'వికసిత్ భారత్ 2047' లక్ష్యాల సాధనకు బలమైన బ్లూప్రింట్‌ను రూపొం దించడమే లక్ష్యంగా అక్టోబర్ 3న విజయవాడలో 'పాన్-ఐఐటీ ఏపీ సమ్మిట్ 2026' నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబా బు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధిలో యువతను భాగస్వాము లను చేస్తూ వారి ఆలోచనలు, ప్రతిభ, ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు చెప్పారు. 'స్వర్ణాంధ్ర ప్రదేశ్' నిర్మాణంలో యువత శక్తి, సృజనాత్మక ఆలోచనలు, సాంకేతిక ఆవిష్కరణలే కీలక చోద క శక్తులని పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని సాంకేతికంగా మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభు త్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. ముఖ్యంగా ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్, డీప్‌టెక్, స్పేస్‌టెక్, క్లీన్ ఎనర్జీ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ఈ రంగాల్లో పెట్టుబడులు, పరిశోధ నలు, స్టార్టప్‌లను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రంలో కొత్త అవకా శాలను సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.

చైతన్యరథం

# కోచింగ్ కేంద్రాలు రాజకీయాలకు వేదికలు కాకూడదు




- **జీవో 9కు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠినచర్యలు**
- **అధికారులతో సమీక్షలో సీఎం చంద్రబాబు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిబంధనల ఉల్లంఘనకు పాల్పడుతున్నట్టు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు ఈ ప్రైవే టు కోచింగ్ కేంద్రాలు వేదిక కాకూడదని ప్రభుత్వం తేల్చి చెప్పింది. ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలతో ఈ అంశంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రభుత్వంపై బురద జల్లేందుకు కొందరు ఈ ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ఒత్తిడి తెస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు అధికా రులతో సమీక్ష నిర్వహించారు. నిబంధనలకు వ్యతిరేకంగా కొన్ని కోచింగ్ సెంటర్లు వ్యవహరిస్తున్న తీరుపై తగిన చర్యలు తీసుకో వాలని ఆదేశాలు జారీ చేశారు. దురుద్దేశపూర్వకంగా కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు తమ వద్ద పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులపై ఒత్తిడి తెచ్చి ఈ తరహా ఆందోళనలకు, నిరసనలకు పాల్పడేలా చేస్తున్నట్లు అధికారులు వివరించారు.  పోటీ పరీక్షలకు సిద్ధం చేయాల్సిన అభ్యర్థులను రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ఆందోళనలకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసమే కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థల యజమానులు దురుద్దేశంతో అభ్యర్థులను నిరసనలకు, ఆందోళ నల కోసం ప్రోత్సహించినట్టు తేలిందన్నారు. ఈ అంశాలపై దృష్టి సారించిన సీఎం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించటంపై చర్యలు తీసుకోవాలని సూచనలు జారీ చేశారు. ప్రైవేటు కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అభ్యర్థులను రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించబోమని ప్రభు త్వం స్పష్టం చేసింది. వివిధ పోటీ పరీక్షలకు అభ్యర్థులను సిద్ధం చేయాల్సిన ఈ కోచింగ్ కేంద్రాలు అభ్యర్థులను రాజకీయ పరమైన ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తే చట్టపర మైన చర్యలు తీసుకోవాలని సీఎం నిర్దేశించారు. ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు 2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9లోని మార్గదర్శకాలకు అనుగుణంగా నడచుకోవాలని స్పష్టం చేశారు. దీనికి విరుద్ధంగా వ్యవహరించిన ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు మార్గదర్శకాలను పాటించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అటు అభ్యర్థులు కూడా ఎలాంటి ఒత్తిళ్లకూ లోను కాకుండా తమ భవిష్యత్తుపై, పోటీ పరీక్షలపై దృష్టి సారించాలని ప్రభుత్వం పేర్కొంది. ఈ వ్యవహారంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికా రుల దృష్టికి తేవాలని సూచనలు జారీ చేసింది.









## సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించేం దుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు తిరుపతిలో కూటమి ఎమ్మెల్యేలు, మంత్రులు, నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఎం తిరుమలకు బయలుదేరి వెళ్లారు.











# విఘ్నాలు తొలగి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

## ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి - విఘ్నేశ్వరుడికి సీఎం చంద్రబాబు పూజలు







అమరావతి (చైతన్యరథం): వినాయక చవితి సందర్భంగా కుటుంబసభ్యులతో కలిసి తన నివాసంలో సీఎం చంద్రబాబు విఘ్నేశ్వరుడికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించిన గణనాథుడి పూజ ఎంతో గొప్ప ఆధ్యాత్మిక అనుభూతినిచ్చిందని పేర్కొన్నారు. గణపతి జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతీక. ఏ శుభకార్యాన్నైనా వినాయక పూజతో ప్రారంభించడం మన సాంప్రదాయం. విఘ్నాలను తొలగించి సన్మార్గాన్ని చూపే చవితి వేడుకలు మనకు సామాజిక స్పృహను, ఐక్యతను నేర్పిస్తాయి. సమష్టితత్వాన్ని బోధిస్తాయి. సమాజాన్ని సన్మార్గంలో నడిపించేవి మన ధార్మిక కార్యక్రమాలు. ఇందులో వాడవాడలా మండపాలతో జరిగే వినాయక చవితి వేడుకలు మరింత ప్రత్యేకం. మన సంస్కృతికి, ఆధ్యాత్మిక చైతన్యా నికి నిలువెత్తు ప్రతీకగా చవితి వేడుకలు కనిపిస్తాయి. వినాయ కుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలు తొలగి రాష్ట్రం సుభిక్షంగా, తెలుగుజాతి వర్ధిల్లేలా ఆనందంగా ఉండాలని గణనాథుడిని ప్రార్థించారు.



# భళా గణేష్ మాస్టారు

### - ఉపాధ్యాయుడికి మంత్రి లోకేష్ అభినందనలు





అమరావతి (చైతన్యరథం): జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకు ఉన్న 12 కిలోమీటర్లు బోడెన్సీ సరస్సును వెట్‌సూట్ లేకుండా ఈదిన ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డు సృష్టించిన డీఎస్సీ 2025 విజేత బలగ గణేష్ మాస్టారికి మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. జర్మనీకి చెందిన స్వెన్ ఎకార్డ్ పేరిట ఉన్న 5 గంటల 33 నిమిషాల రికార్డును గణేష్ మాస్టారు 5 గంటల 14 నిమిషాల 13 సెకన్లలో పూర్తి చేసి వరల్డ్ రికార్డు సాధించి ఆంధ్రప్రదేశ్ పేరు నిలబెట్టారు. తమ ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీలో టీచర్‌గా ఎంపికైన గణేష్ మాస్టారు పారా స్విమ్మింగ్ వరల్డ్ రికార్డు నెలకొల్పడం మనందరికీ గర్వకారణమని ప్రశంసించారు.

**ఆర్చరీ విజేత ధీరజ్‌కు అభినందనలు**

మెక్సికోలోని సాల్టిల్లోలో జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ ఫైనల్ 2026లో చరిత్రాత్మక విజయం సాధించిన ధీరజ్ బొమ్మదేవరకు మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో అభినందనలు తెలియజేశారు. ధీరజ్ గెలుపు ఆంధ్రప్రదేశ్ క్రీడా కీర్తి పతాకాన్ని రెపరెపలాడించింది. పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించిన ఫస్ట్ ఇండియన్ ఆర్చర్‌గా నిలిచి ధీరజ్ రికార్డు సృష్టించారు. అంకితభావం, పట్టుదల, క్రమశిక్షణ, కఠోర సాధనతో గోల్డ్ మెడల్ గెలిచిన ధీరజ్ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాక్షించారు.

**మహిళా క్రికెట్ జట్టుకు అభినందనలు**

వరల్డ్ ఉమెన్స్ ఆసియా కప్ టీ20 క్రికెట్ చాంపియన్‌షిప్‌ను గెలుచుకున్న భారత మహిళల క్రికెట్ జట్టుకు మంత్రి లోకేష్ అభినందనలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు గర్వకారణమైన శ్రీ చరణి అద్భుతమైన బౌలింగ్‌తో 4 వికెట్లు తీసింది. అద్భుతమైన ఆట తీరు, బృంద స్ఫూర్తితో ఫైనల్ గెలిచి 8వ సారి విజేతగా నిలిచారని ప్రశంసించారు.



## మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు సీఎం చంద్రబాబు నివాళి



అమరావతి(చైతన్యరథం): బహుముఖ ప్రజ్ఞాశాలి, భారతీయ ఇంజనీరింగ్ రంగంలో శిఖర సమానులు భారతరత్న డాక్టర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని తలమానికంగా నిలబెట్టేందుకు ఎనలేని సేవలు అందిస్తున్న ఇంజనీర్లకు ఇంజ నీర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు నెల్లూరులో లోకేష్ పర్యటన

అమరావతి(చైతన్యరథం): మంత్రి నారా లోకేష్ బుధవారం నెల్లూరు పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10.00 - 10.45 మధ్య నెల్లూరు సిటీ నియోజకవర్గ పరిధిలోని స్టోన్‌హౌస్ పేటలో ఆధునికీకరించిన ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ పాఠశాలను ప్రారంభిస్తారు. ఉదయం 11.10– 12.00 మధ్య నెల్లూరు మూలపేటలో ఆధునికీకరించిన డీఎస్ఆర్ ప్రభు త్వ పాఠశాలను ప్రారంభిస్తారు. అనంతరం 12.15 - 01.30 మధ్య కోవూరు పట్టణం నెల్లూరు బైపాస్ వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. మధ్యాహ్నం 02.00 - 05.00 కోవూరు పట్టణం చెన్నై– విజయవాడ హైవే వద్ద ఏర్పాటు చేసిన వేదిక దగ్గర కోవూరు నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలు, నేతలతో సమన్వయ సమావేశంలో పాల్గొంటారు.

### రూ.5 వేల కోట్లతో పట్టణాభివృద్ధి ప్రాజెక్టులు

# అర్బన్ చాలెంజ్ ఫండ్ ఫేజ్-3కి ఆమోదం

- అమరావతి ఎకనామిక్ రీజియన్ పరిధిలో
- అభివృద్ధి పనులకు రూ.1,801 కోట్లు




అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో పట్టణ మౌలికవసతుల ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రూ.5,912 కోట్ల అంచనా వ్యయంతో 14 పట్టణా భివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం తెలిపింది. అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద ఫేజ్-3 ప్రతిపాదనలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ ప్రాజెక్టుల కింద అమరావతి, తిరుపతి, విశాఖపట్నం, విజయ వాడతో పాటు రాష్ట్రంలోని ఇతర ముఖ్య పట్టణ కేంద్రాల్లో అభివృ ద్ధి పనులు చేపట్టనున్నారు. మొత్తం నిధుల్లో అమరావతి ఎకనా మిక్ రీజియన్‌లోని 25 పట్టణాల్లో వరద నియంత్రణ, డ్రైనేజీ వ్యవస్థల అభివృద్ధికి రూ.1,801 కోట్లు కేటాయించారు. తిరుపతి రీజియన్‌లో 23 పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ.1,231.65 కోట్లను ఖర్చు చేయనున్నారు. విశాఖ రీజియ న్‌లోని 11 పట్టణాల్లో డ్రైనేజీ వ్యవస్థను పటిష్ఠం చేసేందుకు రూ.867 కోట్ల నిధులు కేటాయించారు. విజయవాడ నగరంలో వరద నియంత్రణ చర్యలకు రూ.600 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. వీటితో పాటు రాజమహేంద్రవరం, గుంటూరు, నెల్లూరు నగరాల్లోనూ పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

# ఏపీలో నిరుద్యోగ యువతకు గుడ్‌న్యూస్

- 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ నోటిఫికేషన్
- వీటిలో 163 గ్రూప్-1లోని ఉద్యోగాలు
- వయోపరిమితి 44 ఏళ్లకు పెంచుతూ ఉత్తర్వులు



అమరావతి(చైతన్యరథం): ఏపీలో నిరుద్యోగులకు కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వివిధ శాఖల్లో మొత్తం 892 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వేర్వేరుగా నోటిఫికేషన్లు జారీ చేసింది. ఏకంగా 20 శాఖల్లో ఖాళీలను భర్తీ చేస్తున్నట్లు అధికారిక వెబ్ సైట్‌లో పేర్కొంది. వీటిలో 163 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ కూడా ఉంది. ఈ మేరకు వివరాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. గ్రూప్-1 పోస్టులకు అక్టోబర్ 6 నుంచి 27 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. దీని ద్వారా భర్తీ చేయనున్న వాటిలో డిప్యూటీ కలెక్టర్లు 11, ట్యాక్స్ సర్వీసెస్ అసిస్టెంట్ కమిషనర్లు 14, డీఎస్పీ సివిల్ 36, డీఎస్పీ కమ్యూనికేషన్స్ 3, డీఈవోలు 14, ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు 1, ఆర్డీవోలు 3, డిప్యూటీ రిజిస్ట్రార్ కోఆపరేటివ్ సర్వీసెస్ 15, మున్సిపల్ కమిషనర్ గ్రేడ్ -2 పోస్టులు 12, అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్ 2, డిస్ట్రిక్ట్ ఎంప్లాయి మెంట్ ఆఫీసర్ 3, అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ 14, డివిజినల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ 35 పోస్టులు ఉన్నాయి. మిగిలిన 729 పోస్టుల భర్తీకి అర్హత, నియామక పరీక్షల వివరాలు, ఇతర అంశాలను ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో 18 ఎనలిస్ట్ గ్రేడ్-2 పోస్టులు, 1 అసిస్టెంట్ డైరెక్టర్ ట్రైబల్ వెల్ఫేర్, 12 ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, 17 అసిస్టెంట్ డైరెక్టర్ ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టికల్ సర్వీస్ పోస్టులు ఉన్నాయి. అలాగే 73 హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్ 2, 196 అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్, ఏపీ అసెంబ్లీలో 11 ఇంగ్లీష్, తెలుగు రిపోర్టర్లు, 17 అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్లు, 8 అసిస్టెంట్ డైరెక్టర్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ సర్వీసెస్, 37 హార్టికల్చర్ ఆఫీసర్ తదితర పోస్టులు భర్తీ కానున్నాయి. వీటి కోసం అక్టోబర్ 16 నుంచి నవంబర్ 5 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. నిరుద్యోగ యువతలో గందరగోళం రేకెత్తించేందుకు వైసీపీ అడుగడుగునా కుట్రలు, అడ్డంకులు సృష్టిస్తున్నప్పటికీ కూటమి ప్రభుత్వం పారదర్శకంగా రిక్రూట్‌మెంట్ ప్రక్రియను ముందుకు తీసుకెళు తోంది. వరుస నోటిఫికేషన్ల ప్రకటనతో నిరుద్యోగ యువతలో జోష్ నింపుతోంది.

**వయోపరిమితి 44 ఏళ్లకు పెంపు**

మరోవైపు నిరుద్యోగులకు ఏపీ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల గరిష్ఠ వయోపరిమితిని పెంచింది. ఈ మేరకు రెండు వేర్వేరు జీవోలు విడుదల చేసింది. యూనిఫాం సర్వీసులకు రెండేళ్ల పాటు సాధారణ కేటగిరీలో వయోపరిమితిని పెంచింది. మిగిలిన నియామకాలకు గరిష్ఠ వయోపరిమితి 34 నుంచి 44 ఏళ్లకు పెంచుతున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. రిజర్వుడు కేటగిరీలకు సడలింపులు యథాతథంగా వర్తిస్తాయని స్పష్టం చేసిం ది. ఏచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఈ పెంపు అమల్లో ఉంటుందని ప్రభుత్వం పేర్కొంది.

## అమరావతి జేఏసీ సభ్యుడు ధనేకుల మృతి

**- సీఎం చంద్రబాబు, లోకేష్ సంతాపం**



అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతి జేఏసీ సభ్యుడు ధనేకుల రామారావు అనారోగ్యంతో మృతిచెందడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. అమరావతి ఉద్యమం ప్రారంభం నుంచి రామారావు చురుగ్గా పాల్గొన్నారని, రాజధాని కోసం చేసిన పోరాటంలో గత ప్రభుత్వ అక్రమ కేసుల్లో జైలుకు కూడా వెళ్లారని గుర్తు చేసుకున్నారు. రామారావు లాంటి వ్యక్తుల పోరాటంతోనే రాజధాని నిలబడిందని వ్యాఖ్యానించారు. ధనేకుల రామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**ధనేకుల మృతి బాధాకరం: లోకేష్**

అమరావతి రైతు, రాజధాని జేఏసీ సభ్యులు ధనేకుల రామారావు మృతి బాధాకరమని మంత్రి లోకేష్ ఒక ప్రకటనలో నివాళులర్పించారు. అమరావతి రాజధాని ఉద్యమంలో ముందు నడిచి ఎన్నో కేసులు ఎదుర్కొన్నారు. 40 రోజులు జైలులో నిర్బంధించిన ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని అమరావతి అంటూ నినదించిన ఆయన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆళ్ల నాని మృతి బాధాకరం

**- సీఎం చంద్రబాబు సంతాపం**



అమరావతి(చైతన్యరథం): మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని హఠాన్మరణంపై సీఎం చంద్రబాబు ఒక ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. 56 సంవత్సరాల వయసులోనే గుండెపోటుతో ఆయన దూరమవ్వడం బాధాకరమని పేర్కొన్నారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

**లోకేష్ నివాళి**

టీడీపీ నేత, మాజీ మంత్రి ఆళ్ల నాని గుండెపోటుతో మృతి చెందడంపై మంత్రి నారా లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వివా దాలకు దూరంగా అందరితోనూ స్నేహపూర్వకంగా మెలిగే నాని మృతి బాధాకరమని ఒక ప్రకటనలో నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ వేగవంతం

- ఫొటో ఓటర్ల జాబితా తయారీ, ప్రచురణకు ఏర్పాట్లు
- రెండు నోటిఫికేషన్లు జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం




అమరావతి(చైతన్యరథం): ఏపీలో పురపాలక సంఘాల ఎన్నికల నిర్వహణ సన్నద్ధత ప్రక్రియ వేగవంతమైంది. ఇందులో భాగంగా మరో 12 నగరపాలక సంస్థలు, 29 పురపాలక సంఘాలు, నగర పంచాయతీల్లో వార్డుల వారీగా ఫొటో ఓటర్ల జాబితాల తయారీ, ప్రచురణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు రెండు వేర్వేరు నోటిఫికేషన్లను జారీ చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా వెల్లడించారు. ఫారం-1 నోటీసుతో పాటు వార్డుల వారీ ఫొటో ఓటర్ల జాబితాలను ఈనెల 22న ప్రకటించాలని పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా పరిగణించి, తాజా అసెంబ్లీ ఓటర్ల జాబితా ఆధారంగా రూపకల్పన చేయాలని సూచించారు. మొత్తం 17 నగర పాలక సంస్థలకు గాను విజయనగరం కార్పొరేషన్‌లో వార్డుల పునర్విభజన ప్రక్రియ ముందుగా పూర్తి కావడంతో అక్కడ సెప్టెంబరు 3 నాటికే ఓటర్ల జాబితా ప్రచురణ పూర్తయింది. అలాగే, రాష్ట్రంలోని 106 పురపాలక, నగర పంచాయతీల్లో డీలిమిటేషన్ పూర్తయిన 58 చోట్ల కూడా సెప్టెంబరు 8నే జాబితాలను వెల్లడించారు. మిగిలిన 12 నగర పాలక సంస్థలు, 29 పురపాలక, నగర పంచాయతీల్లో వార్డుల పునర్విభజన ప్రక్రియ సెప్టెంబరు 14 నుంచి 17 మధ్య పూర్తి కానున్నందున.. ఆయా చోట్ల ఓటర్ల జాబితా ప్రచురణకు కొత్త తేదీని ఖరారు చేయాలని పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సెప్టెంబరు 13న ఎన్నికల సంఘానికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిని పరిశీలించిన ఎస్ఈసీ.. సెప్టెంబరు 22ను ప్రచురణ తేదీగా ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తాజా ఓటర్ల జాబితాల ప్రచురణతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో ఎన్నికల నిర్వహణకు ఎస్ఈసీ సిద్ధం అవుతోంది. మేయర్లు, పురపాలక ఛైర్మన్లు, వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేయడానికి ప్రభుత్వానికి మరింత మార్గం సుగమం కానుంది. సంబంధిత కార్పొరేషన్ కమిషనర్లు, మున్సిపల్ కమిషనర్లు ఈ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**విజయవాడలో డివిజన్లు 86కి పెంపు**

రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం శరవేగంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా వివిధ మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో డివిజన్లు, వార్డుల సంఖ్యను పెంచుతూ నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే కీలకమైన విజయవాడ నగర పాలక సంస్థలో డివిజన్ల సంఖ్యను గణనీయంగా పెంచింది. ఇప్పటివరకు విజయవాడ కార్పొరేషన్ లో 64 డివిజన్లు ఉండగా, కొత్తగా మరో 22 డివిజన్లను జోడించి మొత్తం సంఖ్యను 86కు పెంచుతూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. కార్పొరేషన్ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఈ ఏడాది మే నెలలోనే డివిజన్ల పెంపు ప్రతిపాదనలు తెరపైకి రాగా మే 18 నుంచి 24 వరకు ప్రజలు, వివిధ వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలను అధికారులు స్వీకరించారు. ఈ పునర్విభజన ప్రక్రియలో అత్యధిక మార్పులు విజయవాడ తూర్పు నియోజకవర్గ పరిధిలోనే చోటుచేసుకున్నాయి. ఇప్పటివరకు తూర్పు నియోజకవర్గంలో ఉన్న 21 డివిజన్ల సంఖ్య కాస్తా 29కి చేరాయి. ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరాలేవీ రాకపోవడంతో అధికారులు 86 డివిజన్ల జాబితాను అధికారికంగా ఖరారు చేశారు.

# అలరిస్తున్న మట్టి మహాగణపతి

- **72 అడుగుల విగ్రహ దర్శనానికి భక్తజన సందోహం**
- **గణపతి సచ్చిదానంద స్వామి ప్రత్యేక పూజలు..**
- **72 కిలోల లడ్డూ నైవేద్యం**



విజయవాడ (చైతన్య రథం): వినాయక చవితి సందర్భంగా విజయవాడలోని దూండీ గణేష్ సేవా సమితి వరుసగా ఆరోసారి పూర్తిగా మట్టితో తయారు చేసిన మహాగణపతిని ప్రతిష్ఠించింది. విద్యాధరపురంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల పంచముఖ మహాగణపతి ఆగమన కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల అనంతరం గణనాథుడిని వేదిక వద్దకు తీసుకువచ్చారు. డప్పుల మోత, బాణాసంచా, విద్యుత్ కాంతులు, భక్తుల నృత్యాలు, మహిళల కోలాటాలతో ఆగమన కార్యక్రమం సందడిగా సాగింది. రాష్ట్ర మంత్రి సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

దూండీ గణేష్ సేవా సమితి ఐదేళ్లుగా మట్టి, జనపనార, కొబ్బరిపీచు, కర్రలు వంటి సహజ పదార్థాలతోనే గణపతి విగ్రహాలను రూపొందిస్తోంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ భారీ మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేయడం ఉత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.





**72 కిలోల లడ్డూ నైవేద్యం**

మహాగణపతికి నైవేద్యంగా సమర్పించేందుకు ప్రత్యేకంగా తయారు చేసిన 72 కిలోల భారీ లడ్డూను తీసుకువచ్చి స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం లడ్డూను గణనాథుడికి నైవేద్యంగా సమర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడు బుద్ధ వెంకన్న, ఆర్యవైశ్య కార్పొరేషన్ డెవలప్‌మెంట్ చైర్మన్ దూండీ రాకేష్, దూండీ గణేష్ సేవా సమితి ప్రతినిధులు, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

**మహాగణపతిని దర్శించిన గణపతి సచ్చిదానంద స్వామి**

భవానిపురంలో ప్రతిష్ఠించిన 72 అడుగుల భారీ మట్టి గణపతిని మంగళవారం అవధూత దత్తపీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మహాగణపతి ఆశీస్సులు పొందారు. భారీ మట్టి విగ్రహాన్ని రూపొందించిన నిర్వాహకులను అభినందించారు. వినాయక చవితి ప్రాశస్త్యం, గణపతి విశిష్టతను భక్తులకు వివరించారు. అనంతరం సామాన్య భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహాగణపతిని దర్శించుకునేందుకు విజయవాడతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు దూండీ గణేష్ సేవా సమితి అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

---

### పల్నాటి ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన శివుడు

# కోడెల శివప్రసాద్

**(సెప్టెంబరు 16 డాక్టర్ కోడెల శివప్రసాదరావు వర్ధంతి సందర్భంగా ప్రత్యేక వ్యాసం)**

పదవి కోసం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసమే నిరంతరం తపించే నాయకులే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతారు. అధికారాన్ని స్వార్థానికి కాక ప్రజా సేవకు, సమాజ వికాసానికి సాధనంగా మలచిన అటువంటి మహోన్నత నాయకుడు డాక్టర్ కోడెల శివప్రసాదరావు. గుంటూరు జిల్లా నకరికల్లు మండలం కండ్లకుంట గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఆయన విద్యతోనే ఉన్నతి సాధ్యమని నమ్మి ఎంబీబీఎస్, ఎంఎస్ పూర్తి చేశారు. నరసరావుపేటలో వైద్యుడిగా జీవితం ప్రారంభించి పేదలకు రూపాయికే నాణ్యమైన చికిత్స అందిస్తూ ప్రజల గుండెల్లో 'రూపాయి డాక్టర్'గా సుస్థిర స్థానం సంపాదించుకున్నారు.

సమాజంలో సమూల మార్పు కేవలం వైద్య వృత్తితోనే సాధ్యం కాదని భావించిన కోడెల 1982లో ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ పిలుపునకు స్పందించారు. బడుగు, బలహీనవర్గాల ఆత్మ గౌరవ ప్రతీకగా నిలిచిన నందమూరి తారకరామారావు ఆహ్వానం మేరకు 1983లో క్రియాశీల రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అదే ఏడాది నరసరావుపేట నుంచి శాసనసభ్యుడిగా తొలిసారి ఎన్నికై పల్నాటి గడ్డపై అరాచక ఫ్యాక్షన్ రాజకీయాలకు స్వస్తి పలికి అభివృద్ధి యుగానికి నాంది పలికారు.

1983 నుంచి 1999 వరకు వరుసగా ఐదుసార్లు నరసరావుపేట నుంచి, 2014లో సత్తెనపల్లి నుంచి... మొత్తం ఆరుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజల్లో తనకున్న తిరుగులేని ఆదరణను చాటుకున్నారు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో హోం, వైద్యారోగ్యం, నీటిపారుదల, పంచాయతీరాజ్, పౌరసరఫరాలు వంటి కీలక శాఖల మంత్రిగా పనిచేసి సమర్ధవంతమైన పరిపాలనా ముద్ర వేశారు. విభజిత నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతిగా అత్యున్నత పదవిని అధిష్ఠించి సభను ఎంతో హుందాగా నడిపించారు. ఎన్ని ఉన్నత పదవులు అధిష్ఠించినా ఏనాడూ అహంకారం దరిచేరనీయకుండా సామాన్యుడిలానే మెలిగారు. క్యాన్సర్ రోగుల ఆక్రందనలను తీర్చేందుకు ఎన్టీఆర్ సంకల్పించిన 'బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి' స్థాపనలో, దానిని ఆసియా స్థాయి అత్యుత్తమ వైద్యశాలగా తీర్చిదిద్దడంలో వ్యవస్థాపక ట్రస్టీగా, మంత్రిగా ఆయన పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది.

**అభివృద్ధిలో చెరగని ముద్ర**

మహిళల్లో చైతన్యం నింపేలా తొమ్మిది నిర్దిష్ట లక్ష్యాలతో అమరావతిలో జాతీయ మహిళా పార్లమెంట్ సదస్సు నిర్వహించి మహిళ ఆర్థిక సాధికారతకు కృషి చేశారు. పల్నాడు ఫ్యాక్షన్ రాజకీయాలకు చరమగీతం పాడేలా యువతలో చైతన్యం తీసుకొచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లా అభివృద్ధికి ఆయన వేసిన అడుగులు చెక్కుచెదరనివి. పేటలో ఏ మూలకు వెళ్లినా ఆయన చేసిన అభివృద్ధి జాడలు నేటికీ కనిపిస్తాయి.

1997లో నరసరావుపేట దశాబ్ది ఉత్సవాలు నిర్వహించి పట్టణ సమగ్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. 200 పడకల ఆసుపత్రి, భువనచంద్ర టౌన్‌హాల్, ఆర్‌యూబీ నిర్మాణం, ఫ్లైఓవర్, స్టేడియం, షాదీఖానా, ఎస్‌ఆర్‌కేటీ, బీసీ, శివసంజీవ కాలనీల ఏర్పాటు, జేఎన్టీయూ విశ్వవిద్యాలయం, కేంద్రీయ విశ్వవిద్యాలయం, రోడ్ల విస్తరణ, సిమెంట్ రోడ్లు... ఇలా అనేక నిర్మాణాలను చూస్తే కోడెలా పేరే కనిపిస్తుంది. 2015లో పురపాలక సంఘం శతాబ్ది ఉత్సవాలు జరిపి సుమారు రూ.500 కోట్లతో నరసరావుపేటలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నకరికల్లులో 267 ఎకరాల్లో రిజర్వాయర్ ఏర్పాటుద్వారా పల్నాడు ప్రజల తాగునీటి అవసరాలు తీర్చారు. శ్మశాన వాటికలను నందన వనాలుగా మార్చారు. ఒకేరోజున వేలాది మంది విద్యార్థులతో చేతులు శుభ్రం చేయించి గిన్నిస్ బుక్ రికార్డులో చోటు సంపాదించారు. సత్తెనపల్లిలో పలు చెరువులను ఎన్టీఆర్ ఘాట్‌లుగా తీర్చిదిద్దారు. ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండను పర్యాటకంగా అభివృద్ధి చేశారు.

**పల్నాడు సర్వతోముఖాభివృద్ధిలో కోడెల వేసిన అడుగులు చెక్కుచెదరనివి**

నరసరావుపేటలో భువనచంద్ర టౌన్‌హాల్, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల, స్టేడియం, ఆర్‌యూబీ, ఫ్లైఓవర్, షాదీఖానా, 200 పడకల ప్రాంతీయ ఆసుపత్రి, నకరికల్లులో 267 ఎకరాల తాగునీటి రిజర్వాయర్, కోటప్పకొండ ఆధ్యాత్మిక-పర్యాటక అభివృద్ధి ఆయన దార్శనికతకు ప్రతీకలు. సత్తెనపల్లిలో రికార్డు స్థాయిలో లక్ష వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించి లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించడంతో పాటు, 50వేల ఇంకుడు గుంతల తవ్వకంతో జల విప్లవం సృష్టించారు. 2017లో ఏకకాలంలో దాదాపు 12వేల మందితో అవయవదాన ప్రతిజ్ఞ పత్రాలు సమర్పించేలా చేసి గిన్నిస్ వరల్డ్ రికార్డు నెలకొల్పారు. మహిళా సాధికారత కోసం తొలిసారిగా డ్వాక్రా సంఘాల ఏర్పాటుకు బాటలు వేసి... అమరావతిలో అంతర్జాతీయ మహిళా పార్లమెంట్‌ను సమర్థవంతంగా నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుంది.

రాజకీయ కక్షసాధింపులు, నిరాధార ఆరోపణలు కలిగించిన తీవ్ర మానసిక క్షోభ కారణంగా ఆయన తనువు చాలించడం తెలుగు ప్రజలను తీవ్రంగా కలచివేసింది. భౌతికంగా ఆయన దూరమైనా ఆయన కుటుంబ సభ్యులు తిరుమల శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి విరాళాలు అందిస్తూ, శ్రీశైలంలో భక్తుల వసతిగృహాన్ని నిర్మించి ఆయన సేవా వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. కార్యకర్తలకు కొండంత అండగా, ప్రజా సంక్షేమమే ఊపిరిగా బతికిన 'పల్నాటి పులి' డాక్టర్ కోడెల శివప్రసాదరావు ప్రజల జ్ఞాపకాల్లో, తెలుగుదేశం పార్టీ చరిత్రలో ఎల్లప్పుడూ సజీవంగానే ఉంటారు.

**నక్కా ఆనందబాబు**
**వేమూరు ఎమ్మెల్యే**



# ప్రజా తిరస్కృత వైసీపీకి
# కూటమిని ప్రశ్నించే హక్కు లేదు

- సూపర్ సిక్స్ హామీలు సూపర్ సక్సెస్ చేశాం
- వైసీపీ ఐదేళ్లలో చేయలేని అభివృద్ధి రెండేళ్లలో చేసి చూపించాం
- సంజామల ఎంపీడీవో కార్యాలయంలో మీడియాతో మంత్రి జనార్దన్ రెడ్డి

బనగానపల్లె (చైతన్య రథం): ప్రజలు 164 సీట్లతో కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీతో అధికారం కట్టబెడితే, వారి రుణం తీర్చుకునేందుకు ఇచ్చిన ప్రతి హామీ ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తుంటే.. వైసీపీ నేతలు తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని రాష్ట్ర రోడ్లు భవనాల మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. నేడు బనగానపల్లె నియోజకవర్గం సంజామల ఎంపీడీవో కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. 151 సీట్లనుంచి 11 సీట్లకు పడిపోయిన వైసీపీకి కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే నైతిక అర్హత లేదని స్పష్టం చేశారు. ప్రజలిచ్చిన తీర్పును గౌరవించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.

కూటమి ప్రభుత్వం ఇప్పటికే 90 శాతానికి పైగా అభివృద్ధి, సంక్షేమ హామీలను అమలు చేసిందని మంత్రి తెలిపారు. పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచి ఇచ్చామని, 'తల్లికి వందనం' పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ ప్రయోజనం కల్పిస్తున్నామని చెప్పారు. ఇద్దరు పిల్లలకే తల్లికి వందనం అంటూ హామీ ఇచ్చి మాట మార్చి మోసం చేసిన చరిత్ర వైసీపీదేనని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలకు 'స్త్రీ శక్తి' ద్వారా ఉచిత బస్సు ప్రయాణం కల్పించడంతో ప్రతి మహిళకు నెలకు సుమారు రూ.2 వేలనుంచి రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలుగుతోందన్నారు. రైతులకు ఇచ్చిన మాట మేరకు 'అన్నదాత సుఖీభవ'ను అమలు చేసి చూపించామని తెలిపారు.

**వైసీపీ ఐదేళ్ల పాలనకు..**
**కూటమి రెండేళ్ల పాలనకు ఇదే తేడా**

వైసీపీ ఐదేళ్ల పాలనలో జరగని అభివృద్ధిని కూటమి ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించిందని మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తే, కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కొత్త ఊపునిచ్చిందన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టి, గ్రామీణ మౌలిక వసతులను బలోపేతం చేస్తున్నామని తెలిపారు. గతంలో నిలిచిపోయిన ఇరిగేషన్ ప్రాజెక్టులను తిరిగి గాడిలోపెట్టి, సాగు మరియు తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

**ఐదేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ఇవ్వలేని వైసీపీ..**
**ఉద్యోగాలపై మాట్లాడటమా?**

ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా వేయని వైసీపీ.. వేలాది ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకుంటున్న మంత్రి నారా లోకేష్‌పై విమర్శలు చేయడం హాస్యాస్పదమని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. కష్టపడి చదువుకుని ఉద్యోగాలు సాధించిన టీచర్లను అవమానించేలా వైసీపీ నేతల వ్యాఖ్యలున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీపై సీబీఐ విచారణ అవసరం లేదని హైకోర్టు చెప్పినప్పటికీ అదే అంశాన్ని పదేపదే రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు.

**అక్రమ కేసుల వైసీపీ..**
**ప్రజాస్వామ్య పాఠాలు చెప్పడం విడ్డూరం**

మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చేస్తున్న అక్రమ కేసుల ఆరోపణల్లో వాస్తవం లేదని మంత్రి స్పష్టం చేశారు. గత రెండేళ్లలో అనేక ధర్నాలు,



నిరసనలు జరిగినప్పటికీ కూటమి ప్రభుత్వం ఆయనపై ఒక్క కేసు కూడా నమోదు చేయలేదన్నారు. అనుమతులు లేకుండా నిరసనలు చేసినా ప్రభుత్వం సంయమనంతో, ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరిస్తోందన్నారు. తనపై తొమ్మిది అక్రమ కేసులు పెట్టిన చరిత్ర వైసీపీ ప్రభుత్వానిదేనని, అలాంటి వారు నేడు ప్రజాస్వామ్యం, హక్కుల గురించి నీతులు చెప్పడం విడ్డూరమన్నారు. అక్రమ కేసులకు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలిచిన వైసీపీ.. ఇప్పుడు కూటమి ప్రభుత్వానికి ప్రజాస్వామ్య పాఠాలు చెబితే, ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. పంచాయతీల్లో అవినీతి జరిగితే ఉపేక్షించబోమని మంత్రి స్పష్టం చేశారు. నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**ఎల్ నినో ప్రభావమున్నా..**
**తాగునీటి సమస్య రాకుండా చర్యలు**

ఎల్ నినో ప్రభావంతో దేశవ్యాప్తంగా తాగునీటి సమస్య తలెత్తే అవకాశం ఉన్నప్పటికీ, రాష్ట్రంలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే స్థానికంగా అవుకు, రామభద్రపురం, కైప, టంగుటూరు చెరువులను నింపి తాగునీటి అవసరాలను తీర్చేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే, వైసీపీ నాయకులు కాలువలు, చెరువుల వద్ద ధర్నాలు చేయడం కేవలం రాజకీయ ప్రచారం కోసమేనని విమర్శించారు.

**స్థానిక సంస్థల ఎన్నికలను అపహాస్యం చేసిన వైసీపీ**

గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేశారని మంత్రి ఆరోపించారు. కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా అడ్డుకోవడం, అధికారుల ద్వారా బెదిరింపులు, నామినేషన్ల ఉపసంహరణకు ఒత్తిళ్లు వంటి అనేక అక్రమాలకు పాల్పడ్డారని విమర్శించారు. అలాంటి చరిత్ర ఉన్న వైసీపీ నాయకులు ఇప్పుడు స్థానిక ఎన్నికల గురించి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను పూర్తి పారదర్శకంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో, ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తుందన్నారు. గెలుపోటములు నిర్ణయించేది నాయకులు కాదని, ప్రజలే నిర్ణయిస్తారని మంత్రి స్పష్టం చేశారు.

మళ్లీ అధికారంలోకి వస్తామనే భ్రమలో వైసీపీ నాయకులు పగటి కలలు కంటున్నారని మంత్రి ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం తప్ప, ప్రజల కోసం వైసీపీ చేసిందేమీ లేదన్నారు. 151 సీట్లనుంచి 11 సీట్లకు పడిపోయిన పార్టీ.. ప్రజలు ఎందుకు తిరస్కరించారో ముందుగా ఆత్మపరిశీలన చేసుకోవాలి. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదనే వాస్తవాన్ని వైసీపీ నాయకులు మర్చిపోవద్దు అని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, మౌలిక వసతులపై నిర్దిష్టమైన లక్ష్యంతో ముందుకు సాగుతోందన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలకు కనిపిస్తున్న అభివృద్ధిని, అందుతున్న సంక్షేమాన్ని దాచలేరని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజలు వైసీపీని తిరస్కరించారు.. కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే మా లక్ష్యమని మంత్రి జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

# గ్రామీణ ప్రజారోగ్యానికి పెద్దపీట

- వైసీపీ హయాంలో శిలాఫలకాలకే పరిమితం
- కూటమిలోనే ప్రభుత్వ ఆస్పత్రుల నిర్మాణాలు
- ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అద్దంకి (చైతన్య రథం): గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం కొరిశపాడు మండలం, ప్రాసంగులపాడు గ్రామంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం పర్యటించారు. ముందుగా ప్రాసంగులపాడులో రూ.1.77 కోట్లతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం గ్రామీణ ప్రజారోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఆస్పత్రుల నిర్మాణాలకు నిధులు కేటాయించకుండా అనుమతులు, శిలాఫలకాలకే పరిమితమైందని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త ఆస్పత్రులను నిర్మిస్తున్నామన్నారు. వీటితోపాటు గతంలో నిర్లక్ష్యానికి గురైన ఆస్పత్రుల నిర్మాణాలను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. ప్రాసంగులపాడు ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశీలించిన అనంతరం మంత్రి గొట్టిపాటి సిబ్బందితో మాట్లాడారు. త్వరలోనే ఆస్పత్రి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం చేపడతామన్నారు. ప్రజలకు



వైద్య సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ప్రాసంగులపాడులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి భూమి దానం చేసిన దాతలను మంత్రి గొట్టిపాటి దుశ్శాలువాలతో సత్కరించారు. అనంతరం జరిగిన సామూహిక సీమంతాలు కార్యక్రమంలోనూ మంత్రి గొట్టిపాటి పాల్గొన్నారు.

**ఆరు పెద్దాసుపత్రులు... 30 హెల్త్ సబ్ సెంటర్లు**

అద్దంకి నియోజకవర్గంలోనే ఒక్కొక్కటి రూ.1.70 కోట్ల నుంచి రూ.2 కోట్ల వ్యయంతో ఆరు పెద్ద ఆస్పత్రులను నిర్మిస్తున్నామని మంత్రి గొట్టిపాటి తెలిపారు. వీటితోపాటు 30 హెల్త్ సబ్ సెంటర్ల నిర్మాణం కూడా చేపట్టామని పేర్కొన్నారు. వీటితోపాటు వైసీపీ ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా మిగిలిన వాటి నిర్మాణం పూర్తి చేస్తున్నామని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. వైద్య, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారని వెల్లడించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం తరువాత ప్రాసంగులపాడు ఎస్సీ కాలనీలో రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. రూ.50 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లు, సైడ్ డ్రెయిన్లను ప్రారంభించారు. రూ.33.70 లక్షల జల్ జీవన్ మిషన్ (జేజేఎం) నిధులతో పూర్తి చేసిన ఇంటింటికీ మంచినీటి కుళాయిల పథకాన్ని మంత్రి గొట్టిపాటి ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ప్రాసంగులపాడు ఎస్సీ కాలనీలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను వెంటనే పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులతోపాటు ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, కూటమి నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిరుద్యోగుల అవకాశాలపై సాక్షి విషం చిమ్ముతోంది!

- ఐదేళ్లు ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టూ భర్తీ చేయని వైసీపీకి ఇప్పుడు నిరుద్యోగులపై ప్రేమ పుట్టిందా?
- 160 ఉద్యోగాలు ఇస్తుంటే ఓర్వలేక తప్పుడు కథనాలతో అడ్డుకునే కుట్ర
- అభ్యర్థులు కోరిన విధానాన్నే అమలు చేస్తే అక్రమమా?
- కనీసం డైరెక్టర్ ఎవరో తెలుసుకోకుండా కథనం రాస్తారా? ఇదేనా 'సాక్షి' జర్నలిజం?
- ఉద్యోగాలు ఇవ్వడం మా విధానం.. అడ్డుపడటం వైసీపీ విధానం: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, సెప్టెంబర్ 15: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తుంటే చూసి ఓర్వలేక, వారి అవకాశాలపై కూడా విషం చిమ్మే స్థాయికి వైసీపీ, దాని కరపత్రం 'సాక్షి' దిగజారాయని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయకుండా నిరుద్యోగులను రోడ్లపై తిప్పిన వారు, కూటమి ప్రభుత్వం 160 పోస్టుల భర్తీకి ముందుకొస్తే ఇప్పుడు నీతులు చెబుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగం ఇవ్వరు... ఇచ్చేవారిని ఇవ్వనివ్వరు... నియామకాలు చేపడితే అనుమానాలు సృష్టిస్తారు... ఇదే వైసీపీ, సాక్షి మార్కు నిరుద్యోగ వ్యతిరేక రాజకీయం అని మంత్రి వ్యాఖ్యానించారు.

### ఐదేళ్లు ఏం చేశారు? ఒక్క పోస్టయినా భర్తీ చేశారా?

గత వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లు అధికారంలో ఉండి ఒక్క వెటర్నరీ డాక్టర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. ప్రస్తుతం సుమారు 300 పోస్టులు ఖాళీగా ఉంటే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి విడతలోనే 160 వెటర్నరీ డాక్టర్ పోస్టుల భర్తీకి అనుమతి ఇచ్చిందని తెలిపారు. ఐదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వాలనే ఆలోచన రాలేదు. ఇప్పుడు మేం ఉద్యోగాలు ఇస్తుంటే 'మరో రిక్రూట్‌మెంట్‌పై అనుమానాలు' అంటూ విషపు రాతలు రాస్తున్నారు. మీ బాధ ఉద్యోగాలు రావడం గురించా? లేక ఆ ఉద్యోగాలు కూటమి ప్రభుత్వంలో వస్తున్నాయన్నదా? నిరుద్యోగులకు వైసీపీ, సాక్షి సమాధానం చెప్పాలి అని మంత్రి ప్రశ్నించారు.

### చరిత్ర తెలుసుకోకుండా రాతలు రాస్తే అది వార్త కాదు.. విషప్రచారం

స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి వెటర్నరీ డాక్టర్ల నియామకాలను పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ ద్వారానే నిర్వహిస్తున్న విషయాన్ని 'సాక్షి' ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టిందని మంత్రి తెలిపారు. 28.10.2016న జారీ చేసిన జీవో 52 ప్రకారం మొత్తం 100 మార్కులతో మెరిట్ నిర్ణయించే స్పష్టమైన విధానం ఉందన్నారు. బీవీఎస్సీ మార్కులకు 60 మార్కులు, ఎంవీఎస్సీ అర్హతకు 10 మార్కులు, ప్రభుత్వ/ కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్లు లేదా స్థానిక సంస్థల్లో కాంట్రాక్ట్ సేవకు 10 మార్కులు, గ్రాడ్యుయేషన్ పూర్తయినప్పటి నుంచి సీనియారిటీకి సంవత్సరానికి నాలుగు మార్కుల చొప్పున గరిష్ఠంగా 20 మార్కులు కేటాయించే విధానం అమల్లో ఉందన్నారు. వైద్య ఆరోగ్య శాఖలో డాక్టర్ల నియామకాలు కూడా ఇదే తరహా వెయిటేజీ విధానంలో జరుగుతున్నాయని స్పష్టం చేశారు.

### అభ్యర్థులే కోరారు.. ప్రభుత్వం మానవీయంగా స్పందించింది

జాబ్ క్యాలెండర్‌లో భాగంగా జీవో 21 ద్వారా పోస్టులను ఏపీపీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం తొలుత నిర్ణయించిందని మంత్రి వివరించారు. అయితే గత ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని, ఇప్పుడు అకస్మాత్తుగా పరీక్షా విధానం తీసుకొస్తే ఇన్నేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులు నష్టపోతారని వెటర్నరీ నిరుద్యోగుల సంఘమే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందన్నారు. కనీసం




ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానాన్ని కొనసాగించాలని వారు కోరారని తెలిపారు. నిరుద్యోగుల విజ్ఞప్తిని వినడం తప్పా? ఎనిమిదేళ్లుగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు న్యాయం చేయడం నేరమా? వారు కోరిన విధానాన్ని పరిశీలించి అవకాశం కల్పిస్తే అందులో కూడా కుట్ర కనిపిస్తోందంటే 'సాక్షి' కళ్లకు రాజకీయ కళ్లద్దాలు ఎంత బలంగా అతుక్కుపోయాయో అర్థమవుతోంది అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. ఇది అత్యంత సాంకేతిక రంగం కావడం, వైద్య ఆరోగ్య శాఖలోనూ వెయిటేజీ విధానం అమలులో ఉండటం, అభ్యర్థుల విజ్ఞప్తిలో న్యాయం ఉండటంతో ప్రభుత్వం అన్ని అంశాలను పరిశీలించి జీవో 52 ప్రకారం పరీక్ష లేకుండా మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామకాలు నిర్వహించాలని ఏపీపీఎస్సీని కోరిందని మంత్రి తెలిపారు. అయితే ప్రస్తుత పని ఒత్తిడి, పరీక్ష లేకుండా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టేందుకు అవసరమైన సమయం లేకపోవడంతో ఈ ప్రక్రియను నిర్వహించలేమని ఏపీపీఎస్సీ తెలియజేసిందన్నారు. అందుకే జీవో 22 ద్వారా ఈ ఒక్కసారికి మాత్రమే పాత విధానంలో పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని స్పష్టం చేశారు. ఇక్కడ దాచింది ఏముంది? రహస్యం ఏముంది? ప్రభుత్వం జారీ చేసిన జీవోలోనే 'ఈ ఒక్కసారికి మాత్రమే' అని స్పష్టంగా ఉంది. భవిష్యత్ నియామకాలను ఏపీపీఎస్సీ ద్వారా పరీక్షా విధానంలో నిర్వహిస్తామని కూడా స్పష్టంగా పేర్కొన్నాం. అయినా అనుమానాలంటూ పొగ సృష్టించి అందులో రాజకీయ చలి కాచుకోవడం సాక్షికే చెల్లింది అని మంత్రి ఎద్దేవా చేశారు.

### డైరెక్టర్ ఎవరో కూడా తెలియదా? ఇదేనా మీ విశ్వసనీయత?

'సాక్షి' కథనంలో ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ డైరెక్టర్‌గా దామోదర్ నాయుడు ఉన్నట్లు పేర్కొనడాన్ని మంత్రి తప్పుబట్టారు. ప్రస్తుతం ఆయన డైరెక్టర్‌గా లేరని, ఒక మహిళా అధికారి ఇన్‌చార్జి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని స్పష్టం చేశారు. ఒక శాఖకు ప్రస్తుతం డైరెక్టర్ ఎవరో తెలుసుకోవడానికి కూడా కనీస ప్రయత్నం చేయకుండా కథనం రాసి, ప్రభుత్వంపై బురద చల్లితే దాన్ని జర్నలిజం అంటారా? హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద. వాస్తవాలు సున్నా.. విషప్రచారం వంద. ఇదే ఇప్పుడు సాక్షి పరిస్థితి అని అచ్చెన్నాయుడు తీవ్రంగా విమర్శించారు. ఎనిమిదేళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు చివరిసారిగా పాత విధానంలో అవకాశం కల్పిస్తున్నాం. తర్వాత నుంచి ఏపీపీఎస్సీ పరీక్షా విధానమే ఉంటుందని ముందుగానే స్పష్టం చేస్తున్నాం. ఇందులో అక్రమం ఎక్కడుంది? అనుమానం ఎక్కడుంది? ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న యువకుడి చేతిలో అపాయింట్‌మెంట్ ఆర్డర్ చూడాలని మేం కోరుకుంటున్నాం. ఆ అపాయింట్‌మెంట్ ఆర్డర్ ఆపి రాజకీయ లబ్ధి పొందాలని వైసీపీ కోరుకుంటోంది. ఇదే మాకూ వాళ్లకూ ఉన్న తేడా అని మంత్రి అన్నారు.

వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేసిందని, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే తన అనుకూల మీడియాతో అనుమానాలు సృష్టించి నియామక ప్రక్రియను వివాదాస్పదం చేయడానికి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. యువత భవిష్యత్తుపై రాజకీయ విషం చిమ్మడం మానుకోండి. మీ రాజకీయ కక్షలకు నిరుద్యోగులను బలి చేయొద్దు. వాస్తవాలను వక్రీకరించి ఎన్ని కథనాలు రాసినా నిజాన్ని దాచలేరు. కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం అవకాశాలు కల్పిస్తుంది. వైసీపీ–సాక్షి ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువతకు న్యాయం చేసే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

---

## లోకేష్ నాయకత్వ లక్షణాలు చూసి ఓర్వలేకపోతున్న గొడ్డలి పార్టీ

- రెండేళ్ల కూటమి పాలనలో రూ.8 లక్షల ఉద్యోగాల కల్పన
- నేటినుంచి యువత భవితకు భరోసా కార్యక్రమం మొదలు
- ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ వెల్లడి




మంగళగిరి (చైతన్య రథం): 20 లక్షల ఉద్యోగాల కల్పన దిశగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు కష్టపడుతున్నారని, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ఇప్పటికే 8 లక్షల ఉద్యోగాలు కల్పించిందని ప్రభుత్వ చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ స్పష్టం చేశారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ... మెగా డీఎస్సీ, పోలీస్ కానిస్టేబుల్ నియామకాలు, ఎంఎస్‌ఎంఈ, స్కిల్ డెవలప్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ అండ్ ఎలక్ట్రానిక్స్, పర్యాటక రంగాల ద్వారా ఉద్యోగాలు కల్పించడం జరిగిందని వివరించారు. మంత్రి నారా లోకేష్ నాయకత్వ లక్షణాలను చూసి ఓర్వలేక గొడ్డలి పార్టీ మెగా డీఎస్సీపై నిందలు వేస్తూ లోకేష్ ఇమేజ్‌ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో డీఎస్సీ ద్వారా ఇచ్చిన ఉద్యోగాలు సున్నా అని, నిరుద్యోగితలో రాష్ట్రం ప్రథమస్థానంలో నిలిచిందని, ఎన్‌సిఆర్‌బి సర్వే ప్రకారం 4,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకున్నారని అనూరాధ గుర్తు చేశారు. గత ప్రభుత్వం అనేక పరిశ్రమలను రాష్ట్రం నుంచి వెళ్లగొట్టిందని ఆరోపిస్తూ.. అదానీ గ్రూప్,, ఏపీఐఐసి, ఏషియా పల్ప్ అండ్ పేపర్, లులూ గ్రూప్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్‌సిఎల్, బీఆర్ షెట్టి అండ్ సన్స్, కియా అనుబంధ సంస్థలు, అమర్‌రాజా బ్యాటరీస్ వంటి కంపెనీలను తరలిపోయేలా దుశ్చర్యలకు పాల్పడ్డారని దుయ్యబట్టారు. యువతను గంజాయికి బానిసలుగా మార్చి అరాచక శక్తులుగా తయారు చేశారని ఆరోపించారు. ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలపై ఎస్ఐటీ విచారణలో రూ.150 కోట్ల స్కామ్ తేలిందని, ప్రభుత్వ స్ట్రాంగ్ రూమ్‌నుంచి పేపర్లను ప్రైవేట్ రిసార్ట్‌లకు తరలించి అనర్హుల చేత మూల్యాంకనం చేయించారని ఆమె వివరించారు. జగన్ ఈ అక్రమాలపై మౌనం వహిస్తున్నారని, 16 నెలల జైలు జీవితం, తండ్రి శవం పక్కన సంతకాల సేకరణ, 31 క్రిమినల్ కేసులు, 43 వేల కోట్ల జప్తు, వివేకానందరెడ్డి హత్య, తల్లి–చెల్లిని గెంటివేయడం వంటి అంశాలపై పార్ట్–1, పార్ట్–2గా ప్రజలకు చెప్పాలని సవాలు విసిరారు. ఈనెల 16నుంచి 29 వరకు కూటమి ప్రభుత్వం 'యువత భవితకు భరోసా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అనూరాధ తెలిపారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మంత్రులు యూనివర్సిటీలు, కళాశాలలు, కోచింగ్ సెంటర్లు సహా యువత ఉన్న ప్రతిచోట వారిని కలిసి ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ కల్పన కార్యక్రమాలు, మెగా డీఎస్సీ పారదర్శకత, అలాగే గత ప్రభుత్వ హయాంలో ఏపీపీఎస్సీలో జరిగిన అక్రమాలను వివరించనున్నారు. పచ్చి అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టాలని గొడ్డలి పార్టీ ప్రయత్నిస్తోందని, రాష్ట్ర ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారని పంచుమర్తి అనూరాధ స్పష్టం చేశారు.

---

## ఆళ్ల నాని ఆకస్మిక మృతి అత్యంత బాధాకరం

- ప్రజా జీవితంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం
- మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు



అమరావతి (చైతన్య రథం): ఆంధ్రప్రదేశ్ మాజీ ఉప ముఖ్యమంత్రి, మాజీ వైద్యారోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని ఆకస్మిక మరణంపట్ల రాష్ట్ర మంత్రులు కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ఆళ్ల నాని అకాల మరణం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆళ్ల నాని ప్రజా జీవితంలో చేసిన సేవలు చిరస్మరణీయమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా మంచి మనిషిగా ఆళ్ల నాని ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని పేర్కొన్నారు. ప్రజల కోసం ఆయన చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. ఆళ్ల నాని కుటుంబ సభ్యులు, అభిమానులకు మంత్రి నిమ్మల రామానాయుడు, కొలుసు పార్థసారథి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని కుటుంబ సభ్యులకు, అభిమానులకు భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఆళ్ల నాని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రులు ఆకాంక్షించారు.

# ఏనేటి కోండ్స్ సమస్యపై అచ్చెన్న చొరవకు అభినందనలు

- ఈడబ్ల్యూసీ ధ్రువపత్రాల జారీకి ప్రభుత్వం సానుకూల నిర్ణయం
- సీఎం చంద్రబాబు భరోసా.. ఒకట్రెండు రోజుల్లో ఉత్తర్వులు
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు
- సీఎం, మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఏనేటి కోండ్స్ ప్రతినిధులు



కోటబొమ్మాళి (చైతన్య రథం): ఏనేటి కోండ్స్ సామాజిక వర్గం ఎదుర్కొంటున్న కుల ధ్రువీకరణ పత్రాల సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి ఆదేశాలు జారీ చేయడంపై ఆ సామాజిక వర్గం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు మంగళవారం నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏనేటి కోండ్స్ సమస్య అత్యంత సున్నితమైనదని, ముఖ్యంగా పేద కుటుంబాలు కుల ధ్రువీకరణ పత్రాలు లేక సంక్షేమ పథకాల ప్రయోజనాలకు దూరమవుతున్నాయని తెలిపారు. గతంలో ఈ సామాజిక వర్గానికి గిరిజనులుగా గుర్తింపు ఉండటంతో ధ్రువీకరణ పత్రాలతోపాటు ఐటీడీఏ పాఠశాలలు, విద్యా, సంక్షేమ సదుపాయాలు అందేవని గుర్తుచేశారు. 2004 వరకు ఎలాంటి ఇబ్బంది లేకపోయినా తర్వాత పరిస్థితులు మారడంతో కుల ధ్రువీకరణ పత్రాల జారీలో సమస్యలు తలెత్తాయని చెప్పారు. ఫలితంగా పింఛన్లు, గృహాలు, విద్య, హాస్టల్ తదితర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అనేక పేద కుటుంబాలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పేదలకు అందాల్సిన సంక్షేమాన్ని మాత్రం నిలిపివేయకూడదన్న ఉద్దేశంతో గత రెండేళ్లుగా నిరంతరం ప్రయత్నిస్తున్నట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. జిల్లా కలెక్టర్, ప్రభుత్వ ఉన్నతాధికారులు, సంబంధిత మంత్రులతో పలుమార్లు చర్చించి, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సమస్యను తీసుకెళ్లినట్టు చెప్పారు. తన విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించి, ఏనేటి కోండ్స్ కుటుంబాలకు తాత్కాలికంగా సంక్షేమ పథకాలు అందేలా ఆదేశాలు జారీ చేయడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఒకట్రెండు రోజుల్లో సంబంధిత శాఖల నుంచి స్పష్టమైన ఉత్తర్వులు వెలువడేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. పింఛన్లకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించడంతోపాటు, ఇళ్లులేని వారికి గృహాల కోసం, ఇంటి స్థలాలు అవసరమైన వారికి వాటి కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. విద్య, హాస్టల్, గృహ నిర్మాణం తదితర సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ఏనేటి కోండ్స్ పేద కుటుంబాలకు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీమేరకు ఏనేటి కోండ్స్ సమస్య పరిష్కారానికి కృషి చేశానని, రెండేళ్లుగా ఈ అంశంపై నిరంతరంగా ప్రయత్నాలు కొనసాగించానని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సానుకూల నిర్ణయంతో ప్రస్తుతం తాత్కాలిక పరిష్కారం లభించిందని, పేదలకు సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని స్పష్టం చేశారు. ఏనేటి కోండ్స్ సామాజిక వర్గం ఐక్యంగా ఉండి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సూచించారు. తమ సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి అచ్చెన్నాయుడికి ఈ సందర్భంగా కుల ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోటబొమ్మాళి, సారవకోట, పాతపట్నం, టెక్కలి, సంతబొమ్మాళి మండలాలకు చెందిన ఏనేటి కోండ్స్ ప్రతినిధులు రాజేష్, గణపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో అత్యంత కీలకం

***ఇంజనీర్స్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు శుభాకాంక్షలు***

అమరావతి (చైతన్య రథం): ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి, అందించిన సేవలను స్మరించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, నిబద్ధతతో ఇంజనీర్లు దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో గతంలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. పోలవరం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీ-నీవా వంటి దశాబ్దాల కలల ప్రాజెక్టుల పురోగతిలో ఇంజనీర్ల కృషి ప్రశంసనీయమని అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యం నేటి ఇంజనీర్లకు ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ఇంజనీర్లు సాంకేతికతను ప్రజా ప్రయోజనాలకు మరింత విస్తృతంగా వినియోగించాలని ఆకాంక్షించారు. ఇంజనీర్ల విజ్ఞానం రాష్ట్ర ప్రగతికి బలమని, వారి నైపుణ్యం జలవనరుల అభివృద్ధికి వెన్నెముక వంటిదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు అందించేందుకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు రాష్ట్రాభివృద్ధికి మరింతగా దోహదపడాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు.



# ట్రామాడోల్ దుర్వినియోగంపై తనిఖీలు

- 100 మందుల దుకాణాల్లో తనిఖీలు..
- 55 చోట్ల నిబంధనల ఉల్లంఘనలు
- జంగారెడ్డిగూడెంలో 7,550 ట్రామాడోల్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఐదుగురి అరెస్టు
- మంత్రి సత్యకుమార్ ఆదేశాలతో ఔషధ నియంత్రణ శాఖ ప్రత్యేక తనిఖీలు

అమరావతి (చైతన్య రథం): ట్రామాడోల్ ఇంజెక్షన్ల అక్రమ విక్రయాలు, దుర్వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు చేపట్టింది. వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలతో ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ రాష్ట్రవ్యాప్తంగా 100 మందుల దుకాణాల్లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 55చోట్ల నిబంధనల ఉల్లంఘనలు బయటపడ్డాయి. వీటిలో 53 చిన్నస్థాయి ఉల్లంఘనలు కాగా, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో రెండుచోట్ల పెద్దమొత్తంలో మందుల కొనుగోళ్లు, విక్రయాలకు సంబంధించిన బిల్లులు, రికార్డులు చూపించకపోవడంతో అధికారులు వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. తనిఖీల్లో వెలుగుచూసిన అక్రమాలపై అధికారులు మంత్రికి నివేదిక అందజేశారు. ట్రామాడోల్‌తోపాటు కఠిన నిబంధనల పరిధిలో ఉన్న ఇతర మందుల కొనుగోళ్లు, విక్రయాల రికార్డులను కూడా అధికారులు పరిశీలించారు.

### జంగారెడ్డిగూడెం ఘటనతో వెలుగులోకి

రాష్ట్రవ్యాప్త తనిఖీలకు ప్రధాన కారణమైన ఘటన జంగారెడ్డిగూడెంలో వెలుగుచూసింది. జీలుగుమిల్లి గ్రామంలోని ఆయిల్‌పామ్ తోటలో పెద్ద సంఖ్యలో ఖాళీ, పగిలిన ఇంజెక్షన్ సీసాలు, ఉపయోగించిన సిరంజీలు కనిపించడంతో జంగారెడ్డిగూడెం డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ పి మల్లికార్జున్ పరిశీలించారు. అవి 'ట్రామాడెక్స్', 'ట్రామెక్' పేర్లతో ఉన్న ట్రామాడోల్ ఇంజెక్షన్లుగా గుర్తించారు. తీవ్రమైన నొప్పి నివారణకు వైద్యపరంగా ఉపయోగించే ట్రామాడోల్‌ను వైద్యుల సూచన, నిబంధనల మేరకే విక్రయించాల్సి ఉంటుంది. అయితే మత్తు కలిగించే ప్రభావం కారణంగా కొందరు దీనిని దుర్వినియోగం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. కొందరు మందుల దుకాణాల నిర్వాహకులు మధ్యవర్తులతో కలిసి సరైన బిల్లులు, రికార్డులు లేకుండా ఇంజెక్షన్లను విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది.

### 7,550 ఇంజెక్షన్లు స్వాధీనం

ట్రామాడోల్ తయారీ సంస్థలనుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు జరిగిన సరఫరా వివరాలను అధికారులు పరిశీలించగా జంగారెడ్డిగూడెం ప్రాంతంలోని కొన్ని మందుల దుకాణాలు భారీగా ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్టు గుర్తించారు. దీంతో శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ, డి. రూప పెద్దింటి మెడికల్ ఏజెన్సీల్లో తనిఖీలు చేపట్టారు. శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెడికల్ ఏజెన్సీ ఈ ఏడాది రెండు బిల్లుల ద్వారా 20 వేల ట్రామాడోల్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్లు గుర్తించారు. అయితే వాటి విక్రయ బిల్లులు, నిల్వ వివరాలను నిర్వాహకులు చూపించలేదు. విచారణలో నాలుగు పెట్టెల ట్రామాడెక్స్ ఇంజెక్షన్లను ఓ స్నేహితుడి చెక్కపనుల దుకాణంలో దాచినట్టు బయటపడింది. అక్కడ తనిఖీ చేయగా 7,550 ఇంజెక్షన్లు లభించడంతో అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వీటిని జంగారెడ్డిగూడెం, మేడ్యానపు వరిగూడెం, వేగవరం, కుక్కునూరు తదితర ప్రాంతాల్లోని మందుల దుకాణాలు, వ్యక్తులకు సరఫరా చేసినట్టు విచారణలో వెల్లడైంది.

### నకిలీ బిల్లులతో అక్రమ సరఫరా

మరో ఏజెన్సీ అయిన డి. రూప పెద్దింటి మెడికల్ ఏజెన్సీ గత రెండేళ్లలో 5,200 ట్రామెక్ ఇంజెక్షన్లు కొనుగోలు చేసినట్టు అధికారులు గుర్తించారు. వాటిలో 3,930 ఇంజెక్షన్లను తెలంగాణలోని ఓ మందుల దుకాణానికి విక్రయించినట్లు బిల్లులు చూపించారు. అయితే ఈ లావాదేవీ నకిలీదని తెలంగాణ అధికారులు గుర్తించారు. నకిలీ బిల్లులు సృష్టించి, వాస్తవానికి ఆ మందులను ఇతర దుకాణాలకు బిల్లులు లేకుండా సరఫరా చేసినట్టు విచారణలో తేలింది. ఈ వ్యవహారంపై ఔషధ నియంత్రణ శాఖ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో జంగారెడ్డి గూడెం పోలీసులు ఐదుగురిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అరెస్టయిన వారిలో మందుల దుకాణాల యజమానులు, ఓ ఉద్యోగి ఉన్నారు.

### లైసెన్సుల రద్దుకు చర్యలు

జంగారెడ్డిగూడెం ఘటనతోపాటు రాష్ట్రవ్యాప్తంగా తనిఖీల్లో బయటపడిన అక్రమాలపై ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ తదుపరి చర్యలకు సిద్ధమైంది. పెద్ద మొత్తంలో అక్రమ లావాదేవీలకు పాల్పడిన మందుల దుకాణాల లైసెన్సులు రద్దు చేసేందుకు చర్యలు చేపడుతోంది. ట్రామాడోల్ లేదా ఇతర కఠిన నిబంధనలున్న మందులను అక్రమంగా తరలించడం, అనుమతి లేకుండా నిల్వ చేయడం, సరైన రికార్డులు లేకుండా విక్రయించడం వంటి చర్యలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. పోలీసులతో పాటు ఇతర అమలు సంస్థల సహకారంతో దర్యాప్తు కొనసాగుతుందని, రికార్డుల పరిశీలన ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ డైరెక్టర్ జనరల్ అరుణ్‌బాబు తెలిపారు.



చైతన్యరథం

# విమర్శలు చేస్తే తగ్గేది లేదు..

# నెల్లూరు కోసం పదింతలు పనిచేస్తా



- వైసీపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు..
- వారి విమర్శలకు సమాధానం నా పనితీరే..
- డిసెంబర్ నాటికి ఆగిపోయిన యూజీడీ పనులు పూర్తి..
- అక్టోబర్ 2నాటికి అల్లీపురం డంపింగ్ యార్డ్ ఖాళీ
- నెల్లూరు అభివృద్ధికి దాతలు, కార్పొరేట్ సంస్థలనుంచి రూ.200 కోట్లు సమీకరించాం
- మీడియా సమావేశంలో మంత్రి పొంగూరు నారాయణ

నెల్లూరు (చైతన్య రథం): నెల్లూరు నగర అభివృద్ధి కోసం తాను చేస్తున్న మంచి పనులను కూడా వైసీపీ నేతలు రాజకీయం చేస్తున్నారని, వారు ఎన్ని విమర్శలు చేసినా తాను వెనక్కి తగ్గేది లేదని రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ స్పష్టం చేశారు. తనను ఎంత రెచ్చగొడితే అంతకు పదింతలు ఎక్కువగా నెల్లూరు ప్రజల కోసం పనిచేసి చూపిస్తానని అన్నారు. నెల్లూరులో మీడియాతో మాట్లాడుతూ ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.

నగరంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా సీఎస్ఆర్ నిధులతో ప్రతి ఐదు మీటర్లకు ఒక చెట్టు చొప్పున మొక్కలు నాటించినట్లు మంత్రి తెలిపారు. ప్రజల పన్నుల డబ్బులు, మున్సిపాలిటీ లేదా ప్రభుత్వ నిధులు వినియోగించకుండా దాతలు, పర్యావరణ ప్రేమికుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. చెట్లు నాటే కార్యక్రమంపై వైసీపీ నేతలు వ్యాఖ్యలు చేయడంతో స్పందించి మరిన్ని మొక్కలు నాటించామని తెలిపారు. కాలుష్యరహిత నగరాల విభాగంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నెల్లూరుకు జాతీయ అవార్డు రావడం గర్వకారణమన్నారు. ఏపీ నుంచి ఎంపికైన మూడు మున్సిపాలిటీల్లో నెల్లూరు ఉండటం నగర ప్రజల విజయమని పేర్కొన్నారు.

గత వైసీపీ ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను విధించడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 153 లక్షల టన్నుల చెత్తను పేరుకుపోయేలా చేసి వెళ్లిందని నారాయణ విమర్శించారు. 2014--19 మధ్య తాము మంజూరు చేసిన నెల్లూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను గత ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. విజన్ లేకపోవడం వల్లే ఇలాంటి నిర్ణయాలు తీసుకున్నారని మండిపడ్డారు. చిన్ననాటి నుంచి అల్లీపురం వద్ద కొండలా పేరుకుపోయిన డంపింగ్ యార్డ్ సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు. డంప్ యార్డ్‌లోని చెత్తను ప్రాసెస్ చేసి ఖాళీ చేసే ప్రక్రియ తుది దశకు చేరుకుందని, ప్రస్తుతం మిగిలిన సుమారు 60 వేల టన్నుల చెత్తను రోజుకు 2 వేల టన్నుల చొప్పున తొలగిస్తున్నట్లు తెలిపారు. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2 నాటికి అల్లీపురం డంపింగ్ యార్డ్‌ను పూర్తిగా ఖాళీ చేస్తామని ప్రకటించారు.

వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ రెండేళ్లలో అందుబాటులోకి వస్తుందని, అది ప్రారంభమైన తర్వాత 100 కిలోమీటర్ల పరిధిలో చెత్త కుప్పలు కనిపించకుండా శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి అన్నారు. గతంలో డంపింగ్ యార్డ్ దుర్వాసన సమస్యను పరిష్కరించాలని స్థానిక నాయకులు పలుమార్లు తన దృష్టికి తీసుకొచ్చారని గుర్తుచేశారు.

నెల్లూరు నగరంలో యూజీడీ పనులపై మంత్రి మాట్లాడుతూ.. 2014--19 మధ్య రూ.550 కోట్లతో చేపట్టిన యూజీడీ పనులను 90 శాతం పూర్తి చేశామని తెలిపారు. గత ప్రభుత్వం మిగిలిన 10 శాతం పనులను నిలిపివేయడంతో పాటు హడ్కో రుణాలు కూడా వెనక్కి వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆ రుణాలను తిరిగి రివైవ్ చేయడానికి ఏడాది సమయం పట్టిందని, సీఎం చంద్రబాబు ఆదేశాలతో కేంద్రం, హడ్కోతో చర్చించి రుణాలను మళ్లీ తీసుకొచ్చామని చెప్పారు. నిలిచిపోయిన యూజీడీ పనులను వేగవంతం చేసి వచ్చే డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

నెల్లూరు నగరంలో విద్యా రంగాన్ని కూడా ఆధునీకరిస్తున్నామని నారాయణ చెప్పారు. 15 హైస్కూళ్లు, 45 అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్థాయిలో ఆధునీకరిస్తున్నామని తెలిపారు. ఆర్ఎస్ఆర్ స్కూల్, మూలాపేట బాలికల పాఠశాలలు, వీఆర్ స్కూల్ తదితర విద్యాసంస్థలను ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. విద్యాశాఖ మంత్రి రేపు ఉదయం 10 గంటలకు ఆర్ఎస్ఆర్, మూలాపేట పాఠశాలలను ప్రారంభిస్తారని తెలిపారు. వచ్చే ఏడాది జూన్ 12 నాటికి నగరంలోని 15 హైస్కూళ్లు, 45 అంగన్‌వాడీ కేంద్రాల ఆధునీకరణను పూర్తి చేస్తామని వెల్లడించారు. నెల్లూరు అభివృద్ధికి ప్రభుత్వ నిధులకే పరిమితం కాకుండా దాతలు, కార్పొరేట్ సంస్థల సహకారాన్ని సమీకరిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు వారి ఉదార సహకారంతో సుమారు రూ.200 కోట్లను సమీకరించినట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు చేపడుతున్నానని, తనకు డబ్బు సంపాదించాలనే ఆశ ఉంటే తన వ్యాపార సంస్థల్లోనే సంపాదించుకునే అవకాశం ఉందన్నారు. తన పిల్లలకు వ్యాపార బాధ్యతలు అప్పగించానని, వారు నిజాయితీగా వ్యాపారం చేసుకుంటున్నారని తెలిపారు. తాను నెల్లూరులో పుట్టి పెరిగిన వ్యక్తినని, పేద కుటుంబం నుంచి ఎదిగినందున పేదల కష్టాలు తనకు తెలుసని నారాయణ అన్నారు. నెల్లూరు ప్రజల కోసం పనిచేయడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలకు అవగాహన, విజన్ లేకుండా విమర్శలు చేయడం తప్ప అభివృద్ధిపై మాట్లాడే అవకాశం లేదని విమర్శించారు. తనపై ఎన్ని విమర్శలు చేసినా భయపడేది లేదని, ప్రజల కోసం మరింత పట్టుదలతో పనిచేస్తానని మంత్రి నారాయణ స్పష్టం చేశారు.

# స్థానిక సమరానికి సై..!

## విజయమే లక్ష్యంగా 'కూటమి' వ్యూహం - ప.గో. నేతలతో మంత్రి గొట్టిపాటి కీలక భేటీ



అమరావతి (చైతన్య రథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా శ్రేణులను సమాయత్తం చేస్తున్నామని పశ్చిమగోదావరి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి,ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఎన్నికలకు సన్నద్ధత, అనుసరించాల్సిన వ్యూహాలపై పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కూటమి ముఖ్యనేతలతో మంగళవారం తాడేపల్లిలోని క్యాంపుకార్యాలయంలో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానికసంస్థల ఎన్నికలపై నేతలతో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలు, అభ్యర్థుల ఎంపిక, క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణుల సమన్వయం తదితర అంశాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. గ్రామ, మండలస్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు కూటమి పార్టీల శ్రేణులు సమన్వయంతో పనిచేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు.

### సమన్వయంతో ముందుకు..

స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా పని చేయాలని మంత్రి గొట్టిపాటి పిలుపు నిచ్చారు. కూటమి పార్టీల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని, ఎలాంటి సమన్వయ లోపాలకు తావులేకుండా ముందుకు సాగాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటిని పరిష్కరించుకుంటూ ఎన్నికలను ఎదుర్కోవాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

### అభివృద్ధి, సంక్షేమమే అజెండా

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించాలని చెప్పారు.

గ్రామ, మండలస్థాయిలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో తిరుగులేని విజయం సాధించవచ్చని మంత్రి పేర్కొన్నారు. స్థానిక సమరంలో కూటమి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ, సీనియర్ నేత, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మంతెన రామరాజు, జనసేన సమన్వయకర్తలు, కూటమి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

### సాగర తీర మహాగణపతి నవరాత్రోత్సవాలకు

# హాజరైన గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

### ఘనస్వాగతం పలికిన మంత్రి కొల్లు రవీంద్ర, జిల్లా కూటమి నాయకులు



మచిలీపట్నం (చైతన్య రథం): మంగినపూడి తీరంలో ఏర్పాటు చేసిన సాగర తీర మహాగణపతి ఉత్సవాల్లో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొన్నారు. భరతనాట్యం, కోలాటంతో మంత్రి కొల్లు రవీంద్ర, కూటమి నేతలు ఘనంగా స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని, వేదపండితుల ఆశీర్వాదం పొందారు. లక్ష ఇళ్లనుండి మట్టి సేకరించి విగ్రహం తయారు చేసినట్టు మంత్రి కొల్లు రవీంద్ర వివరించారు. బందరు ప్రాంతానికి పర్యాటక శోభ తీసుకొచ్చే లక్ష్యంతో వినాయక ఉత్సవాలకు శ్రీకారం చుట్టామని తెలియజేయడంతో.. వినాయక ఉత్సవాల కోసం చేసిన ఏర్పాట్లతో బందరుకి ఆధ్యాత్మిక, పర్యాటక శోభ వచ్చిందని గవర్నర్ కితాబిచ్చారు.



# 19న సీఎం చంద్రబాబు విశాఖ పర్యటన

- 26,426 మంది పేదలకు ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడ్స్
- ఏయూ మైదానంలో ప్రతిష్టాత్మకంగా పంపిణీ కార్యక్రమం
- పర్యటన ఏర్పాట్లపై ఎమ్మెల్యేలు, అధికారులతో మంత్రి డోలా సమీక్ష

విశాఖపట్నం (చైతన్య రథం): పేదల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ఈనెల 19న విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటించనున్నారు. ఈ సందర్భంగా 26,426 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడ్స్ అందజేయనున్నారు. ముఖ్యమంత్రి పర్యటన, పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న పట్టాల పంపిణీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా లబ్ధిదారుల వివరాలను ముందుగానే సేకరించి, వారికి ఆహ్వాన పత్రాలు అందజేయాలని చెప్పారు. వేదికకు చేరుకునే మార్గం, కేటాయించిన గ్యాలరీ తదితర వివరాలను వారికి ముందుగానే తెలియజేయాలని సూచించారు. నిర్ణీత సమయానికి లబ్ధిదారులంతా చేరుకునేలా, సౌకర్యవంతమైన వాతావరణంలో పట్టాల పంపిణీ జరిగేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### 26,426 మంది లబ్ధిదారులు

విశాఖపట్నం జిల్లాలో ఇళ్ల స్థల పట్టాలు, కన్వేయన్స్ డీడ్స్ పంపిణీకి 26,426 మంది అర్హులైన లబ్ధిదారులను గుర్తించినట్లు కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ తెలిపారు. జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా లైన్ లిస్టింగ్ సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. భీమిలిలో 4,198, గాజువాకలో 5,597, పెందుర్తిలో 2,896, విశాఖ తూర్పులో 5,107, విశాఖ ఉత్తరంలో 2,425, విశాఖ దక్షిణంలో 1,228, విశాఖ పశ్చిమంలో 4,975 మంది లబ్ధిదారులు ఉన్నట్లు వివరించారు.



ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో జరిగే కార్యక్రమంలో అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇళ్ల స్థలం, సంబంధిత హక్కు పత్రాలు అందేలా యంత్రాంగం చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు.

### ఆర్కే బీచ్‌లో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'

అదే రోజు బీచ్ రోడ్డులో 'సాగర స్వచ్ఛత' పేరుతో 'స్వర్ణాంధ్ర--స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందులో భాగంగా ఇన్కాయిస్ ఆధ్వర్యంలో చేపట్టనున్న 'నిర్మల్ సాగర్' పైలట్ ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు చెప్పారు. బీచ్ క్లీనింగ్, సముద్ర వ్యర్థాల రీసైక్లింగ్, ఉపాధి కల్పన తదితర అంశాలు ఈ ప్రాజెక్టులో ఉంటాయని వివరించారు.

కేంద్ర కార్యదర్శితోపాటు యూఎన్‌డీపీ ప్రతినిధులు కార్యక్రమంలో భాగస్వాములు కానున్నట్లు తెలిపారు. 'సాసా' కార్యక్రమం వేదిక ఇంకా ఖరారు కాలేదని కలెక్టర్ పేర్కొన్నారు. బీచ్ రోడ్డుతో పాటు గాజువాకలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న టెర్రస్ కల్చర్, వాననీటి నిర్వహణ, నరవలోని మురుగునీటి శుద్ధీకరణ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలను కూడా పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. సమీక్షా సమావేశంలో ఎంపీ భరత్, ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, వంశీకృష్ణ శ్రీనివాస్, ఎన్టీఆర్ వైద్యారోగ్య సేవా ట్రస్ట్ ఛైర్మన్ సీతంరాజు సుధాకర్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ జి. విద్యాధరి, డీసీపీ మేరీ ప్రశాంతి, డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఆర్డీవోలు దిలీప్ చక్రవర్తి, సంగీత్ మాధుర్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# డీఎస్సీపై వైసీపీ ఆరోపణలు నిరాధారం



- ఉద్యోగాల కల్పనను ఓర్వలేకే వైసీపీ దుష్ప్రచారం
- ధ్వజమెత్తిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

తాడేపల్లి (చైతన్య రథం): డీఎస్సీ నియామకాలపై వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కూటమి ప్రభుత్వం పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా ఉద్యోగ నియామకాలు చేపడుతుంటే వాటిని ఓర్వలేక వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగ యువతకు జరిగిన అన్యాయాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని మంత్రి అన్నారు. ఐదేళ్లపాటు ఉద్యోగాల భర్తీని నిర్లక్ష్యం చేసిన వారు ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు కల్పిస్తుంటే విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. స్పోర్ట్స్ కోటా నియామకాలపై కూడా నిబంధనల ప్రకారమే అర్హత, ప్రతిభ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగుతుందని మంత్రి స్పష్టం చేశారు. క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం పూర్తి ప్రోత్సాహం అందిస్తోందన్నారు. క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రతిభ కలిగిన క్రీడాకారులకు తగిన అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

డీఎస్సీ పేరుతో నిరుద్యోగ యువతను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను వైసీపీ నేతలు మానుకోవాలని మంత్రి హితవు పలికారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రతి నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఉద్యోగాలు అమ్ముకున్నారని ఆరోపణలు చేస్తున్న వైసీపీ నేతలు ముందుగా తమ ప్రభుత్వ హయాంలో జరిగిన నియామకాలు, అవకతవకలపై ప్రజలకు సమాధానం చెప్పాలని మంత్రి డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత ప్రజలను రెచ్చగొట్టేందుకు నిరాధార ఆరోపణలు చేయడం వైసీపీ నేతలకు పరిపాటిగా మారిందని విమర్శించారు. యువతకు ఉద్యోగాలు రావడం, నిరుద్యోగులకు భరోసా కల్పించడం వైసీపీకి ఇష్టం లేదని, అందుకే కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, ఉద్యోగ కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు. డీఎస్సీ నియామకాలపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో ఫిర్యాదు చేయాలని, ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదని మంత్రి సూచించారు. నిరుద్యోగ యువత ప్రయోజనాలను కాపాడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# టీటీడీ ఉద్యోగుల హౌస్ సైట్ల సమస్యకు పరిష్కారం దిశగా కీలక అడుగు

- ఉద్యోగుల సంక్షేమానికి ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం
- మీడియాతో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు

తిరుమల(చైతన్యరథం): టీటీడీ ఉద్యోగుల హౌస్ సైట్లకు సంబంధించి కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం లభించేదిశగా కీలక అడుగు పడిందని టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు తెలిపారు. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి, వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించడం ఎంతో సంతోషకరమని ఆయన అన్నారు. మంగళవారం తిరుమలలోని తన క్యాంపు కార్యాలయంలో టీటీడీ ఉద్యోగుల హౌస్ సైట్ల అంశంపై బోర్డు సభ్యులు, ఉద్యోగ సంఘాల నాయకులతో ఛైర్మన్ సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల హౌస్ సైట్ల అంశానికి సంబంధించి సుమారు రూ.230కోట్ల వ్యయం అవుతుందని పరిశీలించిన అనంతరం, అనుభవం ఉన్న వ్యక్తులతో ప్రత్యేకంగా సబ్‌కమిటీని ఏర్పాటుచేశామని తెలిపారు. సబ్‌కమిటీ ఈ అంశాన్ని కూలంకషంగా పరిశీలించి సమగ్ర ప్రతిపాదనను అందించిందని, ఆ ప్రతిపాదనను టీటీడీ పాలకమండలి సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించారని చెప్పారు. ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేందుకు ఇటీవల బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక అందించే సందర్భంగా ముఖ్యమంత్రిని కలిసినప్పుడు ఈ అంశంపై చర్చించామని తెలిపారు. ఉద్యోగుల సమస్యను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించడంతోపాటు, టీటీడీ ఉద్యోగుల కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని స్పష్టంగా ఆదేశించారని చెప్పారు. దీనికి తన పూర్తి సహకారం ఉంటుందని ముఖ్యమంత్రి హామీఇవ్వడం ఉద్యోగుల సంక్షేమం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని ఛైర్మన్ పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో అధికారులు, సిబ్బంది ప్రస్తుతం ఎంతో బిజీగా ఉన్నందున, బ్రహ్మోత్సవాలు పూర్తయిన వెంటనే ఉద్యోగుల హౌస్‌సైట్లకు సంబంధించిన కార్యక్రమాన్ని కార్యరూపంలోకి తీసుకురావడానికి చర్యలు ప్రారంభిస్తామని తెలిపారు.



### ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌పైనా దృష్టి

టీటీడీ ఉద్యోగులకోసం ప్రతిపాదించిన ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్‌కూడా ముఖ్యమంత్రి ప్రాధాన్యంగా భావిస్తున్న ప్రాజెక్టు అని ఛైర్మన్ తెలిపారు. గతంలోనే ఈప్రాజెక్టుకు సంబంధించిన ప్రతిపాదనలు, అనుమతులు ఉన్నాయని, ప్రస్తుతం దీనిని ఫేజ్–, ఫేజ్–2గా చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారని చెప్పారు. ఈ రెండు కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లి త్వరితగతిన కార్యరూపం దాల్చేలా చర్యలు చేపడతామని తెలిపారు.

### పాత గెస్ట్‌హౌస్‌ల స్థానంలో టీటీడీ ఆధ్వర్యంలోనే కొత్త నిర్మాణాలు

తిరుమలలోని పాత గెస్ట్‌హౌస్‌ల స్థానంలో కొత్త గెస్ట్‌హౌస్‌లనిర్మాణానికి సంబంధించి కూడా ముఖ్యమంత్రి పలుసూచనలు చేశారని ఛైర్మన్ తెలిపారు. ఏ గెస్ట్‌హౌస్‌ను అయితే తొలగిస్తామో, అదే ప్రదేశంలో అదే నమూనాలో కొత్త గెస్ట్‌హౌస్‌ను టీటీడీ ఆధ్వర్యంలోనే నిర్మించాలని, ప్రైవేట్ సంస్థలకు అప్పగించరాదని ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. తిరుమలలో వసతి సౌకర్యాల విషయంలో అనవసరమైన కాంట్రాక్టర్ల వ్యవస్థ ఉండకూడదని, టీటీడీ స్వయంగా నిర్మించి నిర్వహించే విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్య మంత్రి సూచించారని తెలిపారు. అదేవిధంగా అవసరంలేని విధంగా కొత్త గదులను అదనంగా నిర్మించకూడదని కూడా ముఖ్యమంత్రి ఆదేశించారని ఛైర్మన్ వెల్లడించారు.

### ఉద్యోగుల సహకారం కీలకం

కొన్నేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల హౌస్ సైట్ల సమస్య పరిష్కారం దిశగా తమ పాలకమండలి ఆధ్వర్యంలో ముందడుగు పడటం ఎంతో సంతృప్తి నిచ్చే విషయమని ఛైర్మన్ అన్నారు. టీటీడీ ఉద్యోగులు భక్తుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన కోరారు. తిరుమలకు వచ్చే భక్తులను సరైన మార్గంలో నడిపిస్తూ, వారికి సౌకర్యవంతమైన దర్శనం కల్పించడంతోపాటు అవసరమైన వసతులను అందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని చెప్పారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించి తమ బోర్డు పూర్తి సహకారం అందిస్తుందని, ఉద్యోగులు భక్తుల సంక్షేమాన్ని, టీటీడీ ప్రతిష్ఠను దృష్టిలో ఉంచుకుని విధులు నిర్వర్తించాలని ఛైర్మన్ ఉద్యోగులను కోరారు.

ఈ సమావేశంలో టీటీడీ పాలక మండలి సభ్యులు శ్రీమతి పనబాక లక్ష్మి, శ్రీ జ్యోతుల నెహ్రూతో పాటు ఉద్యోగ సంఘాలనాయకులు పాల్గొన్నారు. ఉద్యోగుల హౌస్ సైట్ల సమస్య పరిష్కారానికి చొరవ తీసుకున్న టీటీడీ పాలకమండలికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఉద్యోగ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీకి గుడ్‌బై.. టీడీపీకి జై..


- కూటమి పాలనపై పెరుగుతున్న విశ్వాసం
- వైసీపీకి వరుస షాక్‌లు.. టీడీపీలోకి భారీగా చేరికలు
- చంద్రబాబు పాలనకు పెరుగుతున్న ప్రజాదరణకు చేరికలే నిదర్శనం
- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పాలనపై ప్రజల్లో విశ్వాసం
- రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి (చైతన్య రథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనకు రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సుపరిపాలన, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై వైకాపా పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి మండలం కస్తూరిపాడు గ్రామానికి చెందిన వైసీపీ సర్పంచ్ జి. నిర్మలా గోవిందరావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మంగళవారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్న మాట్లాడుతూ.. ప్రజా వ్యతిరేక పాలనకు ప్రజలే తగిన తీర్పు ఇస్తున్నారని, గత వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందుల నుంచి బయటపడేందుకు కూటమి ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతున్నారన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న తెలుగుదేశం పార్టీపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ బలపడుతోందని, రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పార్టీలో చేరికలే అందుకు స్పష్టమైన నిదర్శనమని పేర్కొన్నారు. వైసీపీ పాలనలో హామీల అమలులో వైఫల్యం, అభివృద్ధి పనులు నిలిచిపోవడం, ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు తీవ్రంగా విసిగిపోయారని మంత్రి విమర్శించారు. అందుకే వైసీపీకి చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ వైపు అడుగులు వేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని మరింత పెంచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేయడంతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని స్పష్టం చేశారు. కూటమి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తున్నారని మంత్రి అన్నారు. రాబోయే రోజుల్లో పార్టీలో చేరికల పరంపర మరింత వేగం పుంజుకుంటుందని, టీడీపీ కుటుంబంలోకి వచ్చే ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ.. ప్రజల పక్షాన నిలబడి పనిచేసే నాయకత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్‌లదేనని అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకెళ్లగల సత్తా తెలుగుదేశం పార్టీకే ఉందని విశ్వాసం వ్యక్తం చేశారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివరప్రసాద్, డి.గోవిందరావు, ఎస్.రాజేష్, జి రామకృష్ణ, కిరణ్ తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు.


# వైసీపీ నేతల భూదౌర్జన్యాలపై ఫిర్యాదులు

- టీడీపీ కేంద్ర కార్యాలయంలో ప్రజావినతుల స్వీకరణ
- భూ ఆక్రమణలు, దౌర్జన్యాలపై పలువురి అర్జీలు
- పింఛన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణం, ఉద్యోగాలు, వైద్య సాయం కోసం వినతులు



మంగళగిరి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమానికి వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. భూ ఆక్రమణలు, రెవెన్యూ రికార్డుల సమస్యలు, వైసీపీ వర్గీయుల దౌర్జన్యాలు, పింఛన్లు, రేషన్, ఇళ్ల నిర్మాణం తదితర సమస్యలపై నేతలకు అర్జీలు అందజేశారు. శాసనమండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్‌బాబు, ఏపీ కోఆపరేటివ్ ఆయిల్‌సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ లిమిటెడ్ చైర్మన్ గండి బాబ్జి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

మార్కాపురం జిల్లా కొనకనమిట్ల మండలం చినారికట్లకు చెందిన చిరుగూరి బాలయ్య తన తాతకు ప్రభుత్వం కేటాయించిన 0.60 సెంట్ల అసైన్డ్ భూమిని వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక అధికార పార్టీ నేత ఆక్రమించి తన పేరిట ఆన్‌లైన్ చేయించుకున్నారని ఫిర్యాదు చేశారు. అధికారులకు పలుమార్లు ఆధారాలతో సహా విన్నవించినా సమస్య పరిష్కారం కాలేదని, భూమిని తిరిగి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పల్నాడు జిల్లా గురజాల మండలం చర్లగుడిపాడుకు చెందిన కాకా సుబ్బారావు తాగునీటి పైపులైన్ విషయంలో తనపై వైసీపీ వర్గీయులు కక్షసాధింపునకు పాల్పడుతున్నారని అర్జీ ఇచ్చారు. తాము సొంత ఖర్చుతో వేసుకున్న పైపులైన్‌ను ధ్వంసం చేసి తన ఇంటికి నీరు రాకుండా చేశారని, దీనిపై ప్రశ్నించినందుకు దాడి చేసి బెదిరించారని ఆరోపించారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం మల్లూరుకు చెందిన గడ్డం షేక్ ఖాజా షఫీ తన తండ్రి 1982లో కొనుగోలు చేసిన నివాస స్థలాన్ని వైసీపీ ప్రభుత్వ హయాంలో తమకు సమాచారం లేకుండా 'రూపాయి రిజిస్ట్రేషన్' పేరుతో సంబంధం లేని వ్యక్తి పేరిట రిజిస్ట్రేషన్ చేయించారని ఫిర్యాదు చేశారు. అక్రమ రిజిస్ట్రేషన్‌పై విచారణ జరిపి తమ స్థలాన్ని తిరిగి ఇప్పించాలని కోరారు.



అనంతపురం జిల్లా పామిడి మండలం కత్రిమలకు చెందిన చిన్న ఇస్మాయిల్ తమ కుటుంబానికి చెందిన భూమిపై వైసీపీ నేతలు, మరికొందరు వ్యక్తులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని తెలిపారు. భూ వివాదంలో కోర్టు తమకు అనుకూలంగా ఆదేశాలు ఇచ్చినా, క్షేత్రస్థాయిలో అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. తాము టీడీపీ కార్యకర్తలమన్న కారణంతో గతంలో వివక్షకు గురయ్యామని, సమస్యను పరిష్కరించాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా ఎ.కొండూరుకు చెందిన భీమాల సత్యరాజు తమ తాత భీమాల కాటయ్యకు 1954--55లో ప్రభుత్వం అసైన్ చేసిన 2.50 ఎకరాల భూమిని కౌలుదారుడు కుట్రపూరితంగా తన కుటుంబ సభ్యుల పేరిట రిజిస్ట్రేషన్ చేయించి, ఆన్‌లైన్ పాస్‌పుస్తకాలు పొందాడని ఫిర్యాదు చేశారు. అగ్నిప్రమాదంలో తమ పత్రాలు కాలిపోయినా, తహసీల్దార్ కార్యాలయ రికార్డుల్లో భూమి తమ తాత పేరిటే ఉందని తెలిపారు. సంబంధిత రికార్డులను పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ఏలూరు జిల్లా ముదినేపల్లి మండలం కొర్రగుంటపాలెంకు చెందిన దూసనపూడి పాల్ ప్రశాంత్ తమ వారసత్వ భూమికి వెళ్లే పంట కాలువ, గట్టును కొందరు వ్యక్తులు తవ్వేసి రాకపోకలు, సాగునీటిని అడ్డుకుంటున్నారని అర్జీ ఇచ్చారు. ముళ్ల కంచె ఏర్పాటు చేసి పొలాలకు వెళ్లకుండా అడ్డుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లా విజయవాడకు చెందిన గుర్రం నాగేశ్వరరావు తనకు చెందిన 197 గజాల నివాస స్థలాన్ని పెద్ద కుమారుడు అక్రమంగా కబ్జా చేసి, తనను స్థలంలోకి రానివ్వడం లేదని ఫిర్యాదు చేశారు. పోలీసులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఏలూరు జిల్లా కలిదిండి మండలం ఆరు తెగలపాడుకు చెందిన శీలం రామకృష్ణ తమ తల్లిదండ్రుల నుంచి సంక్రమించిన 7 సెంట్ల నివాస స్థలాన్ని బంధువు అక్రమంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. స్థల సరిహద్దు రాళ్లను తొలగించి కబ్జా చేశారని, అధికారులను పలుమార్లు ఆశ్రయించినా సమస్య పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. గుంటూరుకు చెందిన పాతూరి మేరీ మార్కాపురం జిల్లా ఎర్రగొండపాలెం పరిధిలో తన భర్త 1984లో కొనుగోలు చేసిన 4.74 ఎకరాల భూమికి ఇప్పటివరకు పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు కాలేదని అర్జీ ఇచ్చారు. భర్త 2012లో మరణించడంతో ఆ భూమే కుటుంబానికి ప్రధాన ఆధారమని, హక్కు పత్రాలు లేక ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలు పొందలేకపోతున్నామని తెలిపారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలం వీరంకికి చెందిన వీరంకి బసవ శంకరరావు రీ-సర్వే సందర్భంగా తమ భూమిని తప్పుగా పాలూరు పరిధిలో చేర్చి ఎల్పీ నంబర్ కేటాయించారని ఫిర్యాదు చేశారు. రికార్డుల్లో కొంత సవరణ జరిగినా మరో 10 సెంట్ల భూమి ఇంకా పెండింగ్‌లో ఉందని, తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా అధికారులు తనకు నోటీసులు జారీ చేశారని తెలిపారు. రికార్డులను పూర్తిగా సరిచేసి న్యాయం చేయాలని కోరారు. వీటితో పాటు పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణం, ఉద్యోగాల కోసం పలువురు అర్జీలు సమర్పించారు. ఉద్యోగాల కోసం కొందరు రెస్యూమ్‌లు అందజేయగా, అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ఆర్థిక సాయం కోరుతూ వినతులు సమర్పించారు.

చైతన్యరథం

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

- బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి..
- అన్ని విభాగాల్లో 30 శాతం అదనపు ఏర్పాట్లు
- గరుడసేవ రోజున 38 శాతం అదనంగా అన్నప్రసాదాలు..
- పానీయాలు 50 శాతం అదనం

తిరుమల (చైతన్య రథం): తిరుమల శ్రీవారి ఆలయంలో సెప్టెంబర్ 15నుంచి 23 వరకు జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాలకు సోమవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీవారి సేనాధిపతి శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగుతూ బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా ఈ అంకురార్పణ ఘట్టాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర మీడియాతో మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాల్లో సాధారణం కంటే 30 శాతం అదనపు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. గరుడసేవ రోజున 38 శాతం అదనంగా అన్నప్రసాదాలు, శ్రీవారి ఆలయంలో 30 శాతం అదనంగా స్వామివారి ప్రసాదాలు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. టీ, కాఫీ, పాలు, మజ్జిగవంటి పానీయాలను 50 శాతం అదనంగా సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. భక్తుల రవాణా సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను అదనంగా 500 ట్రిప్పులు పెంచి మొత్తం 3,100 ట్రిప్పులకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మంగళవారం సాయంత్రం 6.21 నుంచి 6.35 గంటల మధ్య



మీనలగ్నంలో ధ్వజారోహణం నిర్వహించనున్నట్లు ఈవో తెలిపారు. బ్రహ్మోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు. సెప్టెంబర్ 16న తిరుమలలోని వైకుంఠ క్యూ కాంప్లెక్స్-1లో నూతనంగా ఏర్పాటు చేసిన పిల్గ్రిమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, ఎస్వీ మ్యూజియం, ఎలక్ట్రిక్ బస్సులు, నందకం యాప్, భక్తుల గ్రూప్ ఇన్సూరెన్స్ పథకాలను ప్రారంభిస్తారని తెలిపారు.

## అంకురార్పణకు విశిష్ట ప్రాధాన్యం

వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్యముంది. విత్తనాలను నాటి అవి మొలకెత్తేలా చేయడమే అంకురార్పణ. బ్రహ్మోత్సవాలు విజయవంతంగా, నిర్విఘ్నంగా జరగాలని సంకల్పిస్తూ స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.

## సూర్యాస్తమయం తర్వాతే అంకురార్పణ

సంప్రదాయం ప్రకారం సూర్యాస్తమయం అనంతరం శుభముహూర్తంలో అంకురార్పణ నిర్వహిస్తారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం చంద్రుడిని 'సస్యకారకుడు'గా భావిస్తారు. అందువల్ల సాయంత్రం వేళ అంకురాలను వేయడం ఆచారంగా వస్తోంది. పవిత్ర విత్తనాలునాటి, వాటికి ప్రతిరోజూ నీరు పోస్తూ మొలకలు వచ్చేలా చేస్తారు. విత్తనాలు చక్కగా మొలకెత్తడం శుభసూచకంగా భావిస్తారు.

## అంకురార్పణ క్రమం

విత్తనాలు నాటేందుకు 'పాలికలు' అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో నిర్వహించే ఈ కార్యక్రమంలో ముందుగా విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ ప్రదేశాన్ని ఆవుపేడతో శుద్ధి చేసి బ్రహ్మపీఠాన్ని ఏర్పాటు చేస్తారు. అనంతరం అగ్ని ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శాంత, ఇంద్ర, ఈశాన, జయ తదితర దేవతలను ఆహ్వానిస్తారు. భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపి, చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. పాలికలకు నూతన వస్త్రాలతో అలంకరణ చేసి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. బ్రహ్మోత్సవాలు పూర్తయ్యే వరకు ప్రతిరోజూ పాలికల్లో కొద్దిగా నీరు పోస్తారు. వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ ఈ పవిత్ర కార్యక్రమం కొనసాగుతుంది. కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ధర్మవరం సర్కారు విద్యలో కొత్త ఒరవడి

- విద్యార్థులకు అదనపు తరగతులు..
- 30 కేంద్రాల్లో 843మందికి ఉచిత బోధన
- 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 'విద్యా వాహిని'
- చదువులనుంచి ఉద్యోగాల కల్పన వరకు మంత్రి సత్యకుమార్ ప్రత్యేక చొరవ

ధర్మవరం (చైతన్య రథం): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు మెరుగైన విద్య, ఉన్నత అవకాశాలు అందించాలనే లక్ష్యంతో ధర్మవరం నియోజకవర్గంలో వినూత్న కార్యక్రమాలు ఊపందుకున్నాయి. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ చొరవతో విద్యార్థులకు అదనపు బోధన, ఉచిత సైకిళ్లు, పరీక్ష ఫీజు చెల్లింపు, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు యువతకు సివిల్స్, బ్యాంకింగ్ పరీక్షల్లో ఉచిత శిక్షణ అందిస్తున్నారు. సంస్కృతి సేవా సమితి ద్వారా గత 15 ఏళ్లుగా విద్యార్థులు, యువతకు అండగా నిలుస్తున్న మంత్రి.. తాజాగా 'విద్యా వికాసం', 'విద్యా వాహిని' కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నారు.

## 30 కేంద్రాల్లో 843 మందికి అదనపు బోధన

ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సమితి సహకారంతో ధర్మవరం పట్టణం, ధర్మవరం గ్రామీణం, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాల్లో 30 ఉచిత బోధనా కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో 843 మంది విద్యార్థులకు పాఠశాల సమయం తర్వాత అదనపు బోధన అందిస్తున్నారు. ప్రతి కేంద్రానికి ఒకరి చొప్పున 30 మంది స్థానిక బోధకులను ఎంపిక చేశారు. జులైలో ఏర్పాట్లు పూర్తి చేసి, ఆగస్టు 10 నుంచి తరగతులు ప్రారంభించారు.



చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శ్రద్ధతో బోధిస్తున్నారు. ప్రాథమిక విద్యలో పట్టు పెంచడంతోపాటు విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారు. ఆత్మవిశ్వాసం, మాట్లాడే నైపుణ్యం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా శిక్షణ ఇస్తున్నారు. విద్యార్థుల ప్రతిభ, ఆసక్తులను గుర్తించి ప్రోత్సహించడంతో పాటు ఉన్నత విద్య, పోటీ పరీక్షలపై అవగాహన కల్పించనున్నారు.

## 40 పాఠశాలల్లో 'విద్యా వాహిని'

'విద్యా వాహిని' కార్యక్రమాన్ని 40 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో అమలు చేస్తున్నారు. విద్యార్థుల చదువు, వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ.. వారి హాజరు, విద్యా పురోగతిని నిరంతరం పరిశీలించి అవసరమైన సహాయం అందించనున్నారు.

## 2,087 మందికి పరీక్ష ఫీజు చెల్లింపు

సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న సుమారు 2 వేల మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారు. ఇందుకోసం సుమారు రూ.98 లక్షలు ఖర్చు చేశారు. అలాగే 41 ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న 2,087 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.2,60,875 చెల్లించారు. దీంతో పేద విద్యార్థులపై పరీక్ష ఫీజు భారం లేకుండా చేశారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదల

ధర్మవరం పట్టణంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం రూ.35 లక్షలతో మరుగుదొడ్లు నిర్మించారు. పాఠశాలలు, వసతిగృహాల్లో శుద్ధి నీటి కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోతుకుంట బీసీ కాలనీలో గంటకు 2,500 లీటర్లు, కేతిరెడ్డి కాలనీలో గంటకు 1,000 లీటర్ల సామర్థ్యం కలిగిన నీటి కేంద్రాలను రూ.20 లక్షలతో ఏర్పాటు చేశారు. మరో ఐదు నీటి యంత్రాల ఏర్పాటుకు రూ.15 లక్షలు వెచ్చించారు.

## యువతకు సివిల్స్, బ్యాంకింగ్‌లో ఉచిత శిక్షణ

విద్యార్థులకే పరిమితం కాకుండా ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న యువతకు కూడా మంత్రి సత్యకుమార్ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన డిగ్రీ పూర్తి చేసిన ప్రతిభావంతులైన సుమారు 25 మందిని ఎంపిక చేసి రెండేళ్లపాటు సివిల్స్ శిక్షణ అందిస్తున్నారు. ఉచిత శిక్షణతో పాటు ఇతర ఖర్చుల కోసం రెండేళ్లకు సుమారు కోటి రూపాయలు వెచ్చించనున్నారు. అలాగే ఎంపిక చేసిన 35 మందికి బ్యాంకింగ్ పరీక్షలకు ఉచిత శిక్షణతో పాటు వసతి సౌకర్యం కల్పిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి నిర్వహిస్తున్న మెగా ఉద్యోగ మేళాల ద్వారా ఇప్పటికే వేలాది మంది యువత ఉద్యోగాలు పొందారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం నుంచి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే వరకు నిరంతరంగా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు.

# పెండింగ్ భూసమస్యలు పరిష్కరించాలి

- అర్హులైన రైతులకు భూహక్కులు కల్పించాలి
- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

తూర్పు నాయుడుపాలెం (చైతన్య రథం): సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న భూసమస్యలతోపాటు గయాల్, గర్వ కండ్రిక, అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం టంగుటూరు మండలం తూర్పు నాయుడు పాలెం క్యాంప్ కార్యాలయంలో ఒంగోలు ఆర్డీవో, కొండపి నియోజకవర్గ అన్ని మండలాల తహసీల్దార్లతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కొండపి నియోజక



వర్గంలో గయాల్ భూములు ఆన్‌లైన్‌లో నమోదు కాకపోవడంవంటి సమస్యలతో వేలాది రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీటి పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించి జిల్లాస్థాయిలో పరిష్కారమయ్యే వాటిని వెంటనే పరిష్కరించాలని, జిల్లాస్థాయిలో పరిష్కారం కాని భూసమస్యలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుని అర్హులైన పేదలకు భూమి హక్కులు కల్పించాలని, నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆదేశించారు.

# ఇది కదా అభివృద్ధి అంటే!

## జలవనరుల వినియోగంలో ఏపీ మోడల్ - 'వాటర్ మ్యాన్'గా కీర్తి గడించిన సీఎం చంద్రబాబు



పట్టిసీమ నుంచి వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ నుంచి, అంతర్రాష్ట్ర జల పంపిణీ వ్యూహాల వరకు సీఎం చంద్రబాబు అనుసరిస్తున్న విధానాలు దేశంలోని ఇతర రాష్ట్రాలకూ ఆదర్శంగా నిలుస్తున్నాయి. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం, వృధాగాపోయే ప్రతీ నీటి బొట్టునూ ఒడిసిపట్టి ప్రాజెక్టులు నింపడం కోసం చంద్రబాబు ప్రదర్శిస్తున్న పట్టుదల నేడు జాతీయ స్థాయి మీడియాను సైతం ఆకర్షించి చంద్రబాబును 'వాటర్ మ్యాన్'గా అభివర్ణించింది. కాలం మారుతున్న కొద్దీ రాష్ట్ర అవసరాలను గుర్తించి అభివృద్ధి ప్రాధాన్యతలను మార్చుకోవడం సీఎం చంద్రబాబు ప్రత్యేకత. గతంలో ప్రపంచం ఐటీ వైపు పరుగులు తీస్తుంటే దానిని ముందుగానే గుర్తించి హైదరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు ఆయన దృష్టి మరో కీలక రంగంపై పడింది. సాగునీటి ప్రాజెక్టులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతున్న చంద్రబాబు లక్ష్యాన్ని కేవలం నీటిపారుదల కార్యక్రమంగా చూడలేం. ఇది రాష్ట్ర వ్యవసాయ భవిష్యత్తును మార్చే ఒక దీర్ఘకాలిక అభివృద్ధి వ్యూహంగా చూడాలి. 'వాటర్ మ్యాన్' చంద్రబాబు అభివృద్ధి ఆలోచనలో సాగునీటికి ప్రత్యేక స్థానం కనిపిస్తుంది. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు మోక్షం కల్పించి, ప్రతి చుక్క నీటిని సద్వినియోగం చేసుకుంటూ కొత్త ఆయకట్టును సృష్టించడం, ఉన్న ఆయకట్టును స్థిరీకరించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు సాగుతున్న తీరును చూస్తే ఇది కదా అభివృద్ధి అంటే అనిపిస్తుంది. అందుకే ఎన్నో ఏళ్లుగా నత్తనడకన సాగుతున్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడంపై 'ఎకనామిక్స్ టైమ్స్' పత్రిక సీఎం చంద్రబాబును 'వాటర్ మ్యాన్' గా వర్ణించడం అత్యంత కీలకమైన అంశం. వెలిగొండ ప్రాజెక్టును ఇటీవల పూర్తిచేసి నల్లమల సాగర్‌లోకి 10 టీఎంసీల కృష్ణా జలాలను నింపడంతో మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. అదే సమయంలో పోలవరం ఎడమ ప్రధాన కాలువ నుంచి అనకాపల్లి దాకా నీటిని తీసుకువెళ్లడం ద్వారా ఉత్తరాంధ్ర ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న గోదావరి జలాల తరలింపును చంద్రబాబు సాకారం చేశారు. ఇదే స్ఫూర్తితో దశాబ్దాలుగా పెండింగులో ఉన్న 36 సాగునీటి ప్రాజెక్టులను రూ.35,315 కోట్లతో వ్యయంతో 2028 డిసెంబరు వరకు పూర్తిచేసి రాష్ట్రంలో 17 లక్షల కొత్త ఆయకట్టుకు సాగు నీరందించడంతో పాటు 33.40 లక్షల ఎకరాలను స్థిరీకరించాలని జలవనరుల శాఖ నిర్ణయించింది. ఇక రానున్న మూడేళ్లూ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాల పండుగ వాతావరణం కనిపించనున్నది.

### ఇది రాష్ట్ర వ్యవసాయ భవిష్యత్తును మార్చే ప్రయత్నం!

నీరు ఉన్నచోట వ్యవసాయం బలపడుతుంది. వ్యవసాయం బలపడినచోట గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడితే రాష్ట్ర ఆర్థిక ప్రగతికి పునాది పడుతుంది. అందుకే రాష్ట్రంలో ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న 36 పెండింగు సాగునీటి ప్రాజెక్టులను సుమారు రూ.35వేల కోట్ల వ్యయంతో పూర్తి చేసి 17లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించడంతో పాటు మరో 33 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యం. దీన్ని సాధారణ లక్ష్యంగా చూడలేం. రాష్ట్ర వ్యవసాయ భవిష్యత్తును మార్చే ప్రయత్నంగా చూడాలి. ఇప్పటికే రాయలసీమ వరప్రదాయిని హంద్రీనీవా సుజల స్రవంతికి 23 నెలల్లోనే రూ.3,870 కోట్లు ఖర్చు చేసి 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పానికి కృష్ణా నీరు అందించారు. 250 రోజుల్లో రికార్డ్ స్థాయిలో 52.03 టీఎంసీల కృష్ణా జలాలను రాయలసీమ ప్రాంతానికి తరలించారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు కూటమి ప్రభుత్వం రూ.203 కోట్లు వెచ్చించింది. తుంగభద్ర డ్యామ్ 19వ గేట్ వరదలకు కొట్టుకుపోగా ఐదు రోజుల్లో స్టాప్లగ్ గేట్ అమర్చి 40 టీఎంసీల నీటిని కాపాడారు. తుంగభద్ర 33 గేట్లు మార్చేందుకు రూ.54.42 కోట్లు అందజేశారు. జీఎన్ఎస్ఎస్ వ్యవస్థలో తొలి ఆన్‌లైన్ రిజర్వాయర్, అవుకు, గండికోట, మైలవరం జలాశయాలకు నీటి సరఫరాలో కీలక పాత్ర పోషిస్తున్న గోరకల్లు రిజర్వాయర్ పునరుద్ధరణకు కూటమి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టింది. 2025 ఏప్రిల్‌లో డీఎంఎఫ్ నిధుల కింద రూ.2.50 కోట్లు మంజూరు చేసి అత్యవసర పనులు పూర్తి చేయడంతో పాటు రిజర్వాయర్‌ను పూర్తి సామర్థ్యంతో వినియోగంలోకి తీసుకురావడానికి రూ.53 కోట్లు మంజూరు చేసి అభివృద్ధి పనులను వేగవంతం చేసింది ప్రభుత్వం.

### లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం

సాగునీటి ప్రాజెక్టులను లక్ష్యం మేరకు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాలకు సాగునీరందించే ధవళేశ్వరం కాటన్ బ్యారేజీకి రూ.152 కోట్లతో కొత్త గేట్ల ఏర్పాటును, గుంటూరు ఛానల్ అభివృద్ధి పనులను రూ.369 కోట్లతో ప్రారంభించారు. అనంతపురం జిల్లాకు ప్రయోజనం కలిగించే పేరూరు బ్రాంచ్ కెనాల్ పనులను రూ.1,146 కోట్లతో చేపట్టేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.166 కోట్ల వ్యయంతో ప్రకాశం జిల్లాకు మేలు చేసే పాలేరు రిజర్వాయరుకు ఈ నెల 26న శంకుస్థాపన చెయ్యనున్నారు. శ్రీసత్యసాయి, అన్నమయ్య జిల్లాలకు ప్రయోజనం చేకూర్చేలా రూ.760 కోట్లతో హెచ్ఎన్ఎస్ఎస్ రెండో దశ పనులను ఈ అక్టోబరులో ప్రారంభించి వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని, శ్రీకాకుళం జిల్లాల చిరకాల కల అయిన నేరడి బ్యారేజీని రూ.722 కోట్ల వ్యయంతో చేపట్టేందుకు నవంబరులో శంకుస్థాపన చేయాలని, పెన్నా-సర్వేపల్లి రిజర్వాయరు పనులను డిసెంబరు నాటికి పూర్తిచేసి, మడ్డువలస రెండో దశ పనులను వచ్చే జూన్‌లో ప్రారంభించనున్నారు. పోలవరం ప్రాజెక్టును 2027 మార్చినాటికి పూర్తి చేసి జాతికి అంకితం ఇవ్వనున్నారు. హిర మండలం ఎత్తిపోతల పథకాన్ని వచ్చే ఏప్రిల్ నాటికి, వచ్చే జూన్ నాటికి నీవా బ్రాంచ్ కెనాల్‌ను, నాగావళి-చంపావతి నదుల అనుసంధానం, బుడమేరు మళ్లింపు పథకం, ముక్త్యాల ఎత్తిపోతల పథకం, వంశధార ఫేజ్-2, స్టేజ్-2 పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ.3,643 కోట్లతో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని వచ్చే జూలై నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వచ్చే జూలై నాటికి రూ.484 కోట్లతో మహేంద్ర తనయ ఆఫ్‌షోర్ రిజర్వాయరు, రూ.249 కోట్లతో తోటపల్లి బ్యారేజీ పనులు పూర్తి, సోమశిల-స్వర్ణముఖి అనుసంధాన కాలువ పనులు వచ్చే ఏడాది డిసెంబరు నాటికి, రూ.799 కోట్లతో మడకశిర బ్రాంచ్ కెనాల్‌ను, రూ.808 కోట్లతో తారకరామ తీర్థసాగర్‌ను వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చెయ్యనున్నారు. 2028 జూన్ నాటికి రూ.846 కోట్లతో భైరవానితిప్ప ప్రాజెక్టును, రూ.1,770 కోట్లతో కర్నూలు జిల్లాకు మేలు చేసే వేదవతి ఎత్తిపోతలను పూర్తి చెయ్యనున్నారు. రూ.839 కోట్లలో అప్పర్ పెన్నా, రూ.1,618 కోట్లతో హెచ్ఎన్ఎస్ నుంచి కడప నగరం దాకా జలాలను తరలించనున్నారు. రూ.3వేల కోట్లతో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ జిల్లాలకు లబ్ధి చేసేలా గోదావరి ఆధునికీకరణ పనులు, పల్నాడుకు లబ్ధి చేసేలా రూ.412 కోట్లతో వరికపూడిసెల, రూ.1,200 కోట్లతో ఎస్ఆర్ఎంసీ అప్‌గ్రేడేషన్ చేపట్టి నంద్యాలకు ప్రయోజనం చేకూర్చే పథకాన్ని, రూ.2,552 కోట్లతో జీఎన్ఎస్ఎస్‌ను కడప నుంచి కోడూరు దాకా చేపట్టి కడప, తిరుపతిలకి ప్రయోజనం చేకూర్చే పనులు 2028 డిసెంబరు నాటికి పూర్తి చేయనున్నారు. యమిగానిపల్లె రిజర్వాయరు, మదనపల్లె రిజర్వాయరు, పాలార్ ఎత్తపోతల, బీనుగాని చెరువు పనులను రూ.822 కోట్లతో చేపట్టి 2028 మార్చినాటికి పూర్తి చేస్తామని జలవనరుల శాఖ అధికారులు ప్రకటించారు. ఈ లక్ష్యాల ప్రకారం ప్రాజెక్టులు పూర్తయితే వ్యవసాయ రంగానికి మహర్దశ పట్టనుంది. అభివృద్ధి కదా అంటే ఇది అని చెప్పాలి.

### జలయజ్ఞ విధ్వంసకుడు జగన్

పోలవరం, పూల సుబ్బయ్య వెలిగొండ సహా అన్ని ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తానని 2019 ఎన్నికల మ్యానిఫెస్టోలో జగన్ నమ్మబలికారు. తన ప్రభుత్వం రాగానే పెండింగులో ఉన్న ప్రతి సాగునీటి ప్రాజెక్టునూ పూర్తి చేస్తానంటూ ప్రజా సంకల్ప యాత్రలో పిట్టలదొర కబుర్లు ఎన్నో చెప్పారు. శుష్క వాగ్దానాలతో జనాన్ని బులిపించి, బురిడీ కొట్టించి అధికారం లోకి వచ్చి జలయజ్ఞాన్ని భగ్నం చేసి రైతులోకానికి రాక్షసుడ య్యారు జగన్మోహన్రెడ్డి. ఆయన అధికారంలోకి రాగానే అప్పటికి 20 శాతం లోపు పనులు జరిగిన ప్రాజెక్టుల్లో తనకు కావాల్సిన వారి చేతుల్లో ఉన్నవి తప్ప మిగిలిన వాటిని నిలిపి వేయించారు. రూ.90,632 కోట్ల విలువైన నూతన ప్రాజెక్టులను తెరపైకి తీసుకొచ్చారు. పోలవరం కాకుండా పాతవి, కొత్తవి కలిపి మొత్తం 54 ప్రాజెక్టులతో ఒక జాబితాను తయారు చేయించారు. వాటిలో పూర్తయినవి నెల్లూరు, సంగం బ్యారేజీలు, అవుకు టన్నెల్ మాత్రమే. ఆ మూడు కూడా దాదాపు 70శాతం పనులు జగన్ సీఎం కాకమునుపే పూర్తయ్యాయి. పొలాలకు నీళ్లు పారించడానికి జగన్ చేసిందేమీ లేదు. పోలవరంతో పాటు అన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి రూ.1.31 లక్షల కోట్లు అవసరమైతే... ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ప్రభుత్వం విదిల్చింది రూ.32వేల కోట్లే. అందులోనూ ఎక్కువ భాగం సిబ్బంది జీతభత్యాలు, పాలన ఖర్చులకే పోయాయి. నిధులు బిగపట్టి సాగునీటి ప్రాజెక్టులను పాడుపెట్టిన జగన్ రైతులను కరువు రక్కసికి బలిచ్చారు.

అరాచక జల నిర్వహణ విధానాలతో ముక్కారు పంటలు పండే కృష్ణా డెల్టాను ఎండగట్టిన సర్వభ్రష్ట పాలకుడు జగన్ రెడ్డి. తూర్పు డెల్టాలో సాగునీరు పారక దాదాపు లక్ష ఎకరాల్లో పంట చేతికందని దురవస్థ నెలకొంది. పశ్చిమ డెల్టాలోనూ ఆయకట్టు చివరి భూములకు నీరందక వరి పైర్లు ఎండిపోయి అన్నదాతలను దుర్భర గర్భశోకంలో ముంచారు. చింతలపూడి, పురుషోత్తపట్నం, తాడిపూడి ఎత్తిపోతల పథకాలతో పాటు మరెన్నో ప్రాజెక్టులను గాలికొదిలేసిన జగన్ పాతకమే కర్షకులను కన్నీటి సంద్రంలో ముంచింది. తెలుగుదేశం ప్రభుత్వం పట్టుబట్టి నిర్మించిన పట్టిసీమ ప్రాజెక్టుపైనా విషంకక్కిన పాపిష్టి చరిత్ర జగన్ రెడ్డిదే. మరోవైపు అనంతపురం అన్నదాతలకు అండగా ఉంటానని, తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్ఎల్సీ)ను పటిష్ఠపరచి, దాని సామర్థ్యం పెంచుతానని జగన్ హామీల వరద పారించారు. ఆయన అధికారంలోకి వచ్చేనాటికి హెచ్ఎల్సీ ఆధునికీకరణ 67శాతం పూర్తయ్యింది. మిగిలిన పనులకు నిధులు ఇవ్వకుండా కాలువ తాత్కాలిక మరమ్మతులకు రూ.36 కోట్లు కూడా రాల్చకుండా రాయలసీమ రైతులను దారుణంగా దగా చేశారు. తారకరామతీర్థ సాగర్‌ను రెండేళ్లలో జాతికి అంకితం చేస్తానన్న హామీని కూడా గంగలో కలిపేసి ఉత్తరాంధ్ర సాగుదారులను జగన్ నిలువునా వంచించారు. పంట కాల్వల బాగుసేతకు, ప్రాజెక్టుల నిర్వహణకు జగన్ నిధులివ్వలేదు. అధ్వాన, అరాచక ప్రాజెక్టుల నిర్వహణతో అన్నమయ్య డ్యాం కట్ట, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయాయి. బహుళార్థక ప్రాజెక్టు శ్రీశైలం డ్యాం భద్రత ను గాలికి వదిలేశారు. రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, జలాశయాల భద్రత, నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోలేదు. రికార్డు స్థాయిలో సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసం ప్రాజెక్టుల మట్టి డ్యాంలు కుంగిపోయాయి. ప్రాజెక్టుల గేట్లు, మట్టి డ్యామ్‌లు కొట్టుకుపోతున్నాయి. గైడ్బండ్లు కుంగిపోయ్యాయి. జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల్లో జరిగినంత నిర్లక్ష్యం, విధ్వంసం బహుశా ఇంకెవ్వరి హయాంలోనూ జరగలేదు.

- నీరుకొండ ప్రసాద్



## ప్రజా సమస్యల పరిష్కారానికే కృషి : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం (చైతన్యరథం): ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే తన ఎజెండా అని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ఫిర్యాదులను, వినతులను స్వీకరించారు. అందిన సమస్యలను పరిశీలించి, తక్షణమే పరిష్కరించాల్సిన వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని సూచించారు. మరికొన్ని సమస్యలపై సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పూర్తి పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఇతర శాఖలకు సంబంధించిన ఫిర్యాదుల నిమిత్తం అవసరమైన PGRS నమోదు చేయమని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తోందన్నారు. పార్వతీపురం నియోజకవర్గంలో ఉన్న ప్రతి సమస్యను తక్షణ పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఈ ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నామని, దీనిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## స్థానిక ఎన్నికల్లో ఏకపక్ష విజయం: ఎమ్మెల్యే గంటా



విశాఖపట్నం (చైతన్యరథం): స్థానిక ఎన్నికల్లో మేయర్, జెడ్పీ చైర్మన్ సహా అన్ని జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ స్థానాలు ఏకపక్షంగా కైవసం చేసుకుంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. వినాయకచవితి పురస్కరించుకుని సంపత్ వినాయగర్ దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు చేసిన అనంతరం మీడియాతో మాట్లాడారు. టీడీపీ పరిశీలకునిగా విశాఖ వచ్చిన షరీఫ్ ఇప్పటికే స్థానిక నాయకత్వంతో సమావేశమై రాజకీయ అంశాలపై చర్చించారని తెలిపారు. వ్యక్తులను దృష్టిలో ఉంచుకుని రిజర్వేషన్లు ఖరారు చేయరని.. రాష్ట్రాన్ని ఒక యూనిట్ గా తీసుకుని రిజర్వేషన్లు నిర్ణయిస్తారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఆనందోత్సాహాల నడుమ జరుపుకుంటున్న వినాయక చవితి అందరికీ శుభాలు కల్గించాలన్నారు. పని చేసే కూటమి ప్రభుత్వం. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని మోదీల కాంబినేషన్‌లో రాష్ట్రానికి పెట్టుబడుల వరద పేరుతోందని పేర్కొన్నారు. దేశంలో మూడో వంతు పెట్టుబడులు ఆంధ్రప్రదేశ్ కు, అందులో మూడో వంతు విశాఖకు వస్తున్నాయన్నారు. ఉత్తరాంధ్ర గ్రోత్ ఇంజన్ భోగాపురం ఎయిర్ పోర్టు, ఆంధ్రుల కల పోలవరాన్ని సాధించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. విశాఖలో 16 ఫైవ్ స్టార్ హోటల్స్ నిర్మాణంలో ఉన్నాయని, రెండేళ్లలో 3 వేల గదులు రెండేళ్లలో అందుబాటులోకి వస్తాయన్నారు.

## రైతులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండలం ఇరిడి పంచాయతీ కేంద్రంలో మంగళవారం నాడు "మీ భూమి – మీ హక్కు" కార్యక్రమం కింద ప్రభుత్వ రాజముద్రతో నూతన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల భూ హక్కులను మరింత పటిష్టంగా రక్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో కూడిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తోందన్నారు. ఈ పాసుపుస్తకాలు భూ యాజమాన్యానికి అధికారిక గుర్తింపుగా ఉండటంతో పాటు రైతులకు భవిష్యత్తులో అన్ని రకాల లావాదేవీలు, ప్రభుత్వ సేవలు సులభంగా పొందేందుకు ఉపయోగపడతాయని తెలిపారు. రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు రైతుల హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపడుతోందని పేర్కొన్నారు. ప్రతి అర్హ రైతుకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.

## నిర్దిష్ట వ్యూహ రచనతో స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్త సమావేశం

**●రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి**



రంపచోడవరం (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సంసిద్ధంతో ఉండాలని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, శాసనసభ్యురాలు మిరియాల శిరీషాదేవి పిలుపునిచ్చారు. గంగవరం మండలం కేంద్రంలోని స్థానిక పాత సినిమా హాలు ప్రాంగణంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షులు పల్లాల వెంకటరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సమాయత్తం పై మండల స్థాయి విస్తృతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే అడ్డతీగల మండలకేంద్రంలో శ్రీసాయి సన్నిధి కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకటరమణరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులకు అత్యవసర సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు నియోజకవర్గ పార్టీ పరిశీలకులు కోట్ని బాలాజీ, స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులు మరియు రాష్ట్ర సెట్టిబలిజ కార్పొరేషన్ సభ్యులు కుడుపూడి సత్తిబాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఆయా చోట్ల నిర్వహించిన కార్యక్రమాల్లో ఆమెకు పరిశీలకులకు స్థానిక పార్టీ శ్రేణులు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహాలపై విస్తృతంగా చైతన్యం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ బలానికి నిదర్శనమని, ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి విజయకేతనం ఎగుర వేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రజా సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను గడప గడపకూ తీసుకు వెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే ఎన్నికల హామీలను చిత్తశుద్ధితో అమలు చేసినట్లు పేర్కొన్నారు. మేనిఫెస్టో లో పేర్కొనని హామీలు సైతం అమలు చేసినట్లు పేర్కొన్నారు.

**కూటమి ధర్మాన్ని పాటిస్తూ కష్టపడ్డ కార్యకర్తలకు ప్రాధాన్యం ఇస్తాం**

స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ధర్మానికి ప్రాధాన్యం ఇస్తున్నామని రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్, ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. అడ్డతీగల మండలంలోని శ్రీ సాయి సన్నిధి కళ్యాణ మండపంలో మండల పార్టీ అధ్యక్షులు జర్తా వెంకట రమణ రెడ్డి ఆధ్వర్యంలో అడ్డతీగల మండలస్థాయి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సామాజిక సమీకరణల నేపథ్యంలో రిజర్వేషన్ల ప్రకారం ప్రాధాన్యం ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే కార్యకర్తల యొక్క అభీష్టాలను, వారి యొక్క సమస్యలను క్షుణ్ణంగా విన్న పార్టీ పరిశీలకులు వారియొక్క అభీష్టం మేరకు పని చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## విజన్ 2047 సాధనలో ఇంజనీరింగ్ విద్యార్థులే కీలకం

**●సీఎం చంద్రబాబును ఆదర్శంగా తీసుకొని నిత్య విద్యార్థిగా ఎదగాలి**

**●ప్రగతి పాలిటెక్నిక్ కళాశాలలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు**

**●ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రాజెక్టులు... పాల్గొన్న ఎమ్మెల్యే కోళ్ల లలిత**



కొత్తవలస (చైతన్యరథం): రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, 'విజన్ 2047' లక్ష్యాల సాధనలో ఇంజనీరింగ్ విద్యార్థులు, యువతదే కీలక పాత్ర అని శృంగవరపుకోట నియోజకవర్గ శాసనసభ్యురాలు కోళ్ల లలితకుమారి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తవలస మండలం అర్ధన్నపాలెంలోని ప్రగతి పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన జాతీయ ఇంజనీర్స్ డే వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి ఆధునిక టెక్నాలజీ యుగంలో విద్యార్థులు నిరంతరం నేర్చుకునే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడే ఇప్పటికీ 'నేను నిత్య విద్యార్థిని' అని చెబుతూ సరికొత్త సాంకేతికతను ఆకళింపు చేసుకుంటున్నారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ విదేశాల్లో చేపట్టిన ఇంజనీరింగ్ అద్భుతాలు అందరికీ నిత్య స్ఫూర్తిదాయకమని ఎమ్మెల్యే కొనియాడారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ, సరికొత్త ఆవిష్కరణలతో 2047 నాటికి తెలుగు రాష్ట్రాలు దేశ పటంలో అగ్రగామిగా నిలిచేందుకు విద్యార్థులు ఇప్పటినుంచే బలమైన పునాదులు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఒక తల్లిగా విద్యార్థులందరి బంగారు భవిష్యత్తును మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని ఆమె భావోద్వేగంగా పేర్కొన్నారు.

**ఇంజనీరింగ్ ప్రాజెక్టులను పరిశీలించిన ఎమ్మెల్యే**

అనంతరం కళాశాలలో విద్యార్థులు రూపొందించిన ఇంజనీరింగ్ ప్రాజెక్టులను ఎమ్మెల్యే లలితకుమారి, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు రత్నాజీ ఆసక్తిగా తిలకించారు. సివిల్, ఎలక్ట్రికల్, ట్రిపుల్ ఈ తదితర విభాగాల విద్యార్థులు నేవీ, ఆర్మీ, జల రవాణా రంగాలకు సంబంధించి రూపొందించిన ఆధునిక ప్రాజెక్టులు ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ప్రతిభ, మేధాశక్తిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసిస్తూ.. ఢిల్లీ వంటి జాతీయ వేదికలపై జరిగే ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్లలో పాల్గొని కాలేజీకి, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో భాగంగా తొలుత కళాశాల కరస్పాండెంట్ వనము శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు విచ్చేసిన అతిథులకు యాజమాన్యం, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. అనంతరం ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి, కార్పొరేషన్ చైర్మన్ రత్నాజీలను కళాశాల యాజమాన్యం, అధ్యాపక బృందం ఘనంగా సత్కరించింది. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ వనము శ్రీనివాసరావు – రమాదేవి దంపతులు, డిగ్రీ కళాశాల చైర్మన్ గొంప అయ్యన్న, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సన్యాసినాయుడు, విభాగాధిపతులు కార్తీక్, గౌరినాయుడు, అధ్యాపక సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్‌లో మోక్షగుండంది ఒక ప్రత్యేక శకం : మంత్రి కొండపల్లి శ్రీనివాస్




విజయనగరం (చైతన్యరథం): భారతదేశ ఇంజనీరింగ్ రంగంలో మోక్షగుండం విశ్వేశ్వరయ్యది ప్రత్యేకమైన శకమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా విజయనగరం జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరములో మంగళవారం సాయంత్రం ఇంజనీర్స్ డే సెలబ్రేషన్ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు. విజయనగరం ఇంజనీర్స్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంజనీర్స్ డే సెలబ్రేషన్ లో మొదటిసారి పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఒక సివిల్ ఇంజనీర్ మోక్షగుండం పుట్టినరోజు కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అత్యంత సాంకేతికత, డిజిటల్ రంగం అందుబాటులోకి వచ్చినప్పటికీ అతి తక్కువ ఖర్చుతో నిర్మాణాల శైలి ఎలా చేపట్టాలనే విషయాలపై నేటి ఇంజనీర్లు సీనియర్ల వద్ద సలహాలు తీసుకోవాలన్నారు. ఇంజనీర్లను ప్రోత్సహించేందుకు జిల్లాలో ఇంజనీర్లు రూపొందించిన ఆలోచన విధానాలను, ప్రాజెక్టులను ప్రజల మధ్యలో ఆవిష్కరించాలని, ప్రతిభ కలిగిన వారిని గుర్తించి అవార్డులు ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో వివిధ విభాగాలలో పని చేసే ఇంజనీర్లకు సర్టిఫికెట్లు జ్ఞాపికలు అందజేయడంతో పాటు రిటైర్డ్ ఇంజనీర్లను మంత్రి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈఈ బీవీ రమణమూర్తి, పంచాయతీ రాజ్ ఎస్ఈ రామచంద్రరావు(రిటైర్డ్), ఆర్ అండ్ బీ ఏఈ దినేష్, ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ వీవీ అప్పారావు, ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో 72 అడుగుల మహాగణపతి

**●డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో గణపతి మహోత్సవాలు**

**● శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**

**● పర్యావరణహిత స్వామిని దర్శించుకునేందుకు బారులు తీరిన ప్రజలు**



విజయవాడ (చైతన్యరథం): వినాయక చవితి వేడుకలకు విజయవాడలోని లేబరుకాలనీ మైదానం ముస్తాబైంది. డూండీ గణేశ్ సేవా సమితి ఆధ్వర్యంలో 72 అడుగుల భారీ పర్యావరణహిత 'శ్రీ పంచముఖ వరసిద్ధి మహాగణపతి' విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ నెల 14 నుంచి 24వ తేదీ వరకు గణేశ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు.

**72 అడుగుల మట్టి వినాయకుడు**

పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈసారి కూడా విగ్రహాన్ని పూర్తిగా మట్టితో తయారు చేశారు. డూండీ గణేశ్ సేవా సమితి గత ఆరు సంవత్సరాలుగా 72 అడుగుల మట్టి వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ వస్తోంది. భారీ విగ్రహంతో పాటు పర్యావరణహిత సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ ఉత్సవాల ప్రత్యేకతగా నిలుస్తోంది. ఆదివారం సాయంత్రం నిర్వహించిన వినాయకుడి ఆగమన కార్యక్రమం సందడిగా జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి సవిత హాజరై మహిళలతో కలిసి కోలాటం ఆడారు. దీంతో కార్యక్రమ ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది.

**ఎల్-నినో పరిస్థితుల నేపథ్యంలో పర్యావరణ సందేశం**

ప్రస్తుతం రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ మరింత ముఖ్యమైందని ఆర్య వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ అన్నారు. వినాయక విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (PoP)ను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి మరింత నష్టం కలగకుండా చూడాలని ఆయన సూచించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించడం ద్వారా ప్రకృతిని కాపాడే బాధ్యతలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చిన్న వ్యాపారులు కూడా పర్యావరణహిత విగ్రహాల తయారీ, విక్రయాలను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రకృతికి అనుకూలమైన విధానాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

**భక్తితో పాటు బాధ్యత**

వినాయక చవితి అంటే భక్తి, ఉత్సాహంతో పాటు ప్రకృతిపై మన బాధ్యతను గుర్తు చేసుకునే సందర్భమని నిర్వాహకుల సందేశం స్పష్టం చేస్తోంది. భారీ 72 అడుగుల మట్టి మహాగణపతిని ఏర్పాటు చేయడం ద్వారా సంప్రదాయ వేడుకలను కొనసాగిస్తూనే పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వవచ్చనే సందేశాన్ని డూండీ గణేశ్ సేవా సమితి అందిస్తోంది. ఈ నెల 14 నుంచి 24 వరకు జరిగే ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది. మట్టి విగ్రహంతో వినాయకుడిని పూజిస్తూ.. ప్రకృతిని కూడా కాపాడాలనే ఆలోచనను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ ఏడాది వేడుకలకు ప్రత్యేక గుర్తింపుగా నిలవనుంది.

# ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో ఘనంగా వినాయక చతుర్థి వేడుకలు



గుంటూరు (చైతన్యరథం): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గుంటూరు ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో సోమవారం వినాయకచతుర్థి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ ప్రాంగణంలో ప్రత్యేకంగా గణనాథుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఛైర్మన్ డేగల ప్రభాకర్ గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, ఇతర ఉద్యోగులు ఈ వేడుకల్లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ డేగల ప్రభాకర్ మాట్లాడుతూ... విఘ్నాలను తొలగించి, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించే గణనాథుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా హాస్పిటల్‌లో గణనాథుని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ పండుగను జరుపుకోవాలని ఆయన కోరారు. ఆంధ్ర ప్రైమ్ హాస్పిటల్‌లో వైద్య సేవలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రాధాన్యతనిస్తూ వివిధ పండుగలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గణనాథుని ఆశీస్సులతో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, రోగులు మరియు వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, యాజమాన్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన వినాయక చతుర్థి వేడుకలతో హాస్పిటల్ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది.

# యువత భవిష్యత్తుతో ఆటలొద్దు... డీఎస్సీపై దుష్ప్రచారం మానండి

**●వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ వ్యవహారాలపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా? : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): యువత భవిష్యత్తుకు సంబంధించిన పోటీ పరీక్షల విషయంలో రాజకీయ దుష్ప్రచారానికి పాల్పడటం సరికాదని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వం నిర్వహించిన డీఎస్సీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించామని, ప్రతిభ ఆధారంగానే ఉద్యోగాలు కల్పించామని స్పష్టం చేశారు. మంగళవారం గౌతమి గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో నిర్వహించిన చిట్‌చాట్ అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. డీఎస్సీ, ఏపీపీఎస్సీకి మధ్య తేడా తెలియని వారు కూడా పరీక్షలపై మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే పోటీ పరీక్షల నిర్వహణలో ప్రభుత్వాలు ఎంతో చిత్తశుద్ధితో వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహణలో తీసుకున్న జాగ్రత్తల వల్ల అక్రమాలకు, తప్పులకు ఆస్కారం లేకుండా చేశామని తెలిపారు. అయితే వైసీపీ నేతలు పదేపదే డీఎస్సీపై ఆరోపణలు చేస్తూ విద్యార్థుల్లో అనవసరమైన భయాందోళనలు కలిగిస్తున్నారని విమర్శించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో మాట్లాడినప్పుడు వారిలో ఉన్న సందేహాలు, భయాలు తొలగిపోయాయని, ప్రభుత్వం పారదర్శకంగా వ్యవహరిస్తుందనే నమ్మకం కలిగిందని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏపీపీఎస్సీ వ్యవహారాలపై వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని ఎమ్మెల్యే వాసు డిమాండ్ చేశారు. జవాబు పత్రాలను మూడు సార్లు ఎందుకు మూల్యాంకనం చేయాల్సి వచ్చిందని ప్రశ్నించారు. 87 మంది అభ్యర్థుల మూల్యాంకన స్లిప్పుల్లో చీఫ్ ఎగ్జామినర్ సంతకాల విషయంలో దిద్దుబాట్లు ఎందుకు జరిగాయని నిలదీశారు. ఏపీపీఎస్సీ ఛైర్మన్ అనుమతి లేకుండా డిజిటల్ మూల్యాంకనం ఎందుకు చేపట్టారు..? స్ట్రాంగ్ రూమ్‌లో భద్రంగా ఉండాల్సిన జవాబు పత్రాలను ప్రైవేట్ వ్యక్తులకు ఎందుకు అప్పగించారు..? డిజిటల్, మాన్యువల్ మూల్యాంకనాల్లో మార్కుల తేడా ఎందుకు వచ్చింది..? ముందుగానే మార్కులు ఓఎంఆర్ షీట్లపై రాసి ఎగ్జామినర్లతో సంతకాలు చేయించింది ఎవరు..? వంటి ప్రశ్నలకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

**బహిరంగ చర్చకు లోకేష్ సిద్ధం.. జగన్ సిద్ధమా..?**

డీఎస్సీపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై బహిరంగ చర్చకు మంత్రి నారా లోకేష్ సిద్ధంగా ఉన్నారని ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. సమయం, స్థలం జగన్ నిర్ణయించినా తాము సిద్ధమేనన్నారు. వైసీపీ నేతల వద్ద ఉన్న ఆరోపణలు, ఆధారాలతో రావాలని, వాటన్నింటికీ సమాధానం చెప్పేందుకు లోకేష్ సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కాగా కూటమి ప్రభుత్వం 'యువత భవితకు భరోసా' అనే నిబద్ధతతో పనిచేస్తోందన్నారు.

# ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత పెరగాలని జగన్, వైసీపీనేతల కుట్రలు

**●రాష్ట్రాభివృద్ధి, ప్రజలకు మంచి జరగడం జగన్‌కు ఇష్టం లేదు : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**



చిలకలూరిపేట (చైతన్యరథం): రాష్ట్రం సుభిక్షంగా, రైతులు సంతోషంగా ఉండటాన్ని జగన్.. వైసీపీనేతలు భరించలేకపోతున్నారని, రాష్ట్రంలో వర్షాలు పడకూడదు. కరవు కొనసాగాలి..తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేరాలని పగటి కలలు కన్నారని, కూటమి ప్రభుత్వం.. ముఖ్యమంత్రిపై దుష్ప్రచారంతో లబ్ధిపొందాలని చూశారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. పట్టణంలోని పలువార్డుల్లో రూ.1.15 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్లకు మంగళవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. స్థానిక నాయకులు, మహిళలతో కలిసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం ప్రత్తిపాటి, పారిశుధ్య కార్మికులకు రూ.10 లక్షల విలువైన చెత్తసేకరణ బండ్లు పంపిణీ చేశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు.

**వర్షాభావ పరిస్థితుల్ని సాకుగా చూపి, ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని నిందించాలని చూశారు**

గడచిన రెండువారాల్లో మంచి వర్షపాతం నమోదైందని, పంటల సాగుకు ఉన్న ఇబ్బందులు తొలగిపోవడంతో రైతులు వివిధ పంటలు వేస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. రాష్ట్రంలో వర్షాలు పడకూడదు.. తీవ్ర వర్షాభావం, కరవు కొనసాగాలని వైసీపీనేతలు, జగన్ దుర్మార్గంగా ఆలోచించారని ప్రత్తిపాటి ఆగ్రహం వ్యక్తంచేశారు. వర్షాలను సాకుగా చూపుతూ, కూటమి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని నిందిస్తూ, తమ రాజకీయ ప్రయోజనాలు నెరవేర్చుకోవాలనే దురాలోచన చేశారన్నారు. ప్రజలు, రాష్ట్రం కంటే జగన్‌కు.. స్వార్ధ ప్రయోజనాలే ముఖ్యమైపోయాయని, రాష్ట్రం సుభిక్షంగా, రైతులు సంతోషంగా ఉంటే ఆయన భరించలేకపోతున్నాడని ప్రత్తిపాటి మండిపడ్డారు.

**ప్రజలు కోరిన విధంగా పట్టణాభివృద్ధి..**

పట్టణాభివృద్ధిలో భాగంగా 15వఆర్థిక సంఘం, మైనింగ్ గ్రాంట్స్, ఏపీ.ఈ.ఎఫ్.డీ.సీ, ఈ.ఎఫ్.ఐ.డీ.సీ నిధులతోప్రజలకు లోటులేకుండా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని ప్రత్తిపాటి తెలిపారు. నేడు శంకుస్థాపన చేసిన పనులతో పాటు, ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.52 కోట్లతో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యమిస్తున్నట్టు, ప్రజలు కోరిన విధంగా అభివృద్ధిని కొనసాగిస్తున్నట్టు ఆయన చెప్పారు. ఈ పనులన్నీ పూర్తయితే చిలకలూరిపేట వాసుల సమస్యలన్నీ తీరిపోతాయన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఐదేళ్లపాటు అభివృద్ధి ఎరుగరని, 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి తప్ప, వైసీపీ హయాంలో ఎక్కడా ఏమీ జరగలేదని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో రూ.4,200 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, నాడు జరిగిన పనుల్ని గత పాలకులు నామరూపాల్లేకుండా చేశారని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

**మంచిచేసే ప్రభుత్వంతోనే తమకు మేలు జరుగుతుందని ప్రజలు గ్రహించాలి..**

చంద్రబాబు ఐదేళ్లు చేసిన అభివృద్ధి మొత్తం వైసీపీ హయాంలో పూర్తిగా కుంటుపడిందన్న ప్రత్తిపాటి, చిలకలూరిపేట పట్టణం విస్తరించే కొద్దీ కొత్త పనులు చేపట్టాల్సి వస్తోందన్నారు. 175 నియోజకవర్గాల్లో చిలకలూరిపేట నియోజకవర్గం టాప్-10లో ఉండేలా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్ని కొనసాగిస్తున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. మంచిచేసే ప్రభుత్వం ఎక్కువ కాలం అధికారంలో ఉంటే, తమకు మేలు జరుగుతుందనే వాస్తవాన్ని ప్రజలు గ్రహించాలన్నారు.

# ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి చేయడమే లక్ష్యం : మంత్రి కందుల

నిడదవోలు (చైతన్యరథం): నిడదవోలు ఎస్వీడీ మహిళా డిగ్రీ కళాశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదులను మంత్రి కందుల దుర్గేశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ పథకంలో భాగంగా సుమారు రూ.3.36 కోట్ల వ్యయంతో అదనపు తరగతి గదులు, విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ కళాశాలలను అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించడంతో పాటు, ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన మౌలిక సదుపాయాలను మరింతగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కళాశాలల్లో పరిశోధన, ఆవిష్కరణలు, నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాఘవ కుమారి పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ పరీక్షలతో యువత భవిష్యత్తుతో చెలగాటం

**●ఇప్పుడు పారదర్శకంగా ఉద్యోగాల కల్పన: చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**




వినుకొండ (చైతన్యరథం): యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మంగళవారం వినుకొండ టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటివరకు 10 లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందని, మొత్తం 20 లక్షల మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ లక్ష్యమని జీవీ తెలిపారు. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ప్రభుత్వం పరిశ్రమలు, పెట్టుబడులను ప్రోత్సహిస్తోందన్నారు. వివిధ దేశాల నుంచి ఏపీకి 23 లక్షల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేందుకు ప్రతిపాదనలు వచ్చాయని జీవీ తెలిపారు. పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తుండటంతో దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు ఏపీ వైపు చూస్తున్నాయని అన్నారు. పెద్దఎత్తున పరిశ్రమలు, పెట్టుబడులు వస్తే యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

**వినుకొండ యువత కోసం ఈ నెల 23న మెగా జాబ్ మేళా**

వినుకొండ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఈ నెల 23వ తేదీన మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని జీవీ వెల్లడించారు. మంచి గుర్తింపు ఉన్న 40 ప్రముఖ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొంటాయని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్హతలు ఉన్న యువతకు కంపెనీల ప్రతినిధులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని చెప్పారు. వినుకొండ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జీవీ పిలుపునిచ్చారు.

**నిరుద్యోగులపై వైసీపీ మొసలి కన్నీరు**

వైసీపీ హయాంలో నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని జీవీ విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం భారీ స్థాయిలో ఉద్యోగ నియామకాలు చేపడుతుంటే ఓర్వలేక వైసీపీ నాయకులు విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డీఎస్సీ నిర్వహించి ఉపాధ్యాయ ఉద్యోగాలు భర్తీ చేస్తుంటే దానిపైనా వైసీపీ నాయకులు విమర్శలు చేయడం హాస్యాస్పదమన్నారు. రానున్న రెండేళ్లలో మరో మూడు డీఎస్సీలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని జీవీ తెలిపారు.

**ఐదేళ్లు అధికారంలో ఉండి వినుకొండకు ఏం చేశారు?: బొల్లాకు జీవీ సూటి ప్రశ్న**

వినుకొండలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న విమర్శలపై జీవీ ఆంజనేయులు ఘాటుగా స్పందించారు."ఐదేళ్లు అధికారంలో ఉండి వినుకొండకు మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం కాదు.. మీ హయాంలో ఎందుకు పనులు పూర్తి చేయలేకపోయారో ప్రజలకు సమాధానం చెప్పాలి" అని జీవీ నిలదీశారు.

# ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలి

**● వేమూరు నియోజకవర్గంలోని పలు వినాయక మండపాల్లో పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు**



వేమూరు (చైతన్యరథం): అమృతలూరు మండలంలోని అమృతలూరు, కొల్లూరు గ్రామాల్లో టీడీపీ, కూటమి నేతల ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విఘ్నేశ్వరుడు.. జ్ఞానానికి, వివేకానికి, విజయానికి ప్రతీక అన్నారు. ఏ శుభకార్యాన్నైనా వినాయక పూజతో ప్రారంభించడం మన సంప్రదాయమన్నారు. విఘ్నాలను తొలగించి సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో ధార్మిక కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని, వాడవాడలా మండపాలు ఏర్పాటు చేసి నిర్వహించే వినాయక చవితి వేడుకలు మరింత ప్రత్యేకమైనవన్నారు. మన సంస్కృతికి, ఆధ్యాత్మిక చైతన్యానికి వినాయక చవితి నిలువెత్తు ప్రతీక అన్నారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రాభివృద్ధికి ఎదురయ్యే విఘ్నాలన్నీ తొలగిపోయి ఆంధ్రప్రదేశ్ సుభిక్షంగా ముందుకు సాగాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

# గణనాథుడి సన్నిధిలో టీడీపీ నేత మాదల చైతన్య

**●పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు...**



గుంటూరు (చైతన్యరథం): వినాయక చవితిని పురస్కరించుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, జనచైతన్య ప్రాపర్టీస్ అధినేత మాదల చైతన్య గుంటూరు నగరంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి గణనాథుడి ఆశీస్సులు పొందారు. నవభారత్‌నగర్, నాయుడుపేట, పొట్టి శ్రీరాములునగర్, శ్రీనగర్, అమరావతి రోడ్డు, గుజ్జనగుండ్ల, ఎస్వీఎం కాలనీ తదితర ప్రాంతాల్లో మాదల చైతన్య పర్యటించారు. ఆయా ప్రాంతాల్లోని వినాయక మండపాల నిర్వాహకులు, కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. అనంతరం గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాదల చైతన్య మాట్లాడుతూ... వినాయక చవితి భక్తి, ఐక్యత, సోదరభావానికి ప్రతీకగా నిలిచే పవిత్రమైన పండుగ అన్నారు. గణనాథుడి కృపతో గుంటూరు నగర ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రజలంతా భక్తిశ్రద్ధలతో పండుగను జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమివ్వాలని కోరారు. మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఆయన సూచించారు.

# గుంటూరులో మన్నవ మోహనకృష్ణ జన్మదిన వేడుకలు... పలు సేవా కార్యక్రమాలు



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మన్నవ మోహనకృష్ణ యూత్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని గుజ్జనగుండ్లలో 39వ డివిజన్ తెలుగుయువత అధ్యక్షులు షేక్ బాజీ ఆధ్వర్యంలో వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేశారు. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సీఐ సింగయ్య చేతుల మీదుగా హెల్మెట్లను అందజేశారు. రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. గుంటూరు బ్రాడీపేటలో టీడీపీ యువ నాయకులు కమల్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించడంతో పాటు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బ్రాడీపేటలోని శ్రీ షిర్డీసాయి ధీన జనసేవ సమితి అనాథ ఆశ్రమంలో చిన్నారులకు వినికిడి యంత్రాలను అందజేసి, అనంతరం విద్యార్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా 39వ డివిజన్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో మన్నవ మోహనకృష్ణ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. అలాగే గుంటూరు 60 అడుగుల రోడ్డులోని 22వ డివిజన్ టీడీపీ నాయకులు షేక్ నైజాంబాబు ఆధ్వర్యంలో నైజాంబజార్ సెంటర్‌లో కేక్ కటింగ్ నిర్వహించి మన్నవ మోహనకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయినగర్‌లోని అంధుల ఆశ్రమాన్ని సందర్శించి, అక్కడి చిన్నారులతో కేక్ కట్ చేయించి వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. మన్నవ మోహనకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని కేవలం వేడుకలకే పరిమితం కాకుండా హెల్మెట్ల పంపిణీ, చిన్నారులకు వినికిడి యంత్రాల అందజేత, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేస్తూ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు యువత ప్రతినిధులు, అభిమానులు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# ఎంపీ కేశినేని శివనాథ్‌ను కలిసిన బుద్ధా వెంకన్న



విజయవాడ (చైతన్యరథం): మంగళవారం ఉదయం విజయవాడ గురునానక్ కాలనీ ఎంపీ కార్యాలయంలో ఎంపీ కేశినేని శివనాథ్‌తో పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బుద్ధా వెంకన్న భేటీ అయ్యారు. రానున్న విజయవాడ నగర కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఎంపికపై ఎంపీ కేశినేని శివనాథ్, బుద్ధా వెంకన్న సుమారు గంటసేపు కీలకంగా చర్చించారు. పశ్చిమ నియోజకవర్గంలోని డివిజన్‌లో తెలుగుదేశం పార్టీ బలోపేతం, ప్రజల్లో ఉన్న ఆదరణ, పార్టీ కోసం కష్టపడుతున్న నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలు తదితర అంశాలపై ఇరువురు నేతలు సమగ్రంగా చర్చించారు. పార్టీ విజయమే లక్ష్యంగా స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని బలమైన అభ్యర్థులను ఎంపిక చేయడం, నాయకులు--కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికలకు సిద్ధం కావాలని నేతలు నిర్ణయించారు.

# గన్నవరంలో అన్న కాంటీన్ ప్రారంభోత్సవానికి సర్వం సిద్ధం

**●నేడు మధ్యాహ్నం 12 గంటలకు అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్న విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ**




గన్నవరం (చైతన్యరథం): గన్నవరం నియోజకవర్గ పేదలు, కార్మికులు, చిరు వ్యాపారుల ఆకలి తీర్చేందుకు అన్న క్యాంటీన్ అన్ని సౌకర్యాలతో సిద్ధమైంది. బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలో ఏర్పాటు చేసిన ఈ అన్న క్యాంటీన్‌ను ఈ నెల 16వ తేదీ బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ అన్న క్యాంటీన్ ద్వారా రూ.5లకే అల్పాహారం అలాగే మధ్యాహ్నం భోజనం, రాత్రి భోజనాన్ని అందించనున్నారు. దీనివల్ల వివిధ పనుల నిమిత్తం వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు మరియు ఉద్యోగులకు ఎంతో మేలు చేకూరనుంది. బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ సమీపంలో ఉండటంతో అందరికీ సులభంగా అందుబాటులో ఉండే వీలుంది. ప్రారంభోత్సవానికి సంబంధించి అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. భోజన ప్రాంగణం, వంటశాల మరియు తాగునీటి వసతులను సిద్ధం చేశారు.

# టీడీపీ కార్యకర్తకు అండగా తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా

దర్శి (చైతన్యరథం): ముండ్లమూరు మండలం, శంకరాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గంగినేని శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదవశాత్తూ మరణించగా... పార్టీ నుంచి సంక్రమించే ప్రమాద బీమా రూ.5 లక్షల బీమా చెక్కును వారి కుటుంబ సభ్యులకు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ అందజేశారు. పార్టీ సభ్యత్వం తీసుకుంటే అది ఆపత్కాలంలో వారి కుటుంబ సభ్యులకు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు రోజులకు ఒకసారి నీరు అందించేలా చర్యలు చేపట్టాలి : ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి



గిద్దలూరు (చైతన్యరథం): గిద్దలూరు పురపాలకంలో భూగర్భ జలాలు అడుగంటిన నేపథ్యంలో ప్రజలకు కనీసం 3 రోజులకు ఒకసారైనా వాడుక నీరు అందించాలని ఎమ్మెల్యే ముత్తముల అశోక్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆయన మంగళవారం ఉదయం ఫిల్లింగ్ పాయింట్, నల్లబండ వీధిలో పర్యటించి ప్రజలు పడుతున్న ఇబ్బందులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. నల్లబండ ప్రాంత ప్రజలు ట్యాంకర్లు రాక 9 రోజులైందని, ప్రైవేటు ట్యాంకర్ల వద్ద డ్రమ్ము నీటిని రూ.60 వంతున కొనుగోలు చేయాల్సి వస్తుందని ప్రజలు వాపోయారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 3 రోజులకు ఒక సారి నీరు అందించేలా చర్యలు చేపడుతున్నామని అన్నారు. గిద్దలూరు ప్రజలకు శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం రూ.181 కోట్లు అందజేసిందని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇటీవల నల్లమల సాగరు కృష్ణా జలాలు విడుదల చేశారని తెలిపారు. గొట్టిపడియ నుంచి కృష్ణా జలాలను గిద్దలూరుకు తీసుకువచ్చి ఏడాదిన్నర లోపు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట తెదేపా నాయకులు లొక్కు రమేష్, బిళ్లా రమేష్, మండ్ల శ్రీనివాసులు, మస్తా, గోపాల్ రెడ్డి, దుత్తా బాల ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## కొండ బిట్రగుంట ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి

**●నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, గడువులోగా పనులు పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే ఆదేశం**



కావలి (చైతన్యరథం): బోగోలు మండలం, కొండ బిట్రగుంటలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను కావలి నియోజకవర్గ శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి (కమిటీ) సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న నిర్మాణ, పునర్నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులన్నింటినీ పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ, క్యూలైన్లు మరియు దైవ దర్శన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని ఆలయ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ, ఆలయ చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి, ఆలయ అధికారులు,కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో ఘనంగా జలహారతి కార్యక్రమం



తంబళ్లపల్లె (చైతన్యరథం): నియోజకవర్గం పీటీఎం మండలం సదుం క్రాస్ వద్ద జలహారతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తంబళ్లపల్లె నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు హంద్రీ--నీవా నీటిని చెరువులకు తరలించి వాటిని నీటితో నింపాల్సిన అవసరాన్ని శంకర్ యాదవ్ వివరించారు. నీటి లభ్యత పెరిగితే రైతులకు సాగునీరు అందడంతో పాటు ప్రజలకు తాగునీటి సమస్యలు కూడా తగ్గుతాయని పేర్కొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడం, తాగునీరు, రైతుల సాగునీటి కష్టాలను తీర్చడం తమ ప్రధాన లక్ష్యమని శంకర్ యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు, రైతులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జలహారతి కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# నెల్లూరు ప్రభుత్వ బడికి అంతర్జాతీయ హంగులు

**●రూ.8 కోట్లతో స్టోన్‌హౌస్‌పేట ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్ రూపురేఖల మార్పు**

**●43 తరగతి గదులు, ఆధునిక ల్యాబ్‌లు, ఎకరా స్థలంలో క్రీడా ప్రాంగణం**

**●వీఆర్‌సీ స్ఫూర్తి, మంత్రి నారాయణ చొరవతో వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంపీ వేమిరెడ్డి దాతృత్వం**

**●నేడు ప్రారంభించనున్న మంత్రి నారా లోకేష్...**

నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలలంటే నాలుగు గోడలు, కొన్ని తరగతి గదులు అనే రోజులు పోయాయి. పేద విద్యార్థులకు సైతం కార్పొరేట్, అంతర్జాతీయ స్థాయి విద్యా వసతులు అందుబాటులోకి రావాలన్న లక్ష్యంతో నెల్లూరు సిటీలో సాగుతున్న విద్యాయజ్ఞం సత్ఫలితాలిస్తోంది. ఆ దిశగా స్టోన్‌హౌస్‌పేటలోని ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్ సరికొత్త రూపాన్ని సంతరించుకుంటోంది. ప్రభుత్వ హైస్కూల్‌ను ఆధునిక ప్రమాణాలతో తీర్చిదిద్దిన స్ఫూర్తితో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ చొరవతో వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సుమారు రూ.8 కోట్లతో ఆర్ఎస్ఆర్ పాఠశాల రూపురేఖలను పూర్తిగా మార్చేశారు.

**43 తరగతి గదులతో విద్యా ప్రాంగణం**

రెండంతస్తుల్లో భారీ నిర్మాణంతో 43 తరగతి గదులు సిద్ధమవుతున్నాయి. విద్యార్థులకు డిజిటల్ బోధన అందించేందుకు LED స్క్రీన్స్, అధునాతన బెంచీలను ఏర్పాటు చేస్తున్నారు. పాఠ్యపుస్తకాలకే విద్యను పరిమితం చేయకుండా ప్రయోగాత్మక, సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఇస్తూ కంప్యూటర్, రోబోటిక్స్, ఆస్ట్రో, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లు ఏర్పాటు చేశారు. అలాగే విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు ఆర్ట్, మ్యూజిక్, డాన్స్, లాంగ్వేజ్ రూమ్‌లు తదితర ప్రత్యేక వసతులను కల్పిస్తున్నారు. విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తూ ఆధునిక టాయిలెట్లను ఏర్పాటు చేశారు.

**ఎకరా స్థలంలో ఆటల ప్రపంచం**

చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలన్న ఉద్దేశంతో పాఠశాలలో విశాలమైన క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఎకరా స్థలంలో ప్లేగ్రౌండ్ ఏర్పాటు చేయడంతో పాటు ఫుట్‌బాల్, వాలీబాల్, బ్యాడ్మింటన్ కోర్టులు సిద్ధం చేస్తున్నారు. అదనంగా కిడ్స్ ప్లే ఏరియా, సెన్సరీ పార్క్, అవుట్‌డోర్ జిమ్ వంటి సదుపాయాలను కల్పించారు. సుమారు 21 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన సింథటిక్ కోర్టు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.




**నర్సరీ నుంచి పదో తరగతి వరకు**

ఆర్ఎస్ఆర్ ప్రభుత్వ హైస్కూల్‌ను నర్సరీ నుంచి పదో తరగతి వరకు విద్యాబోధనకు అనువుగా తీర్చిదిద్దుతున్నారు. ఒకే ప్రాంగణంలో పాఠశాల విద్యకు అవసరమైన తరగతి గదులు, ల్యాబ్‌లు, గ్రంథాలయం, కళలు, క్రీడలు, డిజిటల్ విద్య తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. నెల్లూరు సిటీ నియోజకవర్గంలోని 15 వేల మంది నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను ఆస్తిగా అందించాలన్నది మంత్రి నారాయణ సంకల్పం. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు కూడా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా ఆధునిక సదుపాయాలను వినియోగించుకోవాలన్న లక్ష్యంతో మంత్రి నారాయణ ఈ విద్యాయజ్ఞాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. పేద పిల్లల భవిష్యత్తుకు నాణ్యమైన విద్యే నిజమైన ఆస్తి అనే ఆలోచనతో సాగుతున్న ఈ కార్యక్రమానికి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి దాతలు ముందుకు రావటం అభినందనీయం.

**నెల్లూరులోనే మకాం వేసిన శరణి**

పాఠశాల పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లను పూర్తి చేయడంలో మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు శరణి కీలకంగా వ్యవహరిస్తున్నారు. తండ్రి ఆదేశాల మేరకు నెల్లూరులోనే మకాం వేసి నిర్మాణ పనులు, వసతుల ఏర్పాట్లను పరిశీలిస్తూ అధికారులతో సమన్వయం చేస్తున్నారు.

**నేడు లోకేశ్ చేతుల మీదుగా ప్రారంభం**

అన్ని హంగులతో సిద్ధమవుతున్న ఆర్ఎస్ఎస్ ప్రభుత్వ హైస్కూల్‌ను నేడు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రారంభించనున్నారు. వీఆర్‌సీ తర్వాత అదే స్థాయిలో మరో ప్రభుత్వ పాఠశాల అంతర్జాతీయ ప్రమాణాలతో రూపుదిద్దుకోవడం నెల్లూరు సిటీ విద్యారంగంలో కీలక పరిణామంగా మారింది.

## ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు మండలం మండువారిపాలెం పంచాయతీ నందు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు ప్రజాదర్బార్ నిర్వహించారు. పంచాయతీ మీదగా ప్రవహిస్తున్న ముదిగొండ వాగును పరిశీలించారు. వాగులో జరిగిన ఆక్రమణలను తొలగించాలని అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. అనంతరం స్థానిక అంబేద్కర్ నగర్‌లో పర్యటించి ప్రజా సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అంబేద్కర్‌నగర్ నందు నిర్మిస్తున్న నేషనల్ హైవే సర్వీస్ రోడ్డును, స్మశాన వాటికకు వెళ్లే రహదారిని పరిశీలించారు. పంచాయతీ భవనం నందు ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామంలోని పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ DE హరిబాబు, ఇరిగేషన్ DE శివరాంప్రసాద్, DE RWS రామ్ మోహన్ రావు, మున్సిపల్ వీజు ఐసయ్య, రూరల్ తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీఓ రాజశేఖర్, నల్లమోతు గంగాధర్, కామేపల్లి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీధర్, కారుమూడి గోపి, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాహ్మణ సంక్షేమంలో చంద్రబాబు మోడల్ దేశానికే ఆదర్శం : బుచ్చిరామ్ ప్రసాద్

విజయవాడ (చైతన్యరథం): గొల్లపూడిలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ చైర్మన్ బస్వరాజు శ్రీనివాస్ ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. బుచ్చి రామ్ ప్రసాద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దూరదృష్టి, నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణుల సంక్షేమానికి అమలు చేస్తున్న వినూత్న కార్యక్రమాలు, పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని బుచ్చి రామ్ ప్రసాద్ తెలిపారు. ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ పనితీరు, DDNS పథకం, క్రెడిట్ సొసైటీ విధానం, వివిధ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి చేరుతున్న విధానం తదితర అంశాలను తెలంగాణ చైర్మన్‌కు వివరించారు.

చంద్రబాబునాయుడు కేవలం సంక్షేమాన్ని ప్రకటించడమే కాకుండా, దానిని క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా వ్యవస్థను బలోపేతం చేస్తున్నారని బుచ్చి రామ్ ప్రసాద్ పేర్కొన్నారు. బ్రాహ్మణులు, అర్చకులు, వేద పండితుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు ఇందుకు నిదర్శనమన్నారు.

ఆలయ అర్చకుల గౌరవ వేతనాలను రూ.5 వేల నుంచి రూ.10 వేలకు, రూ.10 వేలుగా ఉన్న వారికి రూ.15 వేలకు పెంచడంతో పాటు ద్వారా అర్హకుల సంక్షేమంపై చంద్రబాబు నాయుడు గారు చూపుతున్న ప్రత్యేక శ్రద్ధ స్పష్టమవుతోందన్నారు.

ఇటీవల ఇరు రాష్ట్రాల్లోని దేవాలయాల్లో వేద పారాయణం కోసం కేటాయించిన 1,500 పోస్టుల్లో ఆంధ్రప్రదేశ్‌కు 522 పోస్టులు రావడం వేద పరిరక్షణ, దేవాలయ వ్యవస్థ, హిందూ ధార్మిక సంప్రదాయాల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# ఎంత రెచ్చగొడితే అంత పనిచేస్తా... వైసీపీకి మంత్రి నారాయణ కౌంటర్

●సంపాదించడానికి రాలేదు.. సేవ చేయడానికే వచ్చా... యలమవారిదిన్నెలో 35 లక్షలతో స్వర్ణ వార్డు భవనం ప్రారంభం



నెల్లూరు (చైతన్యరథం): నగరాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం తాము చేపడుతున్న పనులపై ప్రతిపక్ష వైసీపీ నేతలు అనవసరంగా వివాదాలు సృష్టిస్తున్నారని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దాతల సహకారంతో నగరంలో చెట్లు నాటిస్తుంటే దానిపై కూడా దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిన ఖ+ఱ పనులను, వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ను మళ్లీ పునరుద్ధరించామని తెలిపారు. నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె రామాలయం వీధిలో 35 లక్షల సాధారణ నిధులతో అత్యాధునికంగా పునర్నిర్మించిన స్వర్ణ వార్డు భవనాన్ని మంత్రి ఘనంగా ప్రారంభించారు. తనకు అడ్డదారిన డబ్బులు సంపాదించాల్సిన అవసరం లేదని, విద్యాసంస్థల ద్వారా నిజాయితీగా సంపాదించుకునే శక్తి ఉందన్నారు. కేవలం ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చానని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు ఎంత రెచ్చగొడితే నెల్లూరు అభివృద్ధి కోసం అంతకంటే 10 రెట్లు ఎక్కువ పనిచేసి చూపిస్తానని మంత్రి సవాల్ విసిరారు.

నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ యలమవారిదిన్నె రామాలయం వీధిలో నూతనంగా నిర్మించిన' స్వర్ణ వార్డు భవనాన్ని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఘనంగా ప్రారంభించారు. కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి సుమారు 35 లక్షల అంచనా వ్యయంతో ఈ భవనాన్ని అత్యాధునికంగా పునర్నిర్మించినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యలమవారిదిన్నె ప్రాంతంలో ఎక్కువగా షంటింగ్, మేస్త్రీ, ఆటో, ప్లంబర్, ఎలక్ట్రికల్ పనులు చేసుకునే పేద ప్రజలే నివసిస్తున్నారని, తన నియోజకవర్గంలోనే అత్యంత నిరుపేదలు ఉన్న ఈ ప్రాంతంలో రోడ్లు, డ్రెయిన్లను సంపూర్ణంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

2014-19 మధ్య కాలంలో నెల్లూరులో రూ.550 కోట్లతో ప్రారంభించిన భూగర్భ మురుగునీటి పారుదల (UGD) పనులను గత వైసీపీ ప్రభుత్వం నిలిపివేసిందని మంత్రి నారాయణ ఆరోపించారు. తెచ్చిన హడ్కో లోన్లను కూడా వెనక్కి పోయేలా చేసిందని, వాటిని మళ్లీ రివైవ్ చేయడానికి తనకు ఏడాది సమయం పట్టిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో లోన్లను పునరుద్ధరించి, ఆగిపోయిన పనులను వేగవంతం చేశామన్నారు. నగరానికి చివరన ఉన్న ప్రాంతాల కోసం ప్రత్యేకంగా 250 కోట్లు మంజూరు చేశామని, ఇందులో యలమవారిదిన్నె UGD పనులకే రూ.33 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది జూన్ 12 నాటికి 100% ఖ+ఱ పనులు పూర్తి చేసి నెల్లూరును దోమల రహిత నగరంగా మారుస్తామని చెప్పారు.

# రూ.107.71 కోట్ల విలువైన అమృత్ 2.0 అభివృద్ధి పనులు ప్రారంభం



అనంతపురం (చైతన్యరథం): నగర తాగునీరు, మురుగునీటి వ్యవస్థల ఆధునీకరణ కోసం కీలక అడుగులు పడుతున్నాయి. రూ.107.71 కోట్ల విలువైన అమృత్ 2.0 అభివృద్ధి పనులను మంగళవారం జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి టీజీ భరత్, నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. నగరంలో తాగునీటి సరఫరాలో ఉన్న అంతరాలను పూర్తిగా తొలగించేలా పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికీ సమర్థవంతంగా నీటిని అందించే లక్ష్యంతో 37.39 కోట్ల రూపాయలతో ఆల్వాటర్ సప్లై ఇంప్రూవ్‌మెంట్ స్కీమ్ అమలు చేస్తున్నామని అన్నారు. నీటి సరఫరాను క్రమబద్ధీకరించేందుకు 5.47కిలోమీటర్ల మేర గ్రావిటీ మెయిన్ పైప్‌లైన్‌ను ఏర్పాటు చేస్తామని, నగరంలోని అన్ని ప్రాంతాలకు తాగునీరు చేరేలా 12.27కిలోమీటర్లతో కొత్త డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్ రూపొందిస్తామన్నారు. నీటి కొరత రాకుండా ఉండేందుకు ఆరు కొత్త ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణంతో పాటుగా... మొత్తం 5200 కిలో లీటర్ల సామర్థ్యం గల అదనపు నీటి నిల్వను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నగరంలోని మారుతి నగర్, సంగమేశ్ నగర్, ఆదర్శ్ నగర్, గాంధీ పార్క్, జనశక్తి నగర్ లలో కొత్త వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటుతో పాటు నగర పారిశుద్ధ్యాన్ని మెరుగుపరిచేందుకు 70.32 కోట్ల రూపాయలతో అమృత్ 2.0 సీవరేజ్ అండ్ సెప్టేజ్ మేనేజ్‌మెంట్ స్కీమ్ పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నగర మురుగునీటిని శుద్ధి చేసేందుకు అత్యాధునిక సాంకేతికతతో 25 కేవీ సామర్థ్యంతో కలిగిన భారీ మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణం చేపట్టామని, మురుగునీటి తరలింపు కోసం 5.47 కిలోమీటర్ల పొడవైన సీవర్ ట్రంక్ మెయిన్ నిర్మాణం, ప్లాంట్ నిరంతర నిర్వహణ కోసం 250 కేవీ ట్రాన్స్‌ఫార్మర్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తాగునీరు, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో పనులు ప్రారంభించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

# జగన్ మనసు బాగు చేయి గణేషా! : రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు



శ్రీకాళహస్తి (చైతన్యరథం): సొంతంగా ఎదిగేందుకు ప్రయత్నం చేయకుండా, ఇతరులపై సత్య దూరమైన ఆరోపణలు చేస్తూ నిత్యం బురద చల్లడం ద్వారా ఇతరులను అంతమొందించి, వారి స్థానాన్ని తాను సొంతం చేసుకోవాలనుకునే దురాలోచన కలిగిన జగన్‌రెడ్డి మనసును బాగు చేయమని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి యం.ఉమేష్‌రావు విఘ్నేశ్వరుని ప్రార్థించారు. సమస్త మానవాళికి మంచి బుద్ధిని ప్రసాదించి, వారు తలపెట్టే కార్యాలకు ఎటువంటి అడ్డంకులు లేకుండా చూడమని మంగళవారం శ్రీకాళహస్తి పట్టణం, ఇందిరా నగర్‌లోని వినాయకునికి తెలుగుదేశం పార్టీ, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షుడు విజయకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

**ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బ తీయవద్దు జగన్ రెడ్డి**

సీఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డియస్సీ ద్వారా ఉద్యోగాలు పొందిన పదహారు వేల మంది ఉపాధ్యాయ కుటుంబాల ఆత్మగౌరవం దెబ్బ తినేలా జగన్‌రెడ్డి మరియు అతని సైకో బృందాలు వికృతంగా ప్రవర్తిస్తున్నారని, తాను చేయని మంచిని ఇతరులను కూడా చేయకూడదనే జగన్‌రెడ్డి యొక్క పైశాచిక మనస్తత్వం కారణంగా ఉపాధ్యాయులు మనస్తాపం చెందారని విజయకుమార్ ఆరోపించారు.

**ఏపీపీయస్సీకి డియస్సీకి తేడా తెలుసుకో జగన్!**

డియస్సీ ద్వారా మాత్రమే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేస్తారని, ఏపీపీయస్సీకి దీనితో సంబంధం లేదనే విషయాన్ని జగన్ రెడ్డి తెలుసుకుంటే మంచిదని, అలాగే ప్రతిభ ఆధారంగా ఉపాధ్యాయ పోస్టుకు ఎంపికై విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల పాఠశాలల వద్దకు వెళ్ళి అనధికార విచారణ చేస్తూ, వారిని భౌతికంగా మరియు మానసికంగా క్షోభకు గురి చేస్తున్న జగన్‌రెడ్డి యొక్క బ్లూ మీడియా అతి చేష్టలను తీవ్రంగా ఖండిస్తూ, ఇటువంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత జగన్ రెడ్డిదే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి జగన్ రెడ్డిని హెచ్చరించారు. ఉత్తుత్తి ఆరోపణలతో సరిపెట్టకుండా... దమ్ముంటే తన ఆరోపణలకు సంబంధించిన ఆధారాలను చూపించమని జగన్ రెడ్డికి సూచిస్తూ, ఎంతో మంది జీవితాలలో వెలుగులు నింపిన మెగా డియస్సీ నిర్వహణ నారా లోకేష్ నేతృత్వంలో ఎంతో పారదర్శకంగా జరిగిందని, అటువంటి డియస్సీ నియామక ప్రక్రియపై బురదజల్లే ప్రయత్నం మానుకోమని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మరియు క్లస్టర్ ఇన్‌ఛార్జి కంఠా రమేష్ హెచ్చరించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : మంత్రి సవితమ్మ

●పెనుకొండలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రజాప్రతినిధి




పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర చేనేత మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి, పెనుకొండ నియోజకవర్గ శాసనసభ్యురాలు సవితమ్మ ప్రజా వినతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు క్యాంపు కార్యాలయానికి తరలివచ్చి తమ సమస్యలను మంత్రివర్యుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు అందజేసిన వినతిపత్రాలను మంత్రి సవితమ్మ స్వయంగా స్వీకరించి, ఒక్కొక్కరి సమస్యను ఓపికగా విని వివరాలు తెలుసుకున్నారు. వ్యక్తిగత సమస్యలతో పాటు గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, భూ సమస్యలు, సంక్షేమ పథకాలకు సంబంధించిన సమస్యలను ప్రజలు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.ప్రజలు తెలిపిన సమస్యలపై సంబంధిత అధికారులతో మంత్రి అక్కడికక్కడే మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హత ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడమే తన ప్రధాన బాధ్యత అని మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారంపై నిరంతరం సమీక్ష చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను తెలియజేసేలా ఇటువంటి ప్రజా వినతుల కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని మంత్రి సవితమ్మ తెలిపారు.

# వినాయకచవితి వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత



రాప్తాడు (చైతన్యరథం): రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామంలో వినాయక చవితి వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత పాల్గొన్నారు. స్థానిక యువత, ప్రజలతో కలిసి ఆమె గ్రామంలోని వినాయకమండపాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు, వేద పండితులు సునీతమ్మకు తీర్థప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. ముందుగా ఆమె ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. విఘ్నేశ్వరుని కృపతో నియోజకవర్గ ప్రజలందరికీ, ముఖ్యంగా రైతులు పాడి పంటలు, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# ప్రధాన డ్రెయిన్ల శుద్ధీకరణ చేపట్టండి

●సిల్టేషన్‌కు అవసరమైన అంచనాలు రూపొందించండి

●లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా చూడండి : ఎమ్మెల్యే నసీర్



గుంటూరు (చైతన్యరథం): నగరంలో ప్రధాన డ్రెయిన్ల శుద్ధీకరణపై ప్రత్యేక దృష్టి సారించాలని, శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయాలని మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులకు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. నాలుగో వార్డులోని మణిపురం క్యాబిన్ రోడ్డులోని డ్రెయిన్లపై ప్రైవేటు వ్యక్తుల ఆక్రమణలు ఉండటంతో వర్షపు నీరు వెళ్లే మార్గం లేక రోడ్లపై ప్రవహిస్తూ ప్రజలు రోగాలబారిన పడి విషయం ఎమ్మెల్యే నసీర్ దృష్టికి రావడంతో మంగళవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. యుద్ధప్రాతిపదిక ఆక్రమణలను తొలగింపజేశారు. డ్రెయిన్‌ను సర్వే చేయాలని సూచించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రధాన వాగుల్లో సిల్టేషన్ పక్కాగా జరగాలన్నారు. వర్షాలు అధికారంగా కురిస్తే ప్రకాష్ నగర్, రామిరెడ్డితోట, వినోభా నగర్ వంటి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యే ప్రమాదం ఉందని, వెంటనే సిల్టేషన్‌కు అంచనాలు రూపొందించాలని మున్సిపల్, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎక్కడా మురుగు సమస్య తలెత్తడానికి వీలు లేదని స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో డ్రెయిన్ల గురించి పట్టించుకోకపోవడంతో కొద్దిపాటి వర్షానికే లోతట్టు ప్రాంతాలు జలమయమవుతున్నాయని తెలిపారు.

## 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో

# ఆంధ్రుల గళం

**ప్రజాస్వామ్యం బలోపేతంలో మహిళల పాత్రే కీలకం: ఎంపీ పురందేశ్వరి**



**కేప్‌టౌన్:** దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ నగరం వేదికగా జరుగుతున్న 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందం భాగస్వామ్యమై తన అభిప్రాయాలను సమర్థవంతంగా వినిపిస్తోంది. ఈ అంతర్జాతీయ వేదికపై ఆంధ్రప్రదేశ్ నుంచి శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కె.మోషేన్‌రాజు, రాజమహేంద్ర వరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. కామన్వెల్త్ మహిళా పార్లమెంటేరియన్ల (CWP) చైర్‌పర్సన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఎంపీ పురందేశ్వరి... మహిళల రాజకీయ భాగస్వామ్యం, నాయకత్వ పటిమ, సాధికారతపై ప్రత్యేకంగా జరిగిన చర్చల్లో పాల్గొన్నారు. మారుతున్న ప్రపంచ వ్యవస్థ, పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతం, అంతర్జాతీయ చట్టాలు వంటి కీలక అంశాలపై సదస్సులో విస్తృత చర్చలు జరుగుతున్నాయని ఆమె వెల్లడించారు. ప్రపంచ వేదికలపై భారత ప్రజాస్వామ్య విలువలు, విధానాలను బలంగా వినిపించడంలో భారత బృందం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలను మరింత బలోపేతం చేయడంలో మహిళా ప్రతినిధుల పాత్ర అత్యంత కీలకమని, ఆ దిశగా అంతర్జాతీయ స్థాయి విధాన రూపకల్పనకు ఈ వేదిక ఎంతగానో దోహదపడుతుందని పురందేశ్వరి అభిప్రాయపడ్డారు.








# గాంధీజీ పోరాటాలే చట్టసభలకు స్ఫూర్తి


**ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు... పీటర్‌మారిట్జ్‌బర్గ్ స్టేషన్‌లో మహాత్ముడికి ఘన నివాళి**

**పీటర్‌మారిట్జ్‌బర్గ్ (దక్షిణాఫ్రికా):** జాతిపిత మహాత్మా గాంధీజీ సత్యసంధత, ఆత్మగౌరవ పోరాటాలు ప్రజాస్వామ్య వ్యవస్థలకు, చట్టసభలకు నిరంతరం స్ఫూర్తినిస్తాయని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. దక్షిణాఫ్రికాలోని చారిత్రక పీటర్‌మారిట్జ్‌బర్గ్ రైల్వే స్టేషన్‌ను సందర్శించిన ఆయన అక్కడి గాంధీజీ స్మారక కేంద్రంలో మహాత్ముడికి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ... 1893లో జాతి వివక్ష కారణంగా గాంధీజీని ఫస్ట్ క్లాస్ రైలు బోగీ నుంచి బలవంతంగా దింపివేసిన ప్లాట్‌ఫామ్‌ను, ఆ తీవ్ర చలిరాత్రి ఆయన గడిపిన వెయిటింగ్ రూమ్‌ను ప్రత్యక్షంగా పరిశీలించినట్టు తెలిపారు. ఆ రోజు ఎదురైన అవమానమే గాంధీజీలో సత్యాగ్రహ పోరాటానికి, పౌర హక్కుల సాధనకు ప్రాణం పోసిందని, ప్రపంచవ్యాప్తంగా పెను మార్పులకు నాంది పలికిందని పేర్కొన్నారు. గాంధీజీ దక్షిణాఫ్రికాలో గడిపిన 21 ఏళ్ల ప్రయాణం, నాటాల్ ఇండియన్ కాంగ్రెస్ స్థాపన తదితర వివరాలతో కూడిన ఫొటో గ్యాలరీని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ప్రసన్నకుమార్ సూర్యదేవరతో కలిసి తిలకించారు. స్మారక కేంద్ర పరిరక్షణకు స్థానిక ట్రస్ట్ ప్రతినిధులు, నిర్వాహకులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.

దక్షిణాఫ్రికాలోని కేప్‌టౌన్ నగరంలో ప్రారంభమైన 69వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ (సీపీసీ)లో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంతో కలిసి పాల్గొన్నారు. కామన్వెల్త్ దేశాల మధ్య పార్లమెంటరీ విధానాలను మెరుగుపరచడం, ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేయడం, అంతర్జాతీయ స్థాయిలో పరస్పర సహకారాన్ని పెంచడం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు ఈ సదస్సు ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని స్పీకర్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల నుంచి విచ్చేసిన ప్రతినిధులతో కలిసి ప్రజాస్వామ్య వ్యవస్థల పరిరక్షణ, పార్లమెంటరీ సంప్రదాయాల పటిష్టతపై జరుగుతున్న చర్చల్లో భారత బృందం చురుగ్గా పాల్గొంటోందని ఆయన వెల్లడించారు.













# 'తానా' ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం

**దుబ్బాక (చైతన్యరథం):** గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్య తరగతి ప్రజలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో 'తానా' ఫౌండేషన్ ప్రధాన సమన్వయ కర్తగా తెలంగాణ రాష్ట్రం సిద్ధిపేట జిల్లాలోని దుబ్బాక పట్టణంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించింది. దివ్య సుగూర్, అనీష్ సుందర్, సుందర్ గోపినాథ్ ఈ శిబిరానికి ఆర్థిక సహకారం, గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ వైద్య సేవలందించగా గాడిపల్లి ఫౌండేషన్ సహకరించింది. తానా న్యూజెర్సీ కో-ఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు, తానా కోశాధికారి రాజా కసుకుర్తి, తానా ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక సమన్వయం చేశారు. వర్ష నరేపలుపు వాలంటీర్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించి స్వచ్ఛంద సేవకులను సమన్వయం చేశారు. దుబ్బాక పట్టణంతో పాటు నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనుభవజ్ఞులైన వైద్యులు, వైద్య సిబ్బంది క్యాన్సర్‌కు సంబంధించిన ప్రాథమిక పరీక్షలు నిర్వహించారు. గాడిపల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రఘువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ పేద ప్రజలకు సేవ చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తానా చైర్మన్ డాక్టర్ ప్రసాద్ నల్లూరి, తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, తానా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు మాట్లాడుతూ... గ్రామీణ ప్రజల ఆరోగ్యం, సంక్షేమ కార్యక్రమాలకు తాము ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు.




# 'తానా' ఆధ్వర్యంలో 'దేశీ డాన్స్ వర్కవుట్' సక్సెస్



**నార్త్ కరోలినా:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) అప్పలాచియన్ రీజియన్ ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్యం, ఉత్సాహం పెంపొందించేందుకు నార్త్ కరోలినాలోని హంటర్స్ విల్లే వెటరన్స్ పార్కులో ప్రత్యేకంగా 'దేశీ డాన్స్ వర్కవుట్' జుంబా నిర్వహించారు. తానా హెల్త్ సర్వీసెస్ కో-ఆర్డినేటర్ మాధురి ఏలూరి ఆధ్వర్యంలో జరిగిన శిబిరానికి 250మందికి పైగా మహిళలు హాజరయ్యారు. వారికి ప్రముఖ జుంబా ఇన్‌స్ట్రక్టర్ మౌనిక కావలి శిక్షణ ఇవ్వగా సౌమ్యశ్రీ తలంకి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. వచ్చిన వారందరికీ 'అమోఘం ఇండియన్ రెస్టారెంట్' సౌజన్యంతో ఉచిత అల్పాహారం అందించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన తానా అప్పలాచియన్ రీజినల్ రిప్రజెంటేటివ్ రవి (నాని) వద్లమూడి, స్పెషల్ ప్రాజెక్ట్స్ కో-ఆర్డినేటర్ నాగ పంచుమర్తి, టీమ్ స్క్వేర్ చైర్ కిరణ్ కొత్తపల్లి, ఫౌండేషన్ ట్రస్టీ ఠాగూర్ మల్లినేనిలతో పాటు జ్యోత్స్న గంటా, పద్మజ కొమ్మినేనిలను తానా అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఈవీపీ శ్రీనివాస్ లావు అభినందించారు.










# ఎఫ్‌ఏటీఎఫ్ కళ్లుకప్పేందుకు పాక్ డ్రామాలు

**- మసూద్ అజర్‌పై రివార్డ్ పెంపు అందులో భాగమే**

జైషే మహమ్మద్ అధినేత, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది మసూద్ అజర్‌పై బహుమతి మొత్తాన్ని పెంచుతూ పాకిస్థాన్ తీసుకున్న నిర్ణయాన్ని భారత్ తోసిపుచ్చింది. ఇదంతా ఓ 'డ్రామా' అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ అన్నారు. ప్రపంచాన్ని మోసం చేయడానికి పాక్ ఇలాంటి కుయుక్తులు పన్నడం కొత్తేమీ కాదని ఆయన చెప్పారు. మాటలు కాకుండా ఉగ్రవాదంపై ప్రత్యక్ష చర్యలు తీసుకోవాలని జైస్వాల్ స్పష్టం చేశారు.

పాకిస్థాన్ ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ తన మోస్ట్ వాంటెడ్ జాబితాలో మసూద్ అజర్‌పై ఉన్న రివార్డును 50 లక్షల నుంచి మరో 20 లక్షలు పెంచి 70 లక్షల పాకిస్థాన్ రూపాయలకు చేర్చింది.

అక్టోబర్‌లో జరగనున్న ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్‌ఫోర్స్ (ఎఫ్‌ఏటీఎఫ్) ప్లీనరీ సమావేశానికి ముందే పాకిస్థాన్ ఈ ప్రకటన చేయడం గమనార్హం. అంతర్జాతీయ సంస్థల నుంచి రుణాలు సేకరించే విషయంలో ఎఫ్‌ఏటీఎఫ్ నిఘా వ్యవస్థల నుంచి తప్పించుకోవడానికి, ఉగ్రవాదంపై చర్యలు తీసుకుంటున్నట్లు ప్రపంచానికి చూపించుకోవడానికే పాకిస్థాన్ ఈ ఎత్తుగడ వేసిందని జైస్వాల్ అన్నారు.

2019 పుల్వామా దాడి సహా అనేక దాడుల్లో కీలక సూత్రధారి అయిన అజర్ సంస్థకు చెందిన బహావల్పూర్ ప్రాంతంలోని 'మార్కజ్ సుభానల్లా' ప్రధాన స్థావరాన్ని 'ఆపరేషన్ సిందూర్' ద్వారా భారత దళాలు ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే.



# జెన్ జీ, జెన్ ఆల్ఫా గళాలు వినేందుకు సిద్ధమే

**- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్**

జెన్ జీ, జెన్ ఆల్ఫా తరాలకు చెందిన యువత కూడా నాయకత్వ బాధ్యతలు స్వీకరించాలని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పిలుపునిచ్చారు. యువత ఆశయాల సాధనకు దేశం సిద్ధంగా ఉందని.. వారు ముందుకు రావాలని కోరారు. దేశం మనకు ఏం చేసిందని ప్రశ్నించకుండా.. మనం దేశం కోసం ఏం చేశామని ప్రశ్నించుకోవాలని సూచించారు.

తమిళనాడు లోని డాక్టర్ ఎం.జి.ఆర్. ఎడ్యుకేషనల్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ 36వ స్నాతకోత్సవంలో ఆమె మాట్లాడుతూ మిమ్మల్ని మీరు జెన్ జీ, జెన్ ఆల్ఫా ఏమని పిలుచుకున్నా సరే.. మీరు చెప్పేది వినడానికి తామంతా సిద్ధంగా ఉన్నామన్నారు. కానీ మీ చుట్టూ ఏం జరుగుతోంది? అందులో మీ పాత్ర ఏమిటి? మీరు దేశం కోసం ఏం సాధించవచ్చు? అనే విషయాల గురించి తప్పక ఆలోచించాలి. దేశ ప్రయోజనాల విషయంలో ఎప్పుడూ రాజీ పడకూడదు. దేశం సురక్షితంగా, బలంగా ఉంటేనే మనం నివసించడానికి ఒక ఇల్లు ఉంటుంది. పలు ప్రపంచ దేశాల్లో యుద్ధాలు, ఘర్షణల కారణంగా పౌరులు నిర్వాసితులుగా మారుతున్న పరిస్థితులను మనం చూస్తున్నాం. కానీ మనకు ఆ పరిస్థితి లేదు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఘర్షణలు వంటి అనిశ్చితుల వల్ల ప్రపంచ దేశాల్లో ముడి చమురు, గ్యాస్, ఎరువుల సరఫరా ప్రభావితం అవుతోంది. అయినప్పటికీ భారత్ అన్ని పరిస్థితులను ఎదుర్కొని.. 7.8 శాతం వృద్ధి రేటును నమోదు చేసింది. ప్రధాని మోదీ నేతృత్వంలోని బలమైన ప్రభుత్వమే ఈ స్థిరత్వానికి కారణం. యువత కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో అవకాశాలు కల్పిస్తోంది. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా.. ధైర్యంగా ముందుకు సాగాలి. అప్పుడే అనుకున్నది సాధించగలమని విద్యార్థులకు నిర్మలా సీతారామన్ సూచించారు.



# కేంద్రం ఒత్తిడికి దిగివచ్చిన మెటా!

**- చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్ దర్యాప్తు సంస్థలకు ఇచ్చేందుకు అంగీకారం**




సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పిల్లల భద్రతపై కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి పెంచుతున్న నేపథ్యంలో ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. చిన్నారులపై లైంగిక వేధింపుల కంటెంట్‌కు సంబంధించి నేరుగా భారత దర్యాప్తు సంస్థలకు రిపోర్ట్ చేసేందుకు అంగీకరించింది. ప్రభుత్వ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. పిల్లల ఆన్‌లైన్ భద్రత అనేది భారత్‌లో పనిచేస్తున్న ప్రతి సోషల్ మీడియా సంస్థకు తప్పనిసరి అని, రాజీపడలేని అంశమని అని కేంద్రం స్పష్టం చేసింది. పిల్లలకు సురక్షితమైన ఆన్‌లైన్ వాతావరణాన్ని కల్పించే దిశగా ఇది తొలి అడుగు మాత్రమే. ఇంకా చేయాల్సింది చాలా ఉందని అని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఈ సందర్భంగా స్పష్టం చేశాయి. సామాజిక మాధ్యమాల్లో హానికర కంటెంట్ నుంచి మైనర్లను రక్షించాల్సిన బాధ్యత సదరు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లదే అని కేంద్రం పునరుద్ఘాటించింది. దీన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.

ఇకపై మెటా తమ ప్లాట్‌ఫామ్‌లలో పిల్లలపై లైంగిక దాడికి సంబంధించిన కంటెంట్ లేదా కార్యకలాపాలను గుర్తించినప్పుడు అధికారులకు సమాచారం అందించనుంది. వీడియోలు లేదా ఫొటోలు అప్‌లోడ్ అవుతున్న సమయంలోనే అనుమానాస్పద కంటెంట్‌ను గుర్తించేందుకు ఇమేజ్-మ్యాచింగ్ టెక్నాలజీ, ఏఐ, మెషిన్ లెర్నింగ్ వంటి విధానాలను మెటా ఉపయోగిస్తోంది.


పిల్లలకు సంబంధించిన లైంగిక దాడి కంటెంట్ విషయంలో కేంద్రం ఇటీవల మరింత కఠినంగా వ్యవహరిస్తోంది. సోషల్ మీడియా సంస్థలు కేవలం ఫిర్యాదు వచ్చిన తర్వాత స్పందించడం కాకుండా, హానికరమైన కంటెంట్‌ను ముందుగానే గుర్తించి తొలగించే వ్యవస్థలను బలోపేతం చేయాలని ప్రభుత్వం కోరుతోంది. ఇటీవల మెటాపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ కూడా సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలకు నోటీసులు జారీ చేసింది.

ఇప్పటివరకు చిన్నారులపై లైంగిక వేధింపులకు సంబంధించిన కంటెంట్ గురించి అమెరికాకు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్' (ఎన్సీఎంఈసీ)కు మెటా నివేదిక ఇచ్చేది. ఆ సమాచారాన్ని ఎన్సీఎంఈసీ.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న దర్యాప్తు సంస్థలతో పంచుకునేది. అలా భారత దర్యాప్తు సంస్థలకు వివరాలు అందేవి. అయితే, ఇకపై ఇలాంటి సంస్థల ప్రమేయం లేకుండా.. నేరుగా మెటానే భారత దర్యాప్తు ఏజెన్సీలకు వివరాలను రిపోర్ట్ చేయనుంది.

## బోటునే పాఠశాలగా మార్చిన టీచర్

బీహార్‌లో వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీటమునిగాయి. భారీ వరదల నేపథ్యంలో విద్యార్థులు స్కూళ్లకు రావడం మానేశారు. దీంతో కతిహార్ జిల్లాలోని రఘునాథ్‌పూర్‌కు చెందిన ఉపాధ్యాయుడు మహమ్మద్ సాహెబ్ వినూత్న ఆలోచన చేశారు. ఓ బోటునే స్కూల్‌గా మార్చేశారు. తల్లిదండ్రుల అనుమతితో వరద ప్రభావిత ప్రాంతాల విద్యార్థులను ప్రతిరోజూ నీటి మట్టం తక్కువ ఉన్న ప్రాంతానికి బోటులోనే తీసుకువెళ్లి, అందులోనే పాఠాలు చెబుతున్నారు. చదువు పూర్తయిన అనంతరం మళ్లీ వారిని తిరిగి తమ ఇళ్ల వద్ద వదిలి వెళ్తున్నారు. రోజువారీ తరగతి పాఠాలతో పాటు మహమ్మద్ సాహెబ్ విద్యార్థులకు పడవలోనే వివిధ కోచింగ్ క్లాస్‌లు కూడా నిర్వహిస్తుండటం విశేషం. మన చుట్టూ ఉన్న పరిస్థితులు చదువుకు ఆటంకం కలిగించొద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఒకేసారి ఎక్కువ మంది విద్యార్థులు కాకుండా విడతల వారీగా బోటులో పాఠాలు బోధిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.






# నేపాల్‌కు అండగా భారత్

**- రోజుకు 18 గంటల విద్యుత్ సరఫరా**

నేపాల్లో విద్యుత్ వెలుగులు నింపేందుకు భారత్ ముందుకొచ్చింది. ఇటీవల వచ్చిన తీవ్రమైన వరదల వల్ల నేపాల్‌లోని జలవిద్యుత్ ప్రాజెక్టులు భారీగా దెబ్బతినడంతో ఆ దేశంలో తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడింది. ఈ సంక్షోభ సమయంలో పొరుగున ఉన్న నేపాల్‌ను ఆదుకోవడానికి భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నేపాల్ ఎలక్ట్రిసిటీ అథారిటీకి రోజుకు 18 గంటల పాటు (అర్ధరాత్రి 12 గంటల నుంచి మరుసటి రోజు సాయంత్రం ఆరు గంటల వరకు) విద్యుత్‌ను ఎగుమతి చేసేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారిక అనుమతి ఇచ్చింది.

ఈ నిర్ణయం 2026 సెప్టెంబర్ 13 నుంచి 2026 డిసెంబర్ 31 వరకు అమలులో ఉంటుంది. ముజఫ్ఫర్‌పూర్ - ధాల్కేబార్ డబుల్ సర్క్యూట్ లైన్ ద్వారా గరిష్ఠంగా 600 మెగావాట్లు, తనక్‌పూర్ - మహేంద్రనగర్ సింగిల్ సర్క్యూట్ లైన్ ద్వారా 54 మెగావాట్ల వరకు విద్యుత్‌ను భారత్ ఎగుమతి చేయనుంది. కాగా 2027 జనవరి నుంచి ఎంత పరిమాణంలో విద్యుత్‌ను అందించాలనే దానిపై 2026 డిసెంబర్‌లో సమీక్ష నిర్వహించనున్నారు.

ఈ విపత్కర పరిస్థితుల్లో నేపాల్ విద్యుత్ అవసరాలను తీర్చడం వల్ల రెండు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ దౌత్య, ఇంధన సహకారం మరింత బలపడుతుందని కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విడుదల చేసిన అధికారిక ప్రకటనలో తెలిపింది. కష్టకాలంలో పొరుగు దేశాలకు అండగా నిలబడే భారత దౌత్య విధానానికి ఇది మరొక నిదర్శనంగా నిలిచింది.

# పేద కుటుంబంలో విరిసిన విద్యా కుసుమాలు

**- ఐదుగురికి నీట్‌లో మెడికల్ సీట్లు**

సంకల్పం ఉండాలే గానీ.. చదువుకు పేదరికం, వసతుల లేమి అడ్డంకి కాబోవని ఈ తోబుట్టువులు నిరూపించారు. కడు పేదరికం, అరకొర వసతులు ఇబ్బంది పెట్టినా.. వాటిని దాటుకుని దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు పోటీ పడే వైద్యవిద్యలో సీట్లు సాధించారు. ఒకరి తర్వాత ఒకరు నీట్ లో ఉత్తీర్ణత సాధించి వైద్య విద్య లో ప్రవేశం పొందారు. ఓ నిరుపేద ఆదివాసీ రైతు కుటుంబంలో పుట్టిన ఐదుగురు అన్నాచెల్లెళ్లు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

ఒడిశాలోని కంధమాల్ జిల్లా సికాబడి గ్రామానికి చెందిన బృషినాయక్, అనుశాయ దంపతులది నిరుపేద కుటుంబం. ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేస్తుంటారు. కొన్నిసార్లు కుటుంబాన్ని పోషించేందుకు బృషి నాయక్ వలసకూలీగా ఇతర రాష్ట్రాల్లో పనిచేశారు. అతడు చదువుకోలేదు, కానీ చదువు ఎంత ముఖ్యమో అర్థం చేసుకున్నారు. అందుకే, ఎంత కష్టమైనా సరే పిల్లలను చదివిస్తున్నారు.

తండ్రి బృషినాయక్ కష్టం చూసిన కుమారుడు బిభీశన్ మంచిగా చదువుకుని నీట్లో ఉత్తీర్ణత సాధించాడు. కొరాపూట్లోని మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ పూర్తిచేసిన అతడు.. ప్రస్తుతం అక్కడే ఇంటర్న్‌షిప్ చేస్తున్నాడు. బిభీశన్ స్ఫూర్తితో పెద్ద చెల్లెలు మోనాలిసా కూడా నీట్ లో అర్హత సాధించి.. ఇదే మెడికల్ కాలేజీలో వైద్య విద్య రెండో సంవత్సరం చదువుతోంది. ఆ తర్వాత మరో ముగ్గురు చెల్లెల్లు సునేమీ, ఆశ్రియా, మీనాక్షి కూడా ఈ ఏడాది నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి.. ప్రభుత్వ రంగ వైద్య కళాశాలల్లో ప్రవేశం పొందారు.

వీరిలో మీనాక్షి.. బృషి తమ్ముడు జిశియా కుమార్తె. కానీ కొన్ని కారణాల రీత్యా చిన్నతనం నుంచి ఆమెను బృషి దంపతులే పెంచుతున్నారు. వీళ్లంతా నా పిల్లలే. మా ఇంట్లో మొత్తం 9 మంది ఉంటాం. మరో ఇద్దరు కుమారులు స్కూల్లో చదువుతున్నారు. మా పిల్లలు ఏం కోర్సులు చేస్తున్నారో నాకు తెలియదు. కానీ, వారంతా జీవితాల్లో స్థిరపడి సమాజానికి ఎంతో కొంత మేలు చేస్తే అంతకంటే ఆనందం ఏముంటుందని వీరి తల్లి అనుశాయ ఆనందం వ్యక్తం చేశారు.

# ఇరాన్ యుద్ధం.. అమెరికాకు భారీ నష్టం

ఇరాన్‌తో యుద్ధం అమెరికా సైనిక సామర్థ్యంపై తీవ్ర ప్రభావం చూపినట్లు పెంటగాన్ ఇన్‌స్పెక్టర్ జనరల్ నివేదిక వెల్లడించింది. యుద్ధంలో భారీగా ఆధునిక ఆయుధాలను వినియోగించడంతో అమెరికా వ్యూహాత్మక ఆయుధ నిల్వల్లో కొరత ఏర్పడినట్లు తెలిపింది. అంతేకాకుండా కీలక క్షిపణులు, రక్షణ వ్యవస్థలను తిరిగి సమకూర్చడంలో అమెరికా రక్షణ పరిశ్రమకు ఉత్పత్తి పరమైన అడ్డంకులు ఎదురవుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది.

ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 వరకు జరిగిన పరిణామాలపై రూపొందించిన ఈ నివేదిక.. యుద్ధం కారణంగా అమెరికా సైనిక స్థావరాలు, యుద్ధ విమానాలు, డ్రోన్లు, దౌత్య కార్యాలయాలకు జరిగిన నష్టాన్ని వివరించింది. కువైట్, బహ్రెయిన్, ఖతార్, యూఏఈ, సౌదీ అరేబియా, ఇరాక్, ఒమన్, జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ దాడుల ప్రభావం పడినట్లు పేర్కొంది. వందలాది భవనాలు, ఇతర నిర్మాణాలు దెబ్బతినగా.. డజన్ల కొద్దీ అమెరికా విమానాలు, డ్రోన్లు ధ్వంసమైనట్లు వెల్లడించింది.



ఇక, ఈ యుద్ధం అమెరికా ఖజానాపైనా భారీ భారాన్ని మోపింది. యుద్ధానికి అప్పటికే సుమారు 37.5 బిలియన్ డాలర్లు ఖర్చయినట్లు అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్ గత జూలైలో కాంగ్రెస్‌కు తెలిపారు. మరోవైపు ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా, యూఏఈలోని అమెరికా దౌత్య కేంద్రాలకు సుమారు 184 మిలియన్ డాలర్ల భౌతిక నష్టం వాటిల్లినట్లు నివేదిక అంచనా వేసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత మధ్యప్రాచ్యం, యూరప్ దేశాల నుంచి సుమారు 9,000 మంది అమెరికన్లను తరలించారు. ఈ తరలింపు చర్యలకు జూన్ చివరి నాటికి 11 మిలియన్ డాలర్లకు పైగా ఖర్చయింది. ఈ ఖర్చులను అమెరికన్ల నుంచి తిరిగి వసూలు చేయబోమని స్టేట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.

అయితే, ఓవైపు ఆయుధ నిల్వలు తగ్గిపోతున్నప్పటికీ.. మరోవైపు భారీ స్థాయిలో ఆయుధ విక్రయాలను అమెరికా కొనసాగించింది. నివేదిక ప్రకారం.. ఏప్రిల్ 1 నుంచి జూన్ 30 మధ్య 44 బిలియన్ డాలర్లకు పైగా అత్యవసర, సాధారణ సైనిక ఆయుధ విక్రయాలు నమోదయ్యాయి. ఇందులో సౌదీ అరేబియాకు అత్యధికంగా హెలికాప్టర్లు, మందుగుండు సామగ్రి, అధునాతన కచ్చితత్వ ఆయుధాలు విక్రయించగా.. ఖతార్, కువైట్, యూఏఈ, ఇజ్రాయెల్ కూడా భారీ స్థాయిలో అమెరికా సైనిక పరికరాలను పొందాయి.

అమెరికా ఆయుధ నిల్వలపై యుద్ధ ప్రభావం ఎంత తీవ్రంగా ఉందో ఈ నివేదిక స్పష్టం చేస్తోంది. అదే సమయంలో మిత్రదేశాలకు కొనసాగుతున్న ఆయుధ సరఫరా.. అమెరికా రక్షణ పరిశ్రమపై మరింత ఒత్తిడి పెంచే అవకాశం ఉందన్న చర్చ మొదలైంది.

## వీసా నిబంధనలపై..
## ట్రంప్‌నకు మరోసారి కోర్టులో చుక్కెదురు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు న్యాయస్థానంలో మరోసారి చుక్కెదురయింది. ఆయన తెస్తున్న వలస విధానాలు న్యాయస్థానాల్లో నిలవడం లేదు. తాజాగా ట్రంప్ సర్కార్ ప్రతిపాదించిన కొత్త వీసా నిబంధనలను బోస్టన్‌లోని డిస్ట్రిక్ట్ కోర్టు నిలిపివేసింది. విదేశీ విద్యార్థులు, ఎక్స్ఛేంజ్ విజిటర్లు, జర్నలిస్టులు అమెరికాలో ఉండే కాలవ్యవధిపై పరిమితులు విధించేలా డిపార్ట్మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ చేసిన ప్రతిపాదనల అమలును కోర్టు తాత్కాలికంగా అడ్డుకుంది. సరిగ్గా ఆ నిబంధనలు అమల్లోకి రావడానికి ఒకరోజు ముందు కోర్టు తీర్పు వెలువడటం గమనార్హం.

ఈ కొత్త వీసా నిబంధనల అమలు కోసం హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం చెప్పిన కారణాలు పూర్తిగా సమర్థించేవిగా లేవని, యాభై ఏళ్లకుపైగా అమలులో ఉన్న వ్యవస్థను ఒక్కసారిగా మార్చడం సరైన చర్య కాదని న్యాయస్థానం అభిప్రాయపడింది. ఈ నిబంధనలు అమలయితే.. విశ్వవిద్యాలయాల్లో ప్రవేశాలు తగ్గి అమెరికా ఉన్నత విద్యారంగం, ఆర్థిక వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరించింది.

అమెరికాలో చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు నాలుగేళ్ల నివాస కాలపరిమితిపై నిబంధనలు విధిస్తూ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ విభాగం జులైలో ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. జే1 వీసాలపై వచ్చే ఎక్స్ఛేంజ్ విజిటర్లు, ఐ-వీసాలపై వచ్చే మీడియా ప్రతినిధులకు నిర్దిష్ట కాలపరిమితిని విధించేలా ఆ ప్రతిపాదనలను రూపొందించింది. ఎఫ్1 వీసాలపై వచ్చిన విద్యార్థులు తమ కోర్సు పూర్తయ్యేంత వరకూ 'డ్యురేషన్ ఆఫ్ స్టేటస్' కింద యూఎస్‌లో ఉంటున్నారు. ఆ నిబంధనను ఎత్తివేయాలని ట్రంప్ యంత్రాంగం భావించింది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే.. 3 లక్షల మందికి పైగా భారతీయులపై ప్రభావం పడేది. కోర్టు తీర్పుతో తాత్కాలిక ఊరట లభించింది.

# యూకే కూటమిలో బీటలు!

**- వేరుపడాలని స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ తీర్మానం**

రవి అస్తమించని సామ్రాజ్యంగా ఒకప్పుడు వెలుగొందిన యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) ప్రభ మసకబారిపోతోంది. చీలిక దిశగా కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. యూకేలో భాగమైన దేశాలు కూడా బ్రేకప్ చెప్పాలని నిర్ణయించుకున్నాయి. ఆ మేరకు వేల్స్, స్కాట్లాండ్, నార్తర్న్ ఐర్లాండ్ దేశాల ప్రతినిధులు తాజాగా సంతకాలు చేశారు.

ప్రస్తుతం మనకు తెలిసిన బ్రిటన్, యూకే పేర్లు కొన్ని దేశాల సమాహారంగా వచ్చాయి. బ్రిటన్(ఇంగ్లాండ్, స్కాట్లాండ్, వేల్స్ కలిసి గ్రేట్ బ్రిటన్. వీటికి నార్తర్న్ ఐర్లాండ్ కూడా కలిస్తే యునైటెడ్ కింగ్‌డమ్. ఇప్పుడు ఈ యూకే నుంచి బయటపడి, పూర్తి స్వయం ప్రతిపత్తిగల దేశాలుగా ఉండాలని వేల్స్, స్కాట్లాండ్, నార్తర్న్ ఐర్లాండ్ కోరుకుంటున్నాయి. యూకే నుంచి విడిపడాలనే ప్రతిపాదనపై స్కాట్లాండ్, వేల్స్, నార్తర్న్ ఐర్లాండ్ దేశాల ఫస్ట్ మినిస్టర్లు (ప్రధానులు) జాన్ స్విన్నీ, హ్రూన్ అప్ యోర్వర్త్, మిషెల్ ఓ నీల్ సంతకాలు చేయడం గమనార్హం. రాజ్యాంగ మార్పునకు సిద్ధంగా ఉండాలని, తమ భవిష్యత్ ఐరోపా యూనియన్ తో ముడిపడి ఉందని ఆ మూడు దేశాల ఫస్ట్ మినిస్టర్లు ఇప్పటికే యూకే ప్రధాని ఆండీ బర్న్‌హామ్ ప్రభుత్వానికి తెలియజేశారు.



ఇటీవల యూకే ప్రధాని ఆండీ బర్న్‌హామ్ చేసిన ఓ ప్రకటనతో వేర్పాటు డిమాండ్స్ మళ్లీ మొదలయ్యాయని అక్కడి విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. పార్లమెంటు సమావేశాల్లో ప్రధాని మాట్లాడుతూ స్కాట్‌లాండ్ స్వాతంత్ర్యంపై మరో రెఫరెండమ్‌ను నిర్వహించేందుకు తాము సిద్ధమేనని పొరపాటున ప్రకటించారు. ఆ వెంటనే తేరుకున్న ఆయన స్కాట్‌లాండ్ నేతలకు లేఖ రాస్తూ రెఫరెండమ్‌కు అవకాశమే లేదని తేల్చి చెప్పినప్పటికీ జరగవల్సిన నష్టం జరిగిపోయింది.

యూకే నుంచి వేరుపడాలని ముగ్గురు ఫస్ట్ మినిస్టర్లూ తీర్మానించినా ఆ కల సాకారం కావడం అంత సులభం కాదని అక్కడి నిపుణులు చెబుతున్నారు. యూకే నుంచి విడివడేందుకు రెఫరెండమ్‌ను అనుమతించే అధికారం కేవలం యూకే పార్లమెంటుకు మాత్రమే ఉందని అంటున్నారు. అయితే, యూకేలో శాశ్వత రాజకీయపరమైన మార్పులు మాత్రం మొదలయ్యాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# రష్యా ఆంక్షల బిల్లులో భారత్ పేరు చేర్చండి..




రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే భారత్, చైనా వంటి దేశాలపై టారిఫ్‌ల మోత మోగించేందుకు అమెరికా ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకు సంబంధించిన కీలక బిల్లును ఈ వారం ప్రతినిధుల సభ ముందుకు తీసుకురానుంది. అయితే, ఈ బిల్లు లో భారత్ పేరును ప్రత్యక్షంగా చేర్చాలని డెమోక్రాటిక్ పార్టీ చట్టసభ్యులు ప్రతిపాదించారు. దివంగత సెనెటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా, ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ ఇప్పటికే 86-11తో ఆమోదించిన సంగతి తెలిసిందే. అయితే, ఈ బిల్లులో రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాల పేర్లను నేరుగా ప్రస్తావించలేదు. కేవలం చమురు, గ్యాస్ ను దిగుమతి చేసుకునే ఐదు అతి పెద్ద దేశాలంటూ పేర్కొన్నారు. దీన్ని సవరించాలని తాజాగా చట్టసభ్యులు ప్రతిపాదించారు.

100 శాతం టారిఫ్ లు ఎదుర్కొనే దేశాల జాబితాలో భారత్‌తో పాటు చైనా, తుర్కియే, అజర్‌బైజాన్, హంగేరీ, స్లోవేకియా, యూఏఈ, సింగపూర్, కజకిస్థాన్, కిర్గిస్థాన్ పేర్లను చేర్చాలని డెమోక్రాటిక్ పార్టీ రిప్రజెంటేటివ్ స్టేనీ హోయర్ ప్రతిపాదించారు. ఇలాఉంటే.. రష్యా వాణిజ్య భాగస్వామ్య దేశాలపై విస్తృత సుంకాలను విధించే అధికారాన్ని అధ్యక్షుడికి కల్పించే సెక్షన్ 113ని పూర్తిగా రద్దు చేయాలని కోరుతూ మరో డెమోక్రటిక్ నేత ప్రతిపాదించడం గమనార్హం. ప్రతినిధుల సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన తర్వాత అధ్యక్షుడి సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. నవంబరులో జరిగే మధ్యంతర ఎన్నికలకు ముందే ఈ బిల్లును ఆమోదింపచేసుకోవాలని ట్రంప్ సర్కారు భావిస్తోంది.

# ట్రంప్ కుమారుడి పెళ్లి ఖర్చుకు రష్యా కుబేరుడి ధనసాయం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు జూనియర్ ట్రంప్ వివాహానికి రష్యా కుబేరుడు ధన సహాయం చేశారు. గత మే నెలలో తన ప్రియురాలు బెట్టినా ఆండర్సన్‌ను జూనియర్ ట్రంప్ వివాహం చేసుకున్నారు. బహామాస్‌లో అత్యంత వైభవంగా జరిగిన ఈ వివాహ వేడుకకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సన్నిహిత సంబంధాలున్న ఓ వ్యక్తి నిధులు సమకూర్చినట్లు వచ్చిన వార్తలను జూనియర్ ట్రంప్, ఆయన భార్య బెట్టినా ధ్రువీకరించారు. ఆ వ్యక్తి అంతర్జాతీయ బాక్సింగ్ అసోసియేషన్ అధిపతి క్రెమ్లెవ్ అని పేర్కొన్నారు. ఆయన తమ వివాహానికి లక్షల డాలర్ల పెళ్లి ఖర్చులను భరించారన్నారు. ఈ విషయాన్ని వారు ఇన్‌స్టాగ్రామ్‌లో వెల్లడించారు. మా సన్నిహితుడైన ఉమర్ క్రెమ్లెవ్ బహామాస్‌లో వివాహ వేడుకలను అద్భుతంగా నిర్వహించారు. ఈ అసాధారణ కానుకకు మేము ఎంతో కృతజ్ఞతతో ఉన్నామని జూనియర్ ట్రంప్ దంపతులు పేర్కొన్నారు. కాగా ఇరాన్ యుద్ధం నేపథ్యంలో భద్రతా కారణాల దృష్ట్యా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన కుమారుడి వివాహ వేడుకలకు హాజరు కాలేదు. ట్రంప్ కుమారుడి వివాహానికి సంబంధించిన పార్టీల కోసం క్రెమ్లెవ్ లక్షలాది డాలర్లను వెచ్చించినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడిన అనంతరం జూనియర్ ట్రంప్ దంపతులు ఈ విషయం పై స్పందించారు.




## వెస్టిండీస్‌తో వన్ డే సిరీస్..

# హార్దిక్, పంత్‌లకు జట్టులో చోటు?




వెస్టిండీస్‌తో భారత్ స్వదేశంలో మూడు వన్డేలు, ఐదు టీ20ల సిరీస్ ఆడనుంది. టీమిండియాతో సెప్టెంబరు 27 నుంచి మూడు వన్డేల సిరీస్, అక్టోబర్ 6 నుంచి ఐదు టీ20ల సిరీస్‌లో వెస్టిండీస్ తలపడనుంది. ఈ సిరీస్‌ల కోసం జట్లను ఎంపిక చేసేందుకు అజిత్ అగార్కర్ నేతృత్వంలోని భారత సీనియర్ సెలక్షన్ కమిటీ బుధవారం ఢిల్లీలో సమావేశం కానుంది. జాతీయ సెలెక్షన్ కమిటీ రెండు ఫార్మాట్లకు జట్లను ఎంపిక చేయనుంది. ముఖ్యంగా చాలాకాలంగా పరిమిత ఓవర్ల క్రికెట్‌కు దూరంగా ఉన్న రిషభ్ పంత్, గాయాల నుంచి కోలుకున్న హార్దిక్ పాండ్యకు జట్టులో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

టీ 20లకు సంబంధించి ఆసియా క్రీడలకు ఎంపిక చేసిన జట్టునే కొనసాగించే అవకాశం ఉంది.

గాయం నుంచి కోలుకున్న హార్దిక్ పాండ్య సెప్టెంబర్ 20న మైదానంలో దిగనున్నాడు. ఆస్ట్రేలియా-ఏతో పుదుచ్చేరిలో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత్-ఏ జట్టులో అతడిని ఇప్పటికే ఎంపిక చేశారు. వెస్టిండీస్‌తో తొలి వన్డే సెప్టెంబర్ 27న తిరువనంతపురంలో జరగనుంది. పాండ్య అందుబాటులో లేకపోతే నితీశ్ కుమార్ రెడ్డి ప్రత్యామ్నాయంగా ఉన్నప్పటికీ.. అతడు ఆసియా క్రీడల్లో పాల్గొంటున్నాడు. మరోవైపు సూర్యాంశ్ షెడ్గే, వెంకటేశ్ అయ్యర్ గాయాలతో బాధపడుతున్నారు.

**పంత్‌కు వన్డే జట్టులో చోటు దక్కేనా?**

ఐపీఎల్‌లో ఆశించిన స్థాయిలో రాణించకపోవడంతో రిషభ్ పంత్ టెస్టు వైస్ కెప్టెన్సీతో పాటు పరిమిత ఓవర్ల జట్లలోనూ చోటు కోల్పోయాడు. అయితే ప్రస్తుతం వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ ఆసియా క్రీడల్లో ఉండటంతో పంత్‌కు వన్డే జట్టులో మరో అవకాశం దక్కే ఛాన్స్ ఉందని సమాచారం. కేఎల్ రాహుల్‌కు బ్యాకప్‌గా అతడిని ఎంపిక చేసే అవకాశం ఉంది. శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడలకు వెళ్లనున్న నేపథ్యంలో శుభ్‌మన్ గిల్‌కు రాహుల్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడని వార్తలు వస్తున్నాయి. ఒకవేళ పంత్‌ను వన్డే జట్టులోకి తీసుకోకపోతే.. ధ్రువ్ జురెల్‌కు అవకాశం ఇవ్వాలని సెలెక్టర్లు భావిస్తున్నట్లు సమాచారం. అదే సమయంలో పంత్‌ను రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు కెప్టెన్‌గా పంపి ఇరానీ కప్‌లో ఆడించే అవకాశం ఉంది.

**రుతురాజ్‌కూ అవకాశం?**

శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడలతో బిజీగా ఉండటంతో వన్డే జట్టులో నాలుగో స్థానానికి రుతురాజ్ గైక్వాడ్‌ను పరిశీలించే అవకాశం ఉంది. రిజర్వ్ ఓపెనర్‌గా యశస్వి జైస్వాల్‌ను తీసుకునే అవకాశం ఉండగా.. మిడిలార్డర్ బ్యాకప్‌గా ఆర్సీబీ కెప్టెన్ రజత్ పాటిదార్‌ను ఎంపిక చేయవచ్చని తెలుస్తోంది. స్టార్ స్పిన్నర్ రవీంద్ర జడేజాకు తిరిగి జట్టులో చోటు దక్కే అవకాశం కనిపిస్తోంది. దులీప్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడుతున్న హర్ష్ దూబే గాయపడటం ఇందుకు కారణం. మరోవైపు బుధవారం జరిగే సెలెక్షన్ సమావేశంలో చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ భవిష్యత్తుపైనా చర్చ జరిగే అవకాశం ఉంది. 2027 వన్డే ప్రపంచకప్ వరకు ఆయన పదవీకాలాన్ని పొడిగిస్తారా? అన్న అంశంపై బీసీసీఐ అధికారులతో అగార్కర్ చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## నక్వీ నుంచి ట్రోఫీ తీసుకోబోమని ముందుగానే చెప్పాం..



గత ఏడాది పురుషుల ఆసియా కప్‌లో జరిగిన ఉదంతాన్ని దృష్టిలో ఉంచుకుని తాజాగా ముగిసిన మహిళల టీ 20 ఆసియా కప్ ట్రోఫీ ప్రదానం గురించి ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)ను ముందుగానే అప్రమత్తం చేశామని బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా వెల్లడించారు.

గత ఏడాది పురుషుల ఆసియా కప్‌లో విజేతగా నిలిచిన భారత జట్టు.. ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) చైర్మన్ మోసిన్ నక్వీ (పాక్ మంత్రి, ఆ దేశ క్రికెట్ బోర్డు చైర్మన్) నుంచి ట్రోఫీ అందుకోవడానికి నిరాకరించిన విషయం తెలిసిందే. ఆదివారం జరిగిన ఆసియా కప్ మహిళల క్రికెట్ టోర్నీలో టీమ్ ఇండియా విజేతగా నిలిచింది. ట్రోఫీ ప్రదానోత్సవానికి నక్వీ హాజరు కావడంతో గత ఏడాది దృశ్యమే పునరావృతమైంది. అతడి నుంచి ట్రోఫీని తీసుకోవడానికి భారత జట్టు నిరాకరించింది. మోసిన్ నక్వీ ట్రోఫీని అందజేస్తే.. ప్రదానోత్సవానికి భారత మహిళల జట్టు హాజరుకాదని బీసీసీఐ ముందుగానే ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ)కు తెలియజేసింది. అందుకు నక్వీ కూడా ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని రాజీవ్ శుక్లా తెలిపారు.

మేము ఈ విషయంపై చర్చించుకుని నక్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించకూడదని నిర్ణయించుకున్నాం. అది మా ఉమ్మడి నిర్ణయం. దీనికి నక్వీ కూడా అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ఈ పరిణామాల గురించి మా జట్టుకు తెలియజేశాం. ఏసీసీ చైర్మన్ ట్రోఫీని ఎవరికి అప్పగించాలో.. వారికి అప్పగించి అక్కడి నుంచి వెళ్లిపోయాడని రాజీవ్ శుక్లా తెలిపారు. ప్రస్తుత ఐసీసీ చైర్మన్ (జైషా) ఏసీసీలో ఉన్నప్పుడు.. విజేతగా నిలిచిన జట్టుకు చెందిన ఆఫీస్ బేరర్ ట్రోఫీని అందజేయడం అనేది ఒక సంప్రదాయంగా ఉండేదని బీసీసీఐ కార్యదర్శి దేవజిత్ సైకియా గుర్తుచేశారు. కానీ గత ఏడాది నుంచి ఏసీసీ ఈ సంప్రదాయాన్ని పాటించడం లేదన్నారు. త్వరలోనే పురుషుల, మహిళల జట్ల ఆసియా కప్ ట్రోఫీలు భారత్‌కు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

## పాక్‌కు షాక్ మీద షాక్!




ఇంగ్లాండ్ చేతిలో మూడు టెస్టుల సిరీస్‌లో వైట్‌వాష్‌కు గురై స్వదేశంలోనే అభిమానుల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్న పాకిస్థాన్ జట్టుకు ఐసీసీ డబుల్ షాక్ ఇచ్చింది. బర్మింగ్హామ్‌లో ఇంగ్లాండ్ తో జరిగిన మూడో టెస్టులో స్లో ఓవర్ రేట్ కారణంగా పాకిస్థాన్ ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో భారీ కోత విధించింది. నిర్ణీత సమయంలోపు పాకిస్థాన్ 11 ఓవర్లు తక్కువగా వేసింది. దీంతో ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధిస్తూ ఐసీసీ ఎలైట్ ప్యానెల్‌కు చెందిన మ్యాచ్ రిఫరీ రంజన్ మదుగల్లె నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ప్రస్తుత ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ (డబ్ల్యూటీసీ)లో పార్కు 11 పాయింట్లు కోత విధించారు. దీంతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్‌లో పాక్ అట్టడుగుకు (తొమ్మిదో స్థానం) పడిపోయింది. ప్రస్తుతం ఆ జట్టు పాయింట్ల శాతం 4.63 మాత్రమే. ఐసీసీ ప్రవర్తనా నియామవళిలోని ఆర్టికల్ 16.11.12 ప్రకారం డబ్ల్యూటీసీలో నిర్ణీత సమయంలో అవసరమైన రేటు కంటే తక్కువగా వేసిన ప్రతి ఓవర్కు ఒక ఛాంపియన్ షిప్ పాయింట్‌ను జట్టు కోల్పోతుంది. ఆర్టికల్ 2.22 ప్రకారం ఒక్కో స్లో ఓవర్కు ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో ఐదు శాతం కోత విధిస్తారు. మొత్తం పెనాల్టీని గరిష్ఠంగా 50 శాతానికి పరిమితం చేస్తారు. ఈ లెక్కనే ప్రస్తుతం పాక్ ఆటగాళ్లకు మ్యాచ్ ఫీజులో కోత విధించారు.

## చెస్ ఒలింపియాడ్ బృందానికి చేదు అనుభవం

ఈ నెల 16 నుంచి ఉజ్బెకిస్థాన్ వేదికగా ప్రారంభం కానున్న ఫిడే చెస్ ఒలింపియాడ్‌లో పాల్గొనేందుకు ఆ దేశంలోని సమర్కండ్‌కు చేరుకున్న భారత బృందానికి విమానాశ్రయంలో చేదు అనుభవం ఎదురయింది. భారత బృందం ఐదు గంటలకు పైగా ఎయిర్పోర్ట్‌లోనే ఉండిపోయిందని.. ఆటగాళ్లు, సహాయక సిబ్బందికి బసకు సంబంధించి నిర్వాహకుల నుంచి ఎటువంటి సమాచారం లేదని గ్రాండ్‌మాస్టర్ శ్రీనాథ్ నారాయణన్ తెలిపారు. ఫిడె చెస్ ఒలింపియాడ్లో దారుణమైన అనుభవం ఎదుర్కొంటున్నాం. భారత జట్టు సభ్యులు సమర్కండ్ విమానాశ్రయానికి చేరుకుని 5 గంటలు వేచి చూసినా బస ఎక్కడో చెప్పలేదు. వసతి ఎక్కడ, ఎప్పుడు కేటాయిస్తారనే దానిపైనా ఎలాంటి స్పష్టత లేదని శ్రీనాథ్ నారాయణన్ 'ఎక్స్' వేదికగా మంగళవారం సాయంత్రం పోస్టు పెట్టారు.

భారత్ తరపున గుకేశ్, ప్రజ్ఞానంద, కోనేరు హంపి, దివ్య దేశముఖ్, విదిత్ గుజరాతీ, అర్జున్ ఇరిగేశీ, తదితరులు ఈ చెస్ ఒలింపియాడ్‌లో ఆడనున్నారు. ఓపెన్, మహిళల విభాగాల్లో కలిపి మొత్తం 400 జట్లు పోటీ పడుతున్నాయి. ఇందులో ఓపెన్ విభాగంలో 208 జట్లు, మహిళల విభాగంలో 192 జట్లు ఉన్నాయి.

## చరిత్ర సృష్టించిన శ్రీచరణి



ఐసీసీ తాజాగా విడుదల చేసిన టీ20 ర్యాంకింగ్స్‌లో భారత మహిళా క్రికెటర్లు భారీ పురోగతి సాధించారు. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్‌లో భారత్ అజేయంగా నిలిచి ట్రోఫీని ముద్దాడిన సంగతి తెలిసిందే. టోర్నీలో 12 వికెట్లతో అదరగొట్టిన యువ స్పిన్నర్ శ్రీచరణి.. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో సరికొత్త చరిత్ర సృష్టించింది. 800 రేటింగ్ పాయింట్ల మార్క్‌ను అందుకున్న తొలి భారత బౌలర్‌గా రికార్డు నెలకొల్పింది. తాజాగా 804 పాయింట్లతో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. అంతేకాదు టీ20ల్లో బౌలింగ్ విభాగంలో ఆల్‌టైమ్ అత్యుత్తమ రేటింగ్ పాయింట్లు సాధించిన క్రికెటర్లలో శ్రీ చరణి రెండో స్థానానికి చేరుకుంది. మరో మూడు పాయింట్లు సాధిస్తే ఆస్ట్రేలియా పేసర్ మేగన్ షట్ గతంలో (2001లో) సాధించిన 806 పాయింట్లను అధిగమించి కొత్త రికార్డు నెలకొల్పే అవకాశం ఉంది. గతంలో ఇంగ్లండ్ స్పిన్నర్ సోఫీ ఎకిల్‌స్టన్ కూడా 802 పాయింట్ల మార్క్‌ను అందుకుంది. దీంతో ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్‌లో 800కు పైగా రేటింగ్ సాధించిన అరుదైన ప్లేయర్ల సరసన శ్రీచరణి స్థానం దక్కించుకోవడం విశేషం.

**రెండో స్థానానికి దీప్తి శర్మ..**

ఆసియా కప్‌లో అద్భుతంగా రాణించిన దీప్తి శర్మ.. టోర్నీలో 14 వికెట్లు పడగొట్టింది. దీంతో తాజాగా విడుదలైన టీ20 బౌలర్ల ర్యాంకింగ్స్‌లో దీప్తి శర్మ ఏకంగా నాలుగు స్థానాలు ఎగబాకి రెండో ర్యాంక్‌కు చేరుకుంది. ఫలితంగా టాప్-2 స్థానాలను భారత బౌలర్లే కైవసం చేసుకోవడం విశేషం.

**బ్యాటర్ల విభాగంలో..**

ఆసియా కప్‌లో బ్యాట్‌తో చెలరేగిన భారత యువ ఓపెనర్ షఫాలీ వర్మ కూడా ర్యాంకింగ్స్‌లో పైకి దూసుకొచ్చింది. టోర్నీలో 47.20 సగటుతో 236 పరుగులు చేసిన షఫాలీ.. టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఒక స్థానం మెరుగుపరుచుకుని ఆరో స్థానానికి చేరుకుంది. ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లోనూ షఫాలీ ఐదు స్థానాలు ఎగబాకి 15వ ర్యాంక్‌కు చేరుకుంది. టీ20 బ్యాటర్ల ర్యాంకింగ్స్‌లో ఆస్ట్రేలియా స్టార్ ప్లేయర్ బెత్ మూనీ అగ్రస్థానంలోనే కొనసాగుతోంది. టాప్ 5 ప్లేయర్ల స్థానంలో ఎలాంటి మార్పు చోటు చేసుకోలేదు.



# ఎం.ఎస్.సుబ్బులక్ష్మిగా రష్మిక

ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు ఎం.ఎస్.సుబ్బులక్ష్మి జీవిత కథని ఆధారంగా తెరకెక్కనున్న సినిమాపై అధికారిక ప్రకటన విడుదలైంది. ఇందులో సుబ్బులక్ష్మి పాత్రలో రష్మిక నటించనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. 'ఎం.ఎస్.సుబ్బులక్ష్మి అమ్మ' పేరుతో ఈ బయోపిక్ రూపొందనుంది.

సుబ్బులక్ష్మి 116వ జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న ఈ బయోపిక్ ను ప్రారంభించనున్నట్లు నిర్మాతలు తెలిపారు. ఇందుకోసం చెన్నై వేదికగా గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి అగ్రకథానాయకుడు కమల్ హాసన్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఇక ఈ ప్రతిష్టాత్మక సినిమాకు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తుండగా.. అనిరుధ్ సంగీతం అందించనున్నారు. ఈ బయోపిక్‌లో మొదట సాయిపల్లవి, రుక్మిణీ వసంత్, కీర్తిసురేశ్ పేర్లు వినిపించాయి. చివరికి రష్మికను ఫైనల్ చేశారు. ఎంఎస్ సుబ్బులక్ష్మి పాత్ర కోసం రష్మిక.. ఇప్పటికే లుక్ టెస్ట్ కూడా చేయించుకున్నారు.

# సినిమాలకు అను ఇమ్మాన్యుయేల్ గుడ్ బై?

నాని 'మజ్ను' చిత్రంతో టాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చి పవన్‌కళ్యాణ్,అల్లు అర్జున్, నాగచైతన్య వంటి అగ్రహీరోల సరసన నటించిన మలయాళ ముద్దుగుమ్మ అను ఇమ్మాన్యుయేల్ సినిమాలకు గుడ్ బై చెప్పినట్లు తెలుస్తోంది. అందం, అభినయం ఉండి, అన్నింటికీ మించి ఎలాంటి పాత్ర చేయడానికైనా మోహమాటం లేనినటిగా పేరు సంపాదించుకున్నప్పటికీ కెరీర్ ఆశించిన స్థాయిలో సాగకపోవడంతో ఆమె తీవ్ర నిరాశకు గురయ్యారు. వరుస పరాజయాలు మరియు ఆఫర్లు తగ్గిపోవడంతో విసిగిపోయిన ఆమె,భారత్‌నువీడి తన సొంత ప్రాంతమైన చికాగోకు శాశ్వతంగా వెళ్లిపోయినట్లు టాలీవుడ్‌లో ప్రచారం జరుగుతోంది.

మెగా ఫ్యామిలీలో అల్లు అర్జున్ ఇద్దరమ్మాయిలతో, పవన్‌కల్యాణ్ అజ్ఞాతవాసి,నాగచైతన్యతో శైలజారెడ్డి అల్లుడు సినిమాల్లో నటించినప్పటికీ అవి పరాజయం పాలుకావటంతో కాలం కలసిరాలేదు. నాలుగేండ్ల క్రితం అల్లు శిరీష్ హీరోగా వచ్చిన ఊర్వశివో రాక్షసివో సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చి బోల్డ్ క్యారెక్టర్‌లో ముద్దులతో రెచ్చి పోయినప్పటికీ ఇండస్ట్రీ అంతగా పట్టించుకున్న దాఖలాలులేవు. ఈక్రమంలో తమిళంలో కార్తితో జంటగాచేసిన జపాన్ చిత్రం డిజాస్టర్ కావడంతో ఆమెపై ఐరెన్‌లెగ్ అనే ముద్ర పడింది. తర్వాత సినిమా అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయి. అమెరికాలోనే పుట్టి పెరిగిన ఆమె, అక్కడ తన కుటుంబంతో కలిసి కొంత కాలం సినిమాలకు పూర్తిగా దూరంగా ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. కాగా ఇమ్మాన్యుయేల్ చివరగా రష్మిక లీడ్ రోల్‌లో వచ్చిన ది గర్ల్‌ఫ్రెండ్ అనే తెలుగు సినిమాలో నటించింది.



## 'మండాడి' నిర్మాతలకు
# జాక్‌పాట్!




గత వారం విడుదలయి హిట్ టాక్ తెచ్చుకున్న 'మండాడి' సినిమా నిర్మాతలకు జాక్‌పాట్ తగిలింది. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధిస్తుండటంతో అటు ఓటీటీ డీల్‌లోనూ నిర్మాతలకు ఊహించని లాభం రానుంది. సుహాస్, సూరి కీలక పాత్రల్లో రూపొందిన చిత్రం 'మండాడి'. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా, దర్శకుడు మతిమారన్ పుగళేంది దీనిని తీర్చిదిద్దారు. తమిళ, తెలుగు భాషల్లో విడుదలైన ఈ మూవీ ప్రస్తుతం బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ సొంతం చేసుకుంది. కేవలం ఐదు రోజుల్లో ఈ మూవీ రూ.65 కోట్లు వసూలు చేసినట్లు చిత్ర బృందం తెలిపింది. ఈమూవీ విడుదలకు ముందు చేసుకున్న డీల్ కారణంగా చిత్ర నిర్మాత ఎల్రెడ్ కుమార్ 'తంతే బూరెల బుట్టలో' పడ్డారు..

ప్రస్తుతం సినిమా బిజినెస్ లో ఓటీటీ కీలక భాగమైపోయింది. ముఖ్యంగా ఈ మార్కెట్లో విపరీతమైన పోటీ ఉండటంతో ఓటీటీ సంస్థలు గతంలో నిర్మాతలు అడిగినంత ఇచ్చి సినిమాలను దక్కించుకునేవి. ఒకప్పుడు సినిమా జయాపజయాలతో సంబంధం లేకుండా విడుదలకు ముందే డీల్ చేసుకునేవి. ఇప్పుడు వాటి వ్యాపార పంథాను మార్చుకున్నాయి. బాక్సాఫీస్ వద్ద సినిమాకు వచ్చే స్పందనను బట్టి డబ్బులు చెల్లించేలా ఒప్పందాలు చేసుకుంటున్నాయి. ఇలాంటి డీలే 'మండాడి' విషయంలో జరగ్గా, అది నిర్మాత పాలిట వరమైంది.

'మండాడి' స్ట్రీమింగ్ రైట్స్‌ను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేసింది. దీని వెనుక మూవీ కలెక్షన్స్ ఆధారిత ఒప్పందం జరిగిందట. ఈ సినిమా బడ్జెట్ సుమారు రూ.45 కోట్ల వరకూ అయినట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. ఓటీటీ డీల్‌కు నిర్మాత తొలుత రూ.25 కోట్లు చెప్పారు. అందుకు నెట్‌ఫ్లిక్స్ ఒప్పుకోలేదు. రూ.15 కోట్లు ఇస్తామని చెప్పింది. దీంతో ఇద్దరి మధ్య ఒక ఒప్పందం జరిగింది. అదేంటంటే.. ఈ సినిమా రూ.50 కోట్లు (గ్రాస్) దాటితే ఓటీటీ సంస్థ రూ.30 కోట్లు చెల్లించాలి. అలాగే రూ.60–80 కోట్లు వసూలు చేస్తే రూ.40 కోట్లు చెల్లించేలా ఒప్పందం చేసుకున్నారట. ఇప్పుడీ సినిమా రూ.65 కోట్లు (గ్రాస్) సాధించినట్లు చిత్ర బృందమే స్వయంగా ప్రకటించింది. దీంతో సినిమా ఓటీటీ హక్కులకు రూ.40 కోట్లు రానున్నాయి. పెట్టిన బడ్జెట్లో ఎక్కువ మొత్తం ఓటీటీ హక్కులను విక్రయించడం ద్వారా వస్తుండటంతో నిర్మాత జాక్‌పాట్ కొట్టినట్లయింది.

# మరో పవర్‌ఫుల్ రోల్‌లో రమ్యకృష్ణ



నటి రమ్యకృష్ణ మరో పవర్‌ఫుల్ పాత్రతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. మంచు మనోజ్ ప్రధాన పాత్రలో నటిస్తోన్న 'డేవిడ్ రెడ్డి'లో ఆమె కమలా రెడ్డి పాత్రలో కనిపించనున్నారు. మంగళవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా కమలా రెడ్డి ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను నిర్మాతలు విడుదల చేశారు. ఖడ్గంతో శత్రువులను తుదముట్టించి తన ఆసనంపై కూర్చుని ఫెరోషియస్ లుక్‌లో రమ్యకృష్ణ ఆకట్టుకుంటున్నారు. సినిమాలో ఆమె పాత్ర ఎంత పవర్‌ఫుల్ ఉంటుందో ఈ పోస్టర్ చెబుతోందని మంచు మనోజ్ పోస్ట్ పెట్టారు. ఆమెతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం తనకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు చెప్పారు.

హనుమ రెడ్డి యక్కంటి దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో మారియా ర్యాబోషప్క కథానాయికగా కనిపించనున్నారు. వెల్వెట్ సోల్ మోషన్ పిక్చర్స్, ట్రూ రాడిక్స్ బ్యానర్ పై వెంకట్ రెడ్డి, భరత్ మోటుకూరి నిర్మిస్తున్నారు. 1897, 1920ల మధ్య బ్రిటిష్ కాలం నాటి నేపథ్యంలో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో సముద్రఖని, రమ్యకృష్ణ కీలక పాత్రలు పోషిస్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది.

# 19న 'ఇమ్మోర్టల్' విడుదల

తమిళంలో విడుదలయి అక్కడి ప్రేక్షకులకు థ్రిల్ పంచుతున్న సస్పెన్స్ థ్రిల్లర్ 'ఇమ్మోర్టల్' ఈనెల 19న తెలుగులో విడుదల కానుంది.సంగీత దర్శకుడిగా వరుస సినిమాలు చేస్తున్న జీవీ ప్రకాశ్‌కుమార్ ఈ సినిమాలో హీరోగా నటించారు. కయాదు లోహర్ కథానాయక. మారియప్పన్ చిన్నా దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా తమిళంలో విడుదలై బాక్సాఫీస్ వద్ద ఫర్వాలేదనిపించింది. సాంకేతికంగా సినిమా మరోస్థాయిలో ఉందనిముఖ్యంగా వీఎఫ్‌ఎక్స్, జీవీ ప్రకాశ్‌కుమార్ నటనను ప్రేక్షకులు మెచ్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నట్లు వినాయకచవితి సందర్భంగా చిత్రబృందం తెలిపింది. అంతేకాదు, ట్రైలర్‌ను కూడా విడుదలచేసింది. ఓ వైవిధ్యమైన కథతో థ్రిల్,రొమాంటిక్ ఎలిమెంట్స్‌ను మిళితం చేసి సినిమాను తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది.



# బిగ్‌బాస్‌లో విజయ్ సేతుపతి వ్యాఖ్యలపై దుమారం



తమిళ బిగ్‌బాస్ 10వ సీజన్ తాజా ఎపిసోడ్‌లో హోస్ట్ విజయ్ సేతుపతి చేసిన కొన్ని వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీశాయి. దీనిపై వివాదం రేగటంతో తాజాగా దీనిపై బిగ్ బాస్ ప్రసారం చేసే 'స్టార్ విజయ్' టీవీ క్లారిటీ ఇచ్చింది. ఆయన మాటలు ఎవరినీ ఉద్దేశించినవి కాదని స్పష్టం చేస్తూ నోట్ విడుదల చేసింది. బిగ్ బాస్ రియాలిటీ షో కేవలం వినోదం కోసమేనని పేర్కొంది. ఇందులోని సంభాషణలు ఆ షోకు మాత్రమే పరిమితమని .. వీటిని వర్తమాన వ్యవహారాలతో ముడిపెట్టొద్దని విజ్ఞప్తి చేసింది.

కోలీవుడ్ అగ్ర కథానాయకుడు విజయ్ సేతుపతి ఈ సీజన్‌కు వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. తాజాగా ఆయన కంటెస్టెంట్ల గేమును ఉద్దేశిస్తూ మాట్లాడే క్రమంలో కొన్ని వ్యాఖ్యలు చేశారు. నాయకత్వం అంటే కేవలం హామీలు ఇవ్వడం కాదని, బాధ్యతలు స్వీకరించి సమస్యలు ఎదురైనప్పుడు ముందుండి పరిష్కరించే ధైర్యం ఉండాలని వ్యాఖ్యానించారు. అలాగే కష్టాలు వచ్చినప్పుడు తప్పించుకోవడం నాయకత్వ లక్షణం కాదని, ప్రతిపక్షాన్ని నిందించడం మాత్రమే నాయకుడి పని కాదని సేతుపతి అన్నారు. ముఖ్యంగా ఇటీవల సీఎం విజయ్ రాజకీయ రంగప్రవేశం, రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో విజయ్ సేతుపతి వ్యాఖ్యలకు అనేక మంది ప్రత్యేక అర్థాలు వెతుకుతున్నారు. అయితే ఆయన ఎక్కడా ఏ రాజకీయ నాయకుడి పేరు గానీ, ఏ పార్టీ పేరు గానీ ప్రస్తావించనప్పటికీ ఇవి తమిళనాడు సీఎం విజయ్‌ను ఉద్దేశించి అన్నారంటూ టీవీకే పార్టీ నేతలు విజయ్ సేతుపతిని విమర్శిస్తున్నారు. ఇప్పుడు ఈ మాటలను పలువురు నెటిజన్లు ప్రస్తుత తమిళనాడు రాజకీయాలతో లింక్ పెడుతూ వ్యవహారాన్ని మరో స్థాయికి తీసుకెళుతూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. తాజాగా 'స్టార్ విజయ్' టీవీ ప్రకటనతో ఈ వివాదానికి ఫుల్‌స్టాప్ పడుతుందేమో చూడాలి.